PS0115588

310 2215
2582

4.821 212
ఎ-ప్ర
82

ఆంధ్ర దేశమంతటా ప్రఖ్యాతిగాంచి ప్రదర్శింపబడుచున్న స్టేజీ నాటకం

శ్రీ ప్రేమ నయోగి

నాటకం

C.H.R. FARM.
MODERN FISH BREEDING CENTRE.
PUSHPAGIRI, PADAPPAI-601301.
MADRAS-T.N.

రచన:

M. పంచనాధం

(శ్రీ శారదా చరన్

ఏ10 225/2882

ప్రచురణ:

శ్రీ స్వరాజ్య పబ్లికేషన్స్

పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు

మల్లిఖార్జునపేట :: విజయవాడ-1

ప్రథమ ముద్రణ
1971 ఏప్రియల్

ప్రచురణ హక్కులు
శ్రీ స్వరాజ్య పబ్లికేషన్సువారివి

వెల : 2.50

B
894.827 2
[illegible]
6187

ముద్రణ
విజయసారథి ప్రెస్,
ఇస్లాంపేట
విజయవాడ_1

అంకితం

శ్రీ [illegible]మున వేంచేసియున్న
శ్రీ వేమనయోగికి

PSD11T588

C



రచయిత

యం. పంచనాదం

ప్రస్తావిక

కవి పరిచయము

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాలోని మోర్కోడుగ్రామ నివాసవాస్తవ్యులు. దుర్గాంబ, ధర్మపురి యనువారు వీరి జనని జనకులు. ఆనువంశికముగా మృదంగ వాద్యము వచ్చుటవలననేమో మడెలవారను గృహనామము ప్రశస్తము. ఈ కవిశేఖరు లేడవయేటనే శ్రీ బళ్ళారి రాఘవాచార్యులవారితో వేషధారణము, 1921 జనవరి నుండి 1927 వరకే నాటక ప్రవేశము. మహారాష్ట్రీయుల ధార్వాడ కంపెని పిన్నవయసు సుసిద్ధము సురభికంపెనీలో ద్వాదశ వసంతములు వివిధ పాత్రల నిర్వహణము. ఆ తరువాత అభినవ హరిశ్చంద్రులగు మాన్యశ్రీ మల్లాది సూర్యనారాయణగారితో నక్షత్రకుడుగా-సాహచర్యము-

ఆ పిన్నవయసు నాటకముల జోలిమాలి హరికథాగాన మొనర్చుచు యావదాంధ్రమునం బ్రశస్తి వహసిరి. ఆపై నేమగు నతికెక్కిన నాటకే యుల కెందఱకో గురుండై నాటకములకు దర్శకత్వము వహించిరి. ఇదంతయుం దన చినతాతను పెంచిపెద్దచేసి ప్రోత్సహించిన శ్రీ నార నాగభూషణముగారి చలువయని కవికంఠోక్తి. ఆ బాల్యము సుశిక్షితులైన గురువులకడ విద్య నభ్యసించి యుత్తములైన శిష్యశేఖరుల నందిన ఘనత మా పంచనాదముగారిది.

రచనలు

బహుభాషాకోవిదులగు పూజ్యశ్రీ బూర్గుల రామకృష్ణరావు గారి మన్ననలందిన "విముక్తి" యను నాటకము మున్మొదటిది. ఇది దేశదాస్య విముక్తికి తొలిమెట్టాక. రెండవది "మోహినీ భస్మాసుర," మూడవది "తులసీ జలంధర" నాలవది "రామభక్త హనుమాన్" ఈ మూడును పౌరాణిక గాథల గ్రహించి సంతరించినవి. అయిదవది "ప్రేమాటోపన్వీరాజు" ఇది చారిత్రక వీరగాథ. ఆఱవది "శ్రీ వేమన యోగి" నిది ప్రస్తుత రచనము. దేశదాస్య విముక్తితో ప్రారంభించి స్త్రీదాస్య విముక్తికై బైరాగియయిన వేమన జీవిత గాథగా నొక

భూమిక

కవిపరిచయము

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాలోని మోపర్రుగ్రామ మీయన జన్మస్థానము. దుర్గాంబ, ధర్మపురి యనువారు వీరి జననీ జనకులు. ఆనువంశికముగా మృదంగ వాద్యము వచ్చుటవలననేమో మద్దెలవారను గృహనామము ప్రశస్తము. ఈ కవిశేఖరు లేడవయేటనే శ్రీ బళ్ళారి రాఘవాచార్యులవారితో వేషధారణము, 1920 జననము-1927 నాటికే నాటక ప్రవేశము. మహారాష్ట్రీయుల ధార్వాడ కంపెని పిమ్మట సుప్రసిద్ధ సురభికంపెనిలో ద్వాదశ వసంతములు వివిధ పాత్రల నిర్వహణము. ఆ తరువాత అభినవ హరిశ్చంద్రులగు మాన్యశ్రీ మల్లాది సూర్యనారాయణగారితో నక్షత్రకుడుగా-సాహచర్యము-

ఆ పిమ్మట నాటకముల జోలిమాలి హరికథాగాన మొనర్చుచు యావదాంధ్రమున బ్రశస్తి వడసిరి. ఆపై నేడు గణుతికెక్కిన నాటకేయుల కెందఱకో గురుద్రైన నాటకములకు దర్శకత్వము వహించిరి. ఇదంతయు దన చిననాడు పెంచిపెద్దచేసి ప్రోత్సహించిన శ్రీ నార్ల నాగభూషణముగారి చలువయని కవి కంఠోక్తి. ఆ బాల్యము సుశిక్షితులైన గురువులకడ విద్య నభ్యసించి యుత్తములైన శిష్యశేఖరుల నందిన ఘనత మా పంచనాదముగారిది.

రచనలు

బహుభాషాకోవిదులగు పూజ్యశ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి మన్ననలందిన "విముక్తి" యను నాటకము మున్మొదటిది. ఇది దేశదాస్య విముక్తికై తిరుగుబాటు. రెండవది "మోహినీ భస్మాసుర," మూడవది "తులసీ జలంధర" నాలవది "రామభక్త హనుమాన్" ఈ మూడును పౌరాణిక గాథల గ్రహించి సంతరించినవి. అయిదవది "సామ్రాట్ పృథ్వీరాజు" ఇది చారిత్రక వీరగాథ. ఆఱవది "శ్రీ వేమన యోగి" ఇది ప్రస్తుత రచనము. దేశదాస్య విముక్తితో బ్రారంభించి మానసిక దాస్య విముక్తికై వైరాగియయిన వేమన జీవిత గాథలో నొక

ముఖ్య ఘట్టమును స్వసిద్ధాంత ప్రతిపాదనముగా రచించిన నాటకరాజ మిది.

మానవతావాదులకెల్ల మాననీయుఁడగు (శ్రీ) వేమన జీవిత మును విప్లవ సముజ్జ్వలముగా మన కందించిన మా మదెల పంచ నాదముగారు శ్లాఘనీయులు. ఒక మహాన రచయిత తెఱఁగు వారి వేమన మానవజాతికెల్ల (**WAY-MAN**) మార్గదర్శకుఁడనినిజమును జమత్కరించినాఁడఁట. ఇతివృత్త గ్రహణము రచయిత కొరపిడి రాయి వంటిది. దీన జగ్గనిగ్గులు దీర్చినవారు మా కవిగారు.

"కావ్యేషు నాటకం రమ్యమ్" శ్రవ్య, దృశ్యకావ్యములలో దృశ్యకావ్యమే రమ్యమైనదని యభిమాపో కి. "నాటకాంతమహి సాహిత్యమ్" అని పెదల సుది సర్వలక్షణ లక్షితమైన నాటక మింతవఱకుఁ దెనుఁగున నిర్మింపఁబడలేదను (శ్రీ) పింగళి లక్ష్మీకాంతముగారివాట సత్యదూరముగాదు. తంజావూరి ప్రభువుల కాలమున వెలసిన యక్ష గానములు సర్వపండిత పామరలోకము నలరించినవి. ఆ తఱువాత పండితులైన పామరులు నొంసఱు సంస్కృత నాటక లక్షణములీ దేశి కవితలో లేవని యాసడించిరి. తెలుఁగున నాటకము ప్రాయరాదని యనుశాసించిరి ఈ దుర్వాద ఖండనమునకే శ్రీమాన్ ధర్మవరము కృష్ణమాచార్యులవారు తమ చిత్రనళీయ నాటక ప్రస్తావనములో "నాటకములకుఁ దగినభాష యొకటియు, తగనిభాష యొకటిఁ నుండునా! అంచునను దేశభాషలనెల్ల మణిప్రాయమయియున్న తెలుఁగున కిటి కళంకమా!" యని నుడివిరి. మొన మొన్నటివఱకు ను తమ జాతివారు వేషములు వేయరాదని విశేషించి స్త్రీపాత్ర నిర్వహణ మొనర్చినవాని మొగము చూతము చూడరాదని ధర్మశాస్త్ర ప్రమాణ ములు చూపించిన పండితమ్మన్యులును గలరు.

రూపకపరామర్శ

ఈ రూపకమునఁ బదునైదు రంగములు గలవు. ప్రతి రంగ మొక్కొక్క విశిష్టతతోఁ గూడినను 1, 6, 9, 12_ఆనీము తెమూల వంటివి. ప్రథమ రంగములో వేమనయంఁ నిక్షేపించిన రాగ-విప్లవ బీజములు 6_12 రంగములలోఁ బరిపోషింపఁబడినవి. ఆఁటవ

ములో-కాముకుఁడుగాఁ గనుపించిన వేమన పంచ్రాండవ రంగములో సంపూర్ణ సన్యాస స్వీకృతి .సందుట గమనార్హము, ముదావహము. ప్రచ్ఛన్నబౌద్ధ మని పేరుగాంచిన అచల సిద్ధాంతమునకుఁ గర్త నయేయని సుస్పష్టము. శైవులకుఁ బంచాక్షరి, వైష్ణవులకు నష్టాక్షరి వలె-శూన్యవాద ప్రతిపాదితమగు ద్వాదశాక్షరి అచల సిద్ధాంతపదుల కుపాస్యము. ఈ పంచ్రాండవ రంగమున నిది కూర్చుట కవిగారి తత్వ జిజ్ఞాసకుఁ బరమ ప్రమాణము.

చారిత్రక పాత్రలుగాక స్వీయపాత్రలకు నాయకత్వము గావిం చుటలోఁగల నైపుణ్యము శ్రీ పింగళి సూరన మనస్తత్వమును జక్కఁ కేలయించుచున్నది. శంకరపూజ గావించు పూజారిని శంకరయ్యగాఁ దదనుయాయి నికటక శాస్త్రిగాఁగాక కరకట శాస్త్రియనుట వినూత్న తను జూటుచున్నది. వేశ్యను మాళుగిగా వేశ్యమాతను నవహరిగా వాకొనుటలో వైశిష్ట్యము గలదు. మాళుఁడికిఁ దోడునీడగా మెలఁగు వానిని సారంగము అని పేరుపెట్టుట మగవాఁడుగాని మగవాఁడని తేట తెల్ల మొనర్చినట్లున్నది.

నాటకీయతకు వాకోవాక్యము లుపశోభితములని నాటకకర్తల యభిప్రాయము. నలువదిమూడేండ్ల పరిశ్రమమువలన నీ కవికిది వెన్నతోఁబెట్టిన విద్యయని వేఱు చెప్పనక్కరలేదు. ఈ యనుభవము నష్టదోడు ఎటింత సాహిత్య వ్యాసంగ ముండిన బంగారమునకుఁ దావి యబ్బినట్లుండెడిది. "ప్రాయేణ సామగ్ర్యవిధౌగుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజఃప్రవృత్తిః" అను కాళిదాసోక్తిమెచ్చగును? "స్థాలీపులాకన్యాయము"గఁ బరామర్శించితి కానిరసచర్చకు, భాషా చర్చకుఁ బూనక "అలమతిని స్తరేణ" అనుపద్ధతి నవలంబించి ముగిం చెదను. మా హృదయస్థ సన్మిత్రులగు శ్రీ పంచనాదముగారి నింత కంటె, బ్రశంసించిన సన్మిత్ర సంబంధదోషము లోక మాపాదింపఁ గలదని వెరమింతును.

నిమ్మబోలు
ఫు-1-71

కవిరాజు-కళా ప్రపూర్ణ
కొండవీటి వేంకటకవి



5

అభిప్రాయం కాదు

శ్రీ యమ్. పంచనాదంగారితో నా పరిచయం చాలా తక్కువ. వారు కొన్ని పుస్తకాలు వ్రాశారనీ, చిన్నప్పటినుండీ నాటకాలలో వేషాలు వేశారనీ-పాడతారనీ విన్నాను. వీరినిగురించి నాకంతే తెలుసు. అదృష్టవశాత్తు ఈమధ్య నాకోసం హైదరాబాద్‌వచ్చి వారు వ్రాసిన నాటకాన్ని ("వేమనయోగి") నాకు వినిపించారు. వినే ముందున్న నా భావం విన్నతరువాత తారుమారైంది.

కవిత్వాన్ని గురించి నాకేమీ తెలియదు. కవితను గురించి చర్చించి విమర్శించే శక్తిగాని, వున్న మంచిని వ్యక్తపరచే సామర్థ్యం గాని, నాలో లేవని నా నమ్మకం. కాకపోతే నా 26 సంవత్సరాల సినీజీవితం, అంతకుముందు 10 సంవత్సరాల నాటకరంగ అనుభవం యీరంగాలలో అనేకమంది ఉదండులైన నాటక, సినీరచయితల భావాలు, మాటలు, పాటలు-వీటన్నిటినీ నటుడిగా అధ్యయనం చేసినవాణ్ణి కావడం మూలంగా పరిచయంమాత్రం అయిందని ఒప్పుకోకతప్పదు.

నటుడిగా నటించేటపుడు భావం సరిగాలేకున్నా ఉత్తమభావమే వుండి మాటలపొందిక సరిగాలేకున్నా-వాటిని ఉచ్చరించడానికి ఇబ్బంది పెట్టే విధంగావున్నా ఎవరైనా అసంతృప్తిపడక తప్పదు.

నాకున్న యీకొద్ది అనుభవంలో వారు చదివి వినిపించేటప్పుడు నాకేదో అనుభూతి కలిగింది. వీరి రచనా భావంలో ఉదాత్తత వుట్టిపడడమేకాకుండా పదజాలం సెలయేటి గలగలలాగా ముందుకు సాగిపోతున్నట్లుగానూ, తియ్యతియ్యని పానీయాన్ని తీసుకుంటున్నట్లుగానూ, వెన్నలాగా కరిగిపోయేదిగానూ అనిపించింది. ఎంతో తృప్తినిచ్చింది. నాకందిన ఈ తృప్తివెనుక వారి కళానుభవం, జీవితానుభవం ఎంతో వుందని తరువాత వారి మాటలద్వారా తెలుసుకున్నాను. నా జీవితానుభవానికి అతిదగ్గరగా వున్నట్లు కనిపించే వీరి జీవితానుభవం నన్ను మరింత ముగ్ధుణ్ణి చేసింది. వీరికి మరింతదగ్గర కావాలనిపించింది. అవుతామేమో! ఎందుకో నే నభిప్రాయం యివ్వలేకపోతున్నాను. అభిమానిస్తున్నాను.

అక్కినేని నాగేశ్వరరావు.

నా మాట

ఆంధ్ర ఆంధ్రేతర ప్రాంతాల్లో కూడా పసిపిల్లలు మొదలు, ముసలయ్యలవరకూ, వేమన పద్యములు వినని వారుండరు. కాని బ్రహ్మశ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ మొదలైన మేధావులుసైతం వేమనచరిత్ర ఇతమిద్ధమని వ్రాయలేదు. కనీసం వేమన కాలనిర్ణయం కూడా చేయలేదు. అందువల్ల నానుడిగా చెప్పుకొనే వేమన చరిత్రను 1960 సంవత్సరంలో తెనాలి శ్రీ జనతా ఆర్టుథియేటర్సు అధినేతలు శ్రీ కన్నెగంటి నాసరయ్య, రాధాగార్ల ప్రోత్సాహంతో పెదలనుండి నేను విన్నంతవరకూ ఊహా తమైన రూపకల్పనచేసి ఈ నాటకం వ్రాశాను.

దీనిని శ్రీ గడ్డిపాటి నాగేశ్వరరావు చౌదరి ప్రోత్సాహంతో నందివెలుగు వాస్తవ్యులు శ్రీ నన్నపనేని సుబ్బారావు, అక్కయ్య చౌదరిగార్లు, 1962లో శ్రీ శ్రీనివాస నాట్యమండలి స్థాపించి శ్రీ నన్నపనేని సుబ్బారావు చౌదరిగారు 2వేల రూపాయిలు ఖర్చుపెట్టి ఆంధ్రప్రదేశ్ లో దాదాపు రెండువందలప్రదర్శనాలుఇచ్చి మంచి పేరు ప్రతిష్ఠలు కూర్చిపెట్టారు. ఈ నాటకాన్ని మున్నంగిగ్రామంలో మహా భారతం, హరికథాగానంచేస్తూ వ్రాశాను. కాబట్టి ఆగ్రామంలో శ్రీ బొంతు గోపిరెడ్డిగారు నిర్మించిన మఠానికి ఈ నాటకం అంకితమిచ్చాను. అందుచేత ఈ నాటకం అచ్చు ఒత్తించడానికి 1963 మార్చి 4 తేదీ ఆ గ్రామంలో నాటకం ఏర్పాటుచేసి పబ్లిసిటీ చేశాను. తీరా ఖర్చులన్నీ పెట్టినతరువాత నాటకంరోజు మధ్యాన్నం నాకు భారతానికి సహాయం చేసిన శ్రీ ఆళ్ళ అంజిరెడ్డిగారు మొదలగు పెద్దలు మా గ్రామ మఠాని కంకితమిచ్చిన నాటకానికి టిక్కట్లు పెట్టవద్దుఅని, ఆ నాటకాన్ని మఠంవద ఉచితంగా ఆడించి గ్రామమొత్తంమీద 600 చందాచేసి యిచ్చారు. ఖర్చులుపోను 150 మాత్రమే మిగిలింది. దానితో తెనాలి శివాజీక్లైస్టులో 4 ఫొటోలు అచ్చువేయించాను. ధనాభారంవల్ల మిగ తాది పూర్తిచేయలేకపోయాను. అంకితమిస్తే అచ్చువేయించి నాలుగు వేలు ఇస్తామనే దాతలు చాలామంది ముందుకు వచ్చారు. కాని అది

పవిత్ర చరిత్ర. అందుచేత కథానాయకుడైన మున్నంగి మఠమునకున్న నేమన ఆత్మకే అంకితం చేశాను. ఇక దీనిని అచ్చువేయించలేనేమో అని భయపడ్డాను.

15 సంవత్సరాలనాడు భారతం చెప్పించి పెదవస్తాదుగారు వా స్తవ్యులు తెనాలిలో సలంకొనిపెడితే మెల్లెంపూడి వా స్తవ్యులు ఇల్లు కట్టించారు. ఆ మెల్లెంపూడిలో 1970 జులై నెలలో దీని అచ్చు నిమి త్తం 25 హరికథలు, వేమనయోగి నాటకం ఏర్పాటుచేశాను. అందుకు ప్రాధాన్యులైన గ్రామవాసులు 24 మంది మహారాజపోషకులుగాచేరి నాకు సహాయం చేసినారు.

సమాజాలు కరువైన ఈ రోజులలో రెండువేల రూపాయలు ఖర్చుపెట్టి ఈ నాటకాన్ని పలుప్రాంతాల్లో ప్రదర్శింపచేసి కీర్తిని చేకూర్చిన (శ్రీ) నన్నపనేని సుబ్బారావు చౌదరిగార్కి మున్నంగిగ్రామ మతాని కంకితమిచ్చిన నాటకాన్ని అచ్చువేయుటకు సహాయభూతులైన (శ్రీ) మెల్లెంపూడి గ్రామవా స్తవ్యులకు, శ్రమయనుకొనక దీనిని సాంగో పాంగంగావిని, ప్రేమపూరితమైన అభిప్రాయమిచ్చిన నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగార్కి ముఖతిలకం ప్రాసియిచ్చిన గురువర్యులు కళాప్రపూర్ణ (శ్రీ) కొండవీటి వేంకటకవిగార్కి నా హృదయపూర్వక నమస్సులు.

నా నాటకాలను శ్రద్ధగా అచ్చువేయిస్తున్న (శ్రీ) దత్తి అప్పా రావుగార్కి, ఈ నాటకాన్ని పలుప్రాంతములలో ప్రదర్శించుటయేగాక దీనికి ముఖచిత్రాన్ని ప్రాసియిచ్చిన నటకావతంస బ్రహ్మశ్రీ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి నటనానుభవంతో ప్రాసిన నా నాటకాలను ఆదరిస్తున్న ఆంధ్రప్రజానీకానికి నా ధన్యవాదములు.

ఇట్లు,
మీ పంచనాదం
((శ్రీ) శారదా చరణ్)

తెనాలి
4-4-71

పాత్రలు – పాత్రధారులు –

వేమన :	జి. యస్. యన్. శాస్త్రి. వేమూరి రామయ్య
	కన్నెగంటి రామలింగయ్య చౌదరి.
అనవేమన :	వెంపటి గంగాధరరావు చౌదరి
	(నటరాజ కళాసమితి ఆర్గనైజరు)
	ఎ. కోటిసాగయ్య, పాతూరి రామకృష్ణమూర్తి
	డా॥ డి. చంద్రం.
అభిరామయ్య :	బిమురు శ్రీరామమూర్తి, యమ్. పంచనాదం.
శంకరశాస్త్రి :	వై. బలరామశాస్త్రి, రామాచారి, కావూరి
	శ్రీరామచంద్రమూర్తి, రామానాయుడు.
కరకటశాస్త్రి :	యమ్. కోదండరామశాస్త్రి.
సారంగం :	పోలేపెది శర్మ.
నరహరి :	బి. హెచ్. రాధాకృష్ణమూర్తి.
నరసమాంబ :	జానకీదేవి, సామ్రాజ్యలక్ష్మి, పీసపాటిసత్యవతి.
మాధురి :	బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి, షహీదా,
	సభారంజని.
జ్యోతి :	కుమారి శకుంతల, కుమారి సుజాత.
భిక్షుకుడు :	పులిపాక ఆంజనేయులు,
	యమ్. విద్యాసాగరదత్తు.
సంగీతం :	యమ్. పంచనాదం, కామేశ్వరరావు.

ఈ నాటకం ప్రదర్శింపువారు నాచే లిఖిత పూర్వకమైన అనుమతి పొందవలెను.

రచయిత

యమ్. పంచనాధం,

మారిస్‌పేట,

తెనాలి.

శ్రీ వేమన యోగి

1 వ రంగము

(కొండవీటినగర దేవాలయం పూజారి. శంకరయ్య తెర తొలగగా పూజచేస్తుంటాడు. కరకటశాస్త్రి సారంగం మాధురి, మాధురిగురువుగారూ వుంటారు. పూజానంతరం గురువుగారు పాడగా మాధురి నాట్యం. వేమన చాటుగా ఉండి నాట్యం చూస్తుంటాడు.)

కళ్యాణి - ఆది

పరమేశ్వరా పాహిమాం
కరుణింపరావేరా పరపన్నగహార॥ ॥పర

పురహర దేవా నీకుచరణములంటితిస్వామి
విడిబోలేనై నిన్ను వినుతింప గనవేమి ॥పర

కాఫి

గరళకంధర నిన్ను — శరణాటి నీయీశ
నెరనమ్మినాను నన్ — దరిజేరు గౌరీశా
అరమరలేలా నన్నాదరింపు మహేశా
గిరిరాజతనయా — మనోహరా — హరా — త్రిపురహర.

మి॥ ఏలరా — నేపిలిచిన నాటాకవేలరా
బిగువేలజేసెవు చాలురా — నిను
నమ్మినట్టి నెరజాణరా నన్నేలుకోర
మారామూనేయకురా శశిధర భవహర శంకర ॥పర

(నాట్యంకాగానే మాధురి గజ్జలు విప్పదీస్తూవుంటుంది. పూజామాత్రపుష్పం పెడుతూవుంటాడు. లోపలనుండి భిక్షుకుడు పాటబాడుతూ వస్తాడు.)

పాట హిం॥ తోడి – ఆది

నాటకరంగమురా ప్రపంచము నాటకరంగమురా
నాటకంబులో పాత్రలకోసం చెలగాటమాడు విధిచేతమురా ॥నా

నేటి అమీరే రేపు గరీబై కూటికి మలమలలాడేనురా
పాటిలేరనీ తిరగెడివారే నాటికైన దిగిపోదురురా ॥నా

(శంకరయ్య అందరికీ ఫలహారం పెడుతూవుండగా)

భిక్షు : బాబూ! (చెయ్యిచాపుతాడు)

శం : (భిక్షుకునిచేతిలో పెట్టబోయిన కొబ్బరిముక్క నోటిలో వేసుకొని) ఎవడవురా నీవు.

భిక్షు : బాబూ! బిచ్చగాణ్ణి. కాస్త ఫలహారం పెట్టండి.

శం : అలగాజాతివాళ్ళకి కిక్కడ ఫలహారం పెట్టరు. అవతలికి పో.

భిక్షు : పోని చలేస్తావుంది కాస్త ఆశ్రయమివ్వండి.

శం : మీబోటివాళ్ళకి ఆశ్రయమివ్వడానికిదేం అనాథశరణాలయం గాదయ్. ఆదిమధ్యాంతరహితుడైన పరమేశ్వరాలయం. వెళ్ళు బయటకు.

భిక్షు : బాబూ! కడుపునిండా అన్నంతిని మూడురోజులైంది. నీరసంగావుంది. కాస్త తలవాచుకోనివ్వండి

శం : ఎవడ్రా వీడు. పొమ్మంటేపోడు. తలదాచుకోడానికిదేం నీ తాత గారిల్లనుకున్నావా ఫణివా. సుఖ్యవగా పోతావా లేదా!

భిక్షు : బాబూ! బయట చలి పులిలాగా పీక్కుతింటూవుంది. ఈ పక్క పంచను కాస్త పందుకోమంటారు.

ఏ౧ 226 / 2482

శం : పైగా పండుకుంటావు? పరుపు మంచం తెమ్మంటావ్. పనికిమాలిన పచ్చిదొంగలంతా బిచ్చగాళ్లై రచ్చకెక్కుతున్నారు. అంటరాని వెధవ. అవతలికి పోతావా లేదా!

భిక్షు : బాబూ! నేనూ ఒకప్పుడు బాగా బ్రతికినవాణ్ణే! కాలం కలిసిరాక కటికదరిద్రుడనయ్యాను. నేనేం తుంటరినిగానండి. అంటరానివాణ్ణి కావడానికి.

శం : ఆరి కొంటె వెధవా! పైగా కోపంకూడానా!

భిక్షు : నా కంటను బాబూ కోపం. పేదవాడికోపం పెదవికి చేటన్నారు.

శం : పేదవాడివిగాకపోతే భాగ్యవంతుడవై పూనెత్తికెక్కి భరత నాట్యం చెయ్యి. ఈ సానితలకేంలే నడువు.

భిక్షు : నడవలేను బాబూ!

శంక : నడవలేవూ, నడుంమీద నాలుగువడిస్తే నీవే నడుస్తావు మర్యాదగా పోతావా పనిమందిని పిలిచి నీ భరతం పట్టమంటావా!

భిక్షు : కనికరించండి. కదల్లేకుండా వున్నాను.

శం : ఒరే కుంకటవా స్త్రీ ఏమి కదల్లేకుండా వున్నాడట. కొస్త కర్ర తీసుకో.

కన : ఒరే పోతావా! లేదా! (కొట్టబోతాడు)

వేను : (అంతవరకూ ఈ సంభాషణంతా వింటూ) పూజారీ! ఆగు.

శం : (చేతులు నలుపుకుంటూ) చిత్తం! వేణురెడ్డిగారూ! దయచెయ్యండి బాబూ, ఈ దగుల్బాజివాణ్ణి చూడండి. దిక్కుమాలినవాడు. దేవాలయంలోకి వస్తానంటున్నాడు.

వేను : ఏం వస్తే దేవుడు మైలపడతాడా.

శం : మైలపడతాడా అని మెల్లగా అంటారేం. అందరికీ దేవాలయాలు

ప్రవేశానికర్హుడౌతుండాడు. ఈ కడజాతివాడను గుడిలోకొచ్చాడంటే దేవాలయం సంప్రోక్షణ చెయ్యాలి. భగవంతుణ్ణి పునీతుణ్ణి చెయ్యాలి. కనీసం పదివేల వరహాలైనా ఖర్చుపెట్టాలి... ఏమంటారు.

వేమ : మీ నోరు ముయ్యమంటాను.

శం : (ఆశ్చర్యంతో) నానోరా! అదేమిటి బాబూ అలా అంటారు. అయినా మీతో మాకెందుకులెండి. అనవేమవరెడ్డిగారు ఈ దేవాలయాధికారం మాకప్పజెప్పారు. కాబట్టి దీని బాగోగులు చూడడం మా కర్తవ్యం. ఒరే మొండివెధవ. అవతలికి పోతావా గీతగోవిందపారాయణం పాడమంటావా!

వేమ : పూజారీ! నోరుజారకు. ఒక్క చిక్కిన బక్కవాణ్ణిపైనేనా నీ అక్కసంతా! ఎందుకంతాగ్రహపడతావ్.

శం : ఈ శనిగ్రహాన్ని అవతలికి కొడితేనే శాంతి.

వేమ : ఊ... అయితే కొడతావన్నమాట.

శం : ఇటువంటి మొండివెధవల్ని కొట్టాలా పాతిపెట్టాలా! అంటరాని వాళ్ళనిక్కడ అడుగుపెట్టనీయం తెలిసిందా!

వేమ : శంకరయ్యా! అంటరానివాడని అదేపనిగా అంటున్నావు. ఎవడంటరానివాడు. దేవునిపేరుతో దుశ్చర్యలు చేస్తూ దేశాన్ని మోసంచేసేవా డంటరానివాడు. పరమభక్తునివలె బురఖా వేసి పరకాంతారతుడై తిరిగేవాడంటరానివాడు. అధికారాన్ని చేజిక్కించుకున్నామనే అహంకారంతో ఆకలి కలమటించే అనాధజీవితాన్ని అర్థంచేసుకోలేని సిబోటివాడంటరానివాడు. ఎవడంటరానివాడు

శం : మాటలు కాస్త మర్యాదగా రానీయండి. దొరగారి తమ్ముణ్ణని దురుసుగా మాటాడితే మేమొప్పుకోం.

వేమ : ఒప్పుకోకపోతే నీవిక్కడనుండి తప్పుకోవడం చాలా మంచిది. (దేవునివంక బిచ్చగానివంక చూచి) కల్లకపటమెరుగని కటిక దరిద్రులిలా చలిగాలి కల్లాపుచల్లుంటే నల్లరాతికా పట్టుసేలా లెందుకయ్యా?

శం : (చెవులు మూసుకొని) శివ – శివ – ఏమన్నావు. ముంగోకాలు రట్టించి ముక్తిని ప్రసాదించే ప్రభువుకు నల్లరాయంబున్నానా! ఇంత నాస్తికవాదంతో ముముక్షితి గనునింపలేని నిన్నేమనాలో అర్థంకావడంలేదు.

వేమ : నీవేమన్నా ఈ క్షణమున్న ఒప్పుకోడు. స్థూలబుద్ధిన పాషాణానికి ముక్కోకరక్షకుడని పేరుపెట్టి కాకమాటిలాడుతున్న నిన్నేమనాలో నాకూ అర్థం గావడంలేదు.

సూ॥ రాతికిభూతిబూసి, కడురమ్యతరంబగు భూషణాళులన్
ఖ్యాతికిగట్టి, వేదకలఖండముగా నొనరించుచుండురీ
భూతలమందు మానవులు, పూటకు గ్రుక్కెడుగంజిలేక ఈ
రీతి నిరర్థకుల్వారి, కనరే; వినరేమిది వారిరోదనల్.

శం : సనాతన సిద్ధాంతాలను పునాదుల్తోగూడా కదిలించేస్తున్నావే అవునులే.

చం॥ కలిగినవారిబిడ్డనని కన్నులుగానక, చెవదూరుణా
ల్బల్కితివీవు, నిత్యము శుభంబులనిచ్చుచు, కొండవీటి రా
జులకు ధనంబు, సంపద, యశోవిభవంబులగూర్చు దేవునిన్
తెలియక మాటలాడితివి తీరనిపాపముజేసి; వేమనా.

వేమ : పాపపుణ్యాలవేగచెప్పి బెదరిస్తున్నావా బ్రాహ్మణా! అవి పుస్తకాల బ్రాతల్లోనేగాని చేతల్లో కనిపించవుగా! అయినా దేవుని పేరుచెప్పి దోచుకుతినే నీబోట్టి దేబెమొగాలకు దివ్యజ్ఞానమెలా అబ్బుతుందిలే?

శం : (కోపాన్ని అణుచుకుంటూ) మాటలు జాగ్రత్తగా రానీ!

వేమ : ఏం మడిగట్టుకున్నావా?

శం : అతర్వీచారంలేని ఆచారశూన్యానకు అతఃపతనమే గతో ...
అని ఆలోచిస్తున్నాను.

వేమ : పాపం, ఇవ్వాళ నీ గ్రహచారం బాగుండలేదే అని నేనూ విచారిస్తున్నాను. అనవసరంగా నాకా గ్రహం తెప్పించకు.

శం : దొరగారితమ్ముడవని ఇంతదూరం ఆలోచించాను. వ్యవహారం ముదిరిపోతోంది.

వేమ : ముదిరిపోకముందే ఆ ముసలివాని కొంతచోటివ్వాలుంటున్నాను.

శం : చవ్వేయిస్తానా ?

వేమ : చచ్చింతర్వాత నీవిచ్చేదేమిటి.

శం : చావుబ్రతుకులసంగతి ఇప్పుడెందుకు. ఈ సమాచారమంతా మీ అన్నగారిసన్నిధిలో ఏకరువుపెట్టి వారి యిష్టప్రకారం చేస్తాను.

వేమ : ఎవరియిష్టమెనా నాకొకటే. దైవసృష్టిలో మానవులంతా సమానమే

శం : ఆ సమానమేమిటో తెలుసుకుంటాను. దైవదూషణచెయ్యడం తమబోటివారికి తగునేమో కనుక్కుంటాను.

వేమ : దైవదూషకెవరు చేశారు ?

శం : మీరే.

వేమ : ఫూజాకి! పొరబడుతున్నావు. లోతులో దేవుణ్ణిచూడగలిగిన బుద్ధిమంతుడివి. చలి కలవుబించే నాటిమానవుణ్ణి చూడమేమో అనిది బాధపడుతున్నాను. ప్రకృతిమానవుణ్ణి ప్రేమతో మానవుడే ప్రతివస్తువులోనూ భగవంతుణ్ణి చూస్తాడు. ఇదీ మా సిద్ధాంతం.

శం : మీసిద్ధాంతం మాకెందుకీ రాద్ధాంతం. పోయి రాజుగారితో మనవి చేస్తాను.

వేమ : పో...నీరోజులు బాగున్నట్లులేవు. నేనేం జేస్తాను.

శం : రారా ...కరకటశాస్త్రీ...ఇంతజరిగింతర్వాత పిరికివెధవల్లాగా పోరిపోతామా (ఇద్దరు వెళతారు)

భిక్షు : బాబూ! నన్నుగురించి మీరెందుకు బాధపడాలి.

మేము : (భిక్షుకుణ్ణి పట్టుకొని) బాధేముంది. రా తాతా నీకు ఫలహారం పెట్టి మంచిబట్టలిస్తాను. (ముసలివాణ్ణి గర్భగుళ్ళోకి తీసుకొని వెళ్ళి దేవునిపైనవున్న వస్త్రాలన్నిటిపై వస్తూవుండగా మాధురి విప్పిసడవేసిన గజ్జె కాలికి తగులుతుంది. అది తీసుకొని చూస్తూండగా)

మా : (అంతవరకూ చాటునవుండి ప్రవేశించి) నమస్కారమండి.

మేము : (ప్రేమతోచూచి) నీవెవ్వరు?

మా : దేవదాసిని (ఆ గజ్జె తనవి ఇవ్వమని గ్రహించి)

మేము : (గజ్జవిసిరేసి) ఓహో! నీపేరు?

మా : మాధురి.

మేము : మాధురి ...నీకూపానికితగినట్లు నీపేరెంతసుధురంగావుంది... మీదీవ్రూరేనా.

మా : అవునండీ. ఇంతవరకూ మీసంభాషణంతా విన్నాను. చినవీర గారి హృదయం ఇంతఅమృతమయమని ...

మేము : సరిగాని మీరుయిల్లెక్కడ.

మా : మెరకవీధిన. మీరెప్పుడూ ...

మేము : (చిరునవ్వున) మెరకవీధికి నాకేంపని.

మా : సునైనప్రభువులు. మీకు పనిలేకుండావుంటుందా. విశాల హృదయులు. మీతో ప్రశాంతంగా మాట్లాడుదామనిఉంది.

మేము : అయితే మాట్లాడు.

మా : (నవ్వి) ఇక్కడేనా!

మేము : మరెక్కడ ?

మా : ఓరు మాయింటికి దయచేసి మా ఆతిథ్యం స్వీకరించి ఈ దాసి ననుగ్రహించారని ఆసిస్తున్నాను.

వేమ : మీయింటికా! (నవ్వి) మీవంటివాళ్ళతో మాటాడడం గూడా నాకిదే మొదటిసారి ... ఇప్పుడు మీ యింటికివస్తే, ఊళ్లోవాళ్ళేమన్నా...

మా : ఏమీ అనుకోరు. రాజకుటుంబం పూజనీయమైంది. మీవంటి కవిశేఖరసహృదయులు మాయింట కాలుపెడితే మాగృహము పావనమౌతుంది...ఓ... ఒక వేశ్య సానియిల్లని సంకోచిస్తారేమో? ఇంతవరకూ మనస్సు ఎవ్వరికి యివ్వని పడుచును. అదిగాక నర్తకిని.

ఉ॥ కోరితిరా ప్రభూ! విపులకూరిమితోడను మద్గృహంబునున్
చేరియు, నాదు నర్తనవిశేషములన్ తిలకించి, ప్రేమసం
పూరిత మాధురీమధుర మోహనరాగ సుధాస్రవంతిలో
సారము గ్రోలిపొమ్ము, మనసారగ పిల్చితి విశ్వమోహనా.

ఏమంటారు.

వేమ : (చిరునవ్వుతో) కళాతపస్విని రమ్మంటే కాదంటానా?

మా : మీరు కాదంటేమాత్రం నేనూరకుంటానా! మీ రాకకోసం ఎదురుచూస్తుంటాను సెలవా మరి.

వేమ : (అలాగే అని చేయిఊపి వెళతాడు)

మా : (వెళ్ళినవైపు చూస్తూ)

సీ॥ కలువరేకుల నిరసించు కన్నుగవయు,
మధురమకరందములగేరు, మాటతీరు,
అందమునందున పున్నమి చందమామ,
లేమ, లోకాన పురుషులు లేరు లేరు.

(అని తన్మయత్వంతో చేతిలోని వీణ క్రిందపడవేసి — వాకిలిపిట్టికివచ్చి సిగ్గుతో చేతులు మొగానికి కప్పుకొని పరుగెత్తుతుంది.)

(కర్టెన్)

(3)

2 వ రంగము

రా జ వీ ధి

(శంకరయ్య ఆస్థానానికి పోతూవుండగా వెనుకనుండి సారంగం.)

సారం : ఏవండోయ్ బావయ్యగారూ.

శం : (చూచి భయంతో) ఒరేయి ఇది రాజబజారురా!

సారం : నేనేం గాజులు దొడుక్కు-నిలేనుగా?

శం : ఏవిటో ఏడువు.

సారం : అట్టా అన్నాను భావుంది. మరే అక్కయ్యకు అరటిపళ్లు కావాలట.

శం : కావలిస్తే ఇస్పుడొక్కడివోయ్.

సార : ఎక్కడియ్యాంటే ఎట్టా. ఎప్పుడూ మిఠాయిపొట్లాలు తెచ్చే వాడు. అవిలేవు. కొన్నాళ్ళనుండి కొబ్బరిచెక్కలమ్ముకూడా కరువైంది. ఇస్పుడూరికే చేతులూపుకుంటూ నీరసంగా సాని సరసానికొస్తే సూపనిసస్తేనన్నమాట.

శం : ఒరేయి నీకు ఓణీ కొనిపెడతాను. వెళ్ళరా బాబూ!

సారం : అసలు బోణీలేందే ఓణీదాకా బోయూరేం బావయ్యగారూ. అయినా నేనేం ఆడదాన్నా ఓణీవేసుకోడానికి.

శం : ఆడదానివో మొగదానివో ఆవలచూచుకుందాంగాని పోరా! ఎవళ్ళన్నాచూస్తే బ్రతుకు బజార్లోబడుతుంది.

సారం : అదేవిటి బావయ్యగారూ! అలా భయపడతావు. గుళ్ళో పూజారివి - ఊళ్ళో వైద్యుడివి-ఊరికే ఒణికిపోతావేవయ్యా.

శం : ఇన్నిఉన్నవాణిగాబట్టే భయం. ఏపీలేనివాడి కేగా! సిగా!

సారం : అయిరెండూ ఎప్పుడో ఒదిలేశావుగా. లేకపోతే సానివాడ కెందుకెగబడతావ్.

శం : (చెంపలేసుకొని) బాగా బుద్ధిచెప్పావురా. వదిచెయ్యకుండా పోరా! ఎవళ్ళన్నా చూస్తే ఎగతాళిగాడుంటుంది.

సారం : అయితే యెళ్ళొంరండి. (చెయ్యిపట్టుకోబోతాడు)

శం : (చెయ్యివిడిపించుకొని) ఎక్కడికిరా.

సారం : మాయింటికే. మీకెన్నిపనులున్నా ఉన్నపాళంగా యెట్టబెట్టుకురమ్మంది మా అమ్మ!

శం : ఆరివెధవా! ఇందాక అక్కయ్య అరవిసళ్ళు తెమ్మన్నదన్నావు. ఇప్పు డమ్మన్నదంటున్నావు? ఆడ మొగా గానివాడికి అబద్దాలకేం కొరత.

సారం : (కోపంతో) అమ్మగో! అమాట్టే అకొంపని ఎన్నాళ్ళనుండో సెబుతున్నాను. దానికి కోమ్ము ఇంకొకతోకగూడా తగిలిచ్చావు. సదుపుకునోండివి యెదవ ...

శం : (తన్ను అనుకుని) ఆ ...

సారం : అంటావేవయ్యా.

శం : నీతో పెదచిక్కే వచ్చిందిరా! మా గోటినాళ్ళమాటలు నీకరం గావులేవోయ్. వె. అంటే వెయ్యేళ్ళు. ధ. అంటే ధనమ్తో. వ. అంటే వర్ధిల్లూ అని...

సారం : బావయ్యగారూ! ఇంత తెలివిగలనాకుగాబట్టే ...

శం : ఆ ... కాబట్టే.

సారం : మిమ్మల్నిచూస్తే నాకెలాగోవుంటుందనంటే.

శం : నీకా. చచ్చాచురాబాబూ! వెళ్ళరా. నేను తొందరగా రాజ నగరుకా వెళ్ళాలి.

సారం : బావయ్యగారూ! తోటంటే జ్ఞాపకమొచ్చింది. రాజావారి తోటలో రోజాపూలున్నాయంట. మీరొచ్చేటప్పుడు తెచ్చి పెట్టరూ?

శం : గాజుల్లేనివాడికి రోజాపూలెందుకురా?

సారం : రోజాపూలంటే నాకెందుకో మోజండి.

శం : అలాగేగాని తప్పుకోరా. నేను తొందరగా వెళ్ళాలి.

సారం : ఎలుయగాని, చిల్లరేవన్నా అంగోస్త్రుంకొంగునుండేమో...
(అని వొంటినచెయ్యిపెడతాడు)

శం : (విదిలించుకొని) చిల్లరలేదు. మల్లరాలేదు. నన్నల్లరిజెయ్యక పోరా!

సారం : ఊహు - నాకేవన్నా ఇసేగాని ఎల్లనీయను.

శం : (అటుఇటుతిరుగుతూ) ఒరేసారంగం! నడిబజార్లో నాకెందు కురా ఈ పీరంగం.

సారం : (చెయ్యిపట్టుకోబోతూ) భావయ్యగారూ...

శం : భావయ్యలేదు. దేవయ్యలేదు. దయచెయ్యరా (ప్రక్కకుచూచి) అడుగో అభిరావయ్యస్తున్నాడు. నా పరువుతియ్యకురా!

సారం : (ప్రక్కకుచూడగానే శంకరయ్య జారుకుంటాడు) ఆరి సచ్చినోడా! వస్తావుగా. ఆనిక్కచూస్తా. (వెళ్ళిపోతాడు)

తెర

3 వ రంగము

అభిరామయ్య ఇల్లు

(అభిరామయ్య దాగలిముందు కూర్చొని పొయ్యిలో కాలిన లోహాన్ని పటకారుతో పట్టుకొని చూస్తూ ఆలోచిస్తూ వుంటాడు)

మేమ : (ప్ర) ఏవన్నారాం! ఏదో దీక్షంగా ఆలోచిస్తున్నారు.

అభి : (ఆలోచనలోనుండి మామూలుస్థితికివచ్చి, గుడ్డతో లోహాన్ని తుడుస్తూ) వచ్చావా మేమయ్యా. నాన్నానికెళ్ళోచ్చి నీకోసమే ఎదురుచూస్తున్నాను. ఎక్కడికెళ్ళావింత ఆలస్యమైంది.

మేమ : దేవాలయానికి.

అభి : ఆలయానికా. ఏవబ్బా ఇంతదుఃఖబ్ధిపుట్టింది.

వేమ : ఆ...అదేంలేదు.

అభి : అదిగాదయ్యా దేవాలయమంటేనే పదిమొళ్ళుహారం పారిపోయే పెద్దమనిషివే. బ్రోదున్నే ఇంతపరబుద్ధి బుద్ధిం దేమూ...అని.

వేమ : అదిగాదభిరాం. శ్రోత్రియనువస్తుంటే ఒక్క బిచ్చగాడు చలికివణుకుతూ ఫలహారంకోసం ఆలయంలోకొచ్చాను. ఆలయం పూజారి అతన్ని అంటరానివాడని బయటికి గెంటుతూవుంటే పూజారికి కాస్త బుద్ధిచెప్పొచ్చాలే.

అభి : అదేమిటి వేమయ్యా వాళ్ళు పెద్దలుగదా. బుద్ధి చెప్పకపోతే కాస్త చెప్పకపోయావ్. ఇది మాయన్నగారికితెలిస్తే...

వేమ : ఏం తెలిస్తే. నేనేవన్నా తప్పుపనిచేశానా!

అభి : తప్పుగాదా వేమయ్యా! అంటరానివాడని తెలిసిగూడా అతన్నా లయంలో ప్రవేశపెట్టావంటే మాయన్నగారుహుకుంటారా.

వేమ : అభిరాం! అంటరానితనవంటూ ఒకటుందా! అన్ని తెలిసిన నేదాంతివి. విపరీతంగా మాటాడతావేం..

అభి : ఆ...ఎంత తెలిస్తేసూత్రం కాలానికెదురీతామా! నోప్పింపక తానొవ్వక తప్పించుకుతిరగమన్నాడు ధన్యుడూ అన్నాసు పెద్దలు.

వేమ : పెదలసూకు లొకొక్కప్పుడు పెడర్థాలవబడుతుంటాయి. నోప్పింపకపోతే తప్పు నోప్పింపగలమా అభిరాం తప్పించుకు తిరిగేవాడొట్టి దద్దమ్మంటాను. నీక్కనంటావు!

అభి : ఏవంటాను? ఈమాటలే మాబోటివాళ్ళు మాటాడితే మర్యాద దక్కదంటాను. మాయన్నగారెంత దైవభక్తిగలవారో ఎంత సనాతనపద్ధతులో తెలుసుకోకుండా మాటాడితే నేనేవంటాను.

వేమ : అభిరాం. అన్నగారు దైవభక్తిగలవారన్నావు. బాగానేవుంది. దైవసృష్టిలో కులమతవిభేదాలున్నాయా! స్వార్థపరులు కల్పించిన భేదాలను నమ్మి సాటిమానవుణ్ణి బలిచేస్తామా! పెద్దలట పెద్దలు.

ఉ॥ బుద్ధియు జ్ఞానసంపదయు, భూతదయాదిగుణంబులెల్ల ఏ
ప్రొద్దును లేక_జాతికి పురోగతిగానగ లేక, ఎన్నియో
సుద్దులు చెప్పు పెద్దలవచోగతి లజ్ఞాంతికి మూలసూత్రముల్!
విద్యలెన్ని నేర్చిన, వివేకము లేక సుఖంబె మిత్రమా!
మానవుడు మానవునిగా పరిగణింపబడనినాడు మరణించడం
మంచిది.

అభి : ఇదంతా నీవుచేశావా. నేను చేశానా నాడివి.

వేము : వాడెవడు.

అభి : వాడే దేవుడు.

వేము : దేవుడు సమభావుడన్నారుగా ఈ పెద్దలే. అటువంటివాళ్ళే హెచ్చుతగ్గులెలా కల్పించాడా ...అని.

అభి : (గుక్కతిప్పుకోలేక) ఏమో అదంతా మనకెందుకు వేమయ్యా! ఏదో యింత పెళ్ళిచేసుకొని నలుగుర్లో పచ్చపచ్చగా తిరగ వలసినవాడివి. ఈ హెచ్చుతగ్గుల గొడవ నీకెందుకు.

వేము : అయితే పెళ్ళిచేసుకోబోయేవాడు ఈ దుర్లక్షణాలన్ని కళ్ళప్పగించి చూడాలన్నమాట.

అభి : అన్నమాటేమిటి. ఉన్నమాటే అది. గృహస్థాశ్రమధర్మంలో అడుగుబెట్టబోయేవాడు కులమతాలను పాటించకపోతే సంఘంలోనుండి వెలివేయబడతాడు.

వేము : అంటకని సదాశయాలను చంపుకోమంటావ్.

అభి : చంపుకోమని ఎవరుచెప్పారయ్యా. ఉంపుడుగత్తెలాగా ఒక మూలబడివుండనీ. అవసరమొచ్చినప్పుడో కబురుపెట్టొచ్చు. అయినా పాతుకుపోయినవాటిని తిరగదోడి సమసాళంలోకి తేవాలంటే మాటలా.

వేము : అభిరాం నీ వెన్నయినాచెప్పు ప్రపంచంలో ప్రతిజీవికి ఆత్మస్వాతంత్ర్యముంది. నాదృష్టిలో అందరు సమానమే.

అభి : బాబూ! నీకు ఆడ మొగా తేడాగూడా లేదనుకుంటాను. బాగా

ఆలోచించిచూడు. ఇప్పుడు తిరగలి ఉందనుకో ఒకభాగం క్రింద వుండి ఒకభాగం పైన తిరుగుతూవుంటే పిండిపడుతూవుంటుంది. అలాటప్పుడు ఈ పైచక్రంలాగే పోతయ్యింటావు.

వేమ : (నవ్వుతూ) అభిరాం ఆ ఉపమానం చెప్పినవాడివి బండి చక్రాలసంగతి మరచిపోయావే... అవి రెండూ సమంగా నడిస్తే గదా బండిసాగేది. దీనికేమంటావ్.

అభి : (నిస్పృహతో) వేమయ్యా నీతో పెద్దచిక్కొచ్చిందయ్యా కాలి కట్టే మెడకి. మెడకట్టే కాలికంటావు. నీతో నాకెందుకీ వితండ వాదం. పంతంబట్టావంటే అణుతంజూచిగాని ఒదిలిపెట్టవుగా. నీత్తో సావాసం. చాలా ప్రయాసగావుంది బాబూ.

వేమ : ఎందుకంతాయాసబడతావభిరాం.

అభి : ఆయాసలేవిటి వాదుపనులేని ప్రబుడివి. నీతో ఏంచెప్పినా ప్రయోజనంలేదు. అభిరామయ్యతో స్నేహంచేసి వేమయ్య చెడిపోతున్నాడని అంతఃపురంలో ఆ మహాతల్లి నన్నసూంబగా రనుకుంటారేమోనని నా భయం

వేమ : అట్టా మా వదిన అనుమానపడుతుందా అయినా ఇప్పుడు నే చెడిపోయిందేముంది. నీ మంచిచెడులనుగురించి మా వదినకు బాగా తెలుసు.

అభి : తెలుసునని గదయ్యా నీకు తెలుసు. అయినా నిన్నని ప్రయోజన మేముంది కలకపటమెరుగని ఆ మహాతల్లి దీ చలవ. తల్లితేని పిల్లవాడివిగదా అని అల్లారుముద్దుగా పెంచితే నీ యిష్టమొచ్చి నట్లా తిరుగుతున్నావు. చేసినవస్తువులు తీసుకొని సాయంత్రం వెళ్ళితాగా! అప్పుడు కనుక్కుంటా నీ గడుసరితనమేవిటో. వదిన గారిదగ్గర తొణుకుతూ పణుకుతూ అణుకువగా వుంటావ్. బయట్టికొస్తే సాగిస్తావు నీ భరాటాలు.

వేమ : నీకు పుణ్యముంటుంది. మా వదినగారిక్కో ఈ విషయాలేవీ

చెప్పకు. ఆమె బాధపడితే నేను భరించలేను. ఆమె నన్ను తరింపచేయడానికవతరించిన కరుణామయి.

అభి : ఆహా! ఏంబుని ఏంబుని.

మేము : అదేవిటో అభిరాం. మా అన్నగారెన్నిమాటలన్నా ఏమాత్రం చలించని నా మనస్సు మీ వదిన ఒక్కమాటంటే చెప్పలేనంత మథనపడుతుంది.

చం॥ కనుటయెలేకుగాని, తనకన్నకుమాయని కన్నమిన్నగా
నెనయను జూపుసాధ్వి, కమనీయ ప్రసన్న మహోన్నతసితిన్
అనయము ప్రేమభ్రోచెడిదయామయి, మావదినన్ దలంచినన్
మనము భయాన్వితంబగునుమా! అభిరామ, అదేమిచోద్యమో!

అభి : ఏ చోద్యమైనాగానీ! ఆ మహాతల్లి లేకపోతే నీ పరుగులు బట్ట పగాలుండేవా! పుణ్యవతి నీకు చెప్పగలిగిందల్లా ఆ మహాతల్లి ఒక్కతే. ఇక పోతేపోతే జ్యోతి. ఆ తల్లైనా చెప్పాలి. ఆ బిడ్డలైనా చెప్పాలి.

మేము : అభిరాం జ్యోతి నా జీవనజ్యోతి. ఆ చిట్టితల్లిమాటంటే నాకు పట్టలేని ఆనందం.

అభి : సరిగాని ఈ పూజారి మీనాయన్నగారిదగ్గరకు చేరి చాడీలు ప్రారంభిస్తాడేమో?

మేము : అయితే ఆయన పనిబట్టడానికి నేను ఆరంభిస్తాను.

అభి : మొత్తంమీద ఏదో సంరంభం వున్నదన్నమాట. కాస్త ఒడుదుకులు మానవయ్యా మేమయ్యా...

మేము : నేనేం చేస్తున్నానయ్యా!

అభి : ఆత్మపరిశోధనచేస్తే నీవేంచేస్తున్నావో నీకే తెలుస్తుంది.

మేము : ఆత్మబంధువైనా అన్యాయంచేస్తే సహించను. ఇదేగా నేను చేస్తున్నది.

అభి : మేమయ్యా! నీకేంచెప్పినా లాభంలేదయ్యా.

ఉ॥ అన్నిటిసత్యమున్ బలుకు నాతడు లోకవిరోధి, మాయతో
కన్నులగప్పినాడు అతిగారవనీయుడుచూడ, చీకటిన్
కన్నముచేయుచోరునకు, కాంతికికాగడబట్టువార లీ
పున్నెము పాపమంచు తలపోతురె, ఏమిది వెర్రివేమనా.

న్యాయాన్యాయ విమర్శన మంచిదేకాని అది దేశకాల పాత్రల్ని పరిగణించాలి. ఏపాత్రమైనా మార్గంతప్పితే, ప్రపంచ మపార్థం చేసుకుంటూంది.

వేను : అందుకని అన్యాయాన్ని చూస్తూవూరుకోమంటావా!

అభి : వూరుకోకపోతే సీయిష్టమొచ్చినట్లూ చేసుకో. ఇదంతా వాడి మహిమ.

వేను : ఎవడి మహిమైతే మనకెందుగ్గాని నీవేదాంత విచారణంతవర. కొచ్చింది.

అభి : అయిమంగోకుండి మూటికిదిగి ఒకటికై ఎదురు చూస్తుంది.

వేను : (చిరునవ్వుతో) అయిదు. మూడు ఒక టేమిటి.

అభి : పిటిల్లోనే వుంది అసలురహస్యమంతా అయిదంటే పంచ భూతాలు. మూడంటే ధన దార పుత్రైషణాలు. ఒకటంటే పరమాత్మ. అనగా పంచభూతమిశ్రమమైన ఈ దేహం. ధనైషణ. దారైషణ. పుత్రైషణ. అనే మూడింటికి దిగి అవస్థపడి చివరకు మిగిలే పరమాత్మతత్వంకోసం ఎదురుచూస్తుంది.

వేను : నొ తంమీద ఈ వేదాంతం నీయంతం గనుక్కునేట్లొవుంది.

అభి : ఇదంతా వాడిదయ. నీవుగూడా ఒకప్పుడు దీనిలోకి రావలసిన వాడివేలే. తొందరపడకు. దేనికై నా నిగితేగాని లోతు తెలియదు.

అభి : దానికోగాని బ్రొద్దెక్కింది నేవస్తా.

అభి : సరే, పోయిరా...ఇవిగో పోయినచోటి కొస్త బుద్ధిగలిగుండు.

(ఇద్దరు నవ్వుకుంటూండగా కర్టెన్.)

4 వ రంగము

నర్సాంబపూజామందిరము

నర్స : జ్యోతి పాట - తిలకామోద్ - ఆది

జయ జయ మంగళగౌరీ
భయచూడుము మునిహృదయవిహారీ ॥జయ
కొలిచినవారికి కోరికలొసగెడి
యిలవేలుపువే కులగిరితనయా
కొండవీటికిన్ అంతగనిలచియు
కూరిమితో పాలింపుమో జనని ॥జయ
పసివారగు వేమయజ్యోతులను
వసివాడనీక పాలుమా పూతా
బుధియు జ్ఞానము నొసగి బ్రోవగను
పుడమి నీకన్న పూజ్యులెవరమా. ॥జయ

(హారతివెలిగించి దేవికిచ్చి జ్యోతికి చూపుతుంది. జ్యోతి కళ్ళకద్దుకొని వెళ్ళిపోగానే అనవేమన ప్రవేశం.)

అన : పూజామందిర మివ్వాళ తేజోవంతంగాడుం దే.

నర్స : దేవరవారివ్వాళ ఉదయాన్నే దయచేశారని...

అన : దేవీదర్శనమైతేనేగాని దేవరవారికి శాంతి వుండదుగా.

నర్స : చాల్లెండి మీమాటలు. వేమయ్య లోపలున్నాడు.

అన : ఏపుంటే. నేనేవన్నా కానిమాటలన్నానా!

నర్స : అంటాడు కొండవీటిప్రభువు లేమాటన్నా. చెల్లించుకుంటారు గూడా.

అన : చెల్లించుకోడానికైనా నీ సలహా వుండాలిగా దేవీ! అందుకే భార్యను కరణేషుమంత్రీ అన్నాడు.

నర్స : ఊ! నా సలహాప్రకారం నడుస్తున్నారన్నమాట.

అన : కాదా మరి.

చం॥ అలికులవేణి మీదుసలహాలను పాలనసేయకున్న చో
కలతను చెందుమానవుడు కాంచనముల్ మణులగ్రహారముల్
కలిగినలేకయున్న కలకాలపుకీర్తి పూసపాళికిన్
యిలపయి మంచిచెడ్డలకు ఇంతులెకారణమో, తలోదరీ!

నర్స : మంచిచెడులన్ని కట్టగట్టి మా శిరమున బెట్టారు మంచిదే.

అన : అవునుసరి. ఒయ్యారాలొలికించినా గయ్యాళితనము చూపించినా అగ్రస్థానం ఆడువారిదేగా.

నర్స : అందుకే మీకింత తేలిగ్గావున్నాను.

ఉ॥ ధారుణిపూరుషుల్ మివులభార్యలతాటకు ఆడువారలే
కారణమంచుబల్కితిరి కాని వినిర్మలమైనయట్టి సం
సారమునందుగూడ నతిచౌకగ జూచుచునుంద్రు వారినీ
తీగల పూలదండలవలె తేలికగాగ నహేతువేమొకో!

అన : పూలదండ తేలికైనా పూజనీయమైందేగా దేవీ! సరిగాని మీ మరదగారెక్కడికి వెళ్ళారో.

నర్స : ఉదయాన్నే లేచి ఊళ్ళోకి వెళ్ళాను.

అన : (నవ్వుతూ) ఇందాక ఇంట్లో వున్నాడన్నావుగా!

నర్స : మీరలా మాటాడితే ఇంకేమనమంటారు. (అక్షింతలుతీసుకొని) ఇవిగో పూజాక్షతలు.

అన : పుణ్యస్త్రీల చేతితోయిచ్చిన పూజాక్షతలు పూర్వజన్మపాపాలు గూడా పోగొడతయ్యంటారు. (అని తీసుకుంటాడు)

నర్స : మొత్తంమీద నన్నేగా అంటూవుంటేగాని మీ మనసున్న కానందముండదనుకుంటాను.

అన : (అమెను దగ్గరతీసుకుంటూ) ఆనందపులించులు చూడడం అందరికీ సాధ్యమౌతుందా దేవీ! నిజంగా నే నదృష్టవంతుణ్ణి. అందుకే నీబోటి సుశీల్యవతి భార్యగా లభించింది.

నర్స : (తప్పుకుంటూ) చాల్లే వూరుకోండి. ఎవర్నైనావింటే నవ్వి పోతారు.

అన : నన్నుచూచి నవ్వకపోయినా ఓ మరదిగారినిచూచి నవ్వే వాళ్ళు చాలామంది వున్నారు పట్టణంలో.

నర్స : ఏం ఎందుకు నవ్వుతారు. ఆ అబ్బాయేమైనా కానిపని చేస్తున్నాడా!

అన : చేసేపాత్రమేం నీవున్నావుగా సరిదిద్దడానికి.

॥ చేయుటనీవంతు తనుచేసినదానికి నాదుకన్నులన్
మూయుటనీవంతు చలమూని ప్రజాతతి వేయువాకులన్
మోయుటనీవంతు కులమున్ మరివంశపుగౌరవంబునున్
పాయుటెగాక యింకనునమంచి సమంచితమెట్లుభామినీ.

నర్స : మీరేమన్నా మన వేమయ్యనుగురించి మనుపురాని సుధుర స్వప్నాలుగంటూ వుంటాను.

॥ అంచితపుత్రుడై నను సదాముదిపించుచు తల్లివోలె ప్రే
మించెడువాడు మిన్నులనుమించిన భక్తిభజించువాడు తా
నించుక ఏయపధర్మమునహించని సద్గుణనిట్టులన్నచో,
కంచెయె చేను మేయునెడ కాపొనరించెడిదేమి భూవరా.

అన : పెంచినప్రేమ నిన్ను వంచిస్తూవుంది. అది పెద్దముప్పుగా పరిణమించిననాడుగా బాధపడ్తావ్.

తెలుగు : మహారాజా! పూజారి శంకరయ్యగారు తమ దర్శనార్థం వచ్చారు.

అన : శంకరయ్యగారా! ...లోనికి రమ్మను.

నర్స : (లోనికి వెళుతుంది)

శం : (హడావిడిగా ప్రవేశించి) మహా ప్రభూ! రక్షించాలి.

అన : అదేమిటి శంకరయ్యగారూ అంతబాధపడుతున్నారు.

శం : బాధగాదు ప్రభూ! బాధ్యత. పూర్వాచారంగావచ్చే కొండవీటి నగర కట్టుబాట్లన్ని నశ్టెటగలిసిపోతున్నాయి.

అన : అదేమిటలా అంటారు.

శం : నే ననడమేగాదు ప్రభూ! కులపురోహితులు కూలిపోయే రో జొచ్చింది.

అన : (గంభీరంగా) ఎవరివల్ల.

శం : ఎవరివల్లనో అయితే అనుకోవడమెందుకు మహారాజా! మన చినబాబుగారివల్లనే.

అన : (ఆశ్చర్యంగా) మా వేమయ్యవల్లనా!

శం : అవునండీ. అంటరానివాణ్ణి తీసుకొచ్చి ఆలయంలో ప్రవేశ పెట్టాడు చినబాబుగారు. అదేవిటీ అంటే అనరానిమాటలూ అన్నాడు.

అన : (తలపంకించి) ఊ...అంతవరకూ వచ్చాడన్నమాట.

శం : రావడమేమిటి ప్రభూ! రాతిలో దేవుడు లేడట. అగ్రజన్మ లంతా అంటరానివాళ్ళట. పెద్దలంతా బుద్ధిలేనివాళ్ళట. ఎన్ని మాటలన్నాడు. ఎన్ని మాటలన్నాడూ. అక్కడికి మహారాజా వారితో మనవిచేస్తామన్నాం. రాజుగారితో చెబితే నీరోజులు దగ్గరకొస్తున్నాయని. ఇక ఆ బిచ్చగాణ్ణి నిర్భయంగా గర్భ గుళ్ళోకి తీసుకొనివెళ్ళి స్వామివారికి కట్టబెట్టిన పట్టుపీతాంబరా లన్ని కట్టగట్టి వానిబళ్ళో పెట్టారు.

అన : (బాధపడుతూ) వేమయ్య ఉదయాన్నే అక్కడికెందుకు పోచ్చా డండీ!

శం : మాగ్రహాచారంచూడాలక. ఎప్పుడైనా ప్రభువుల కాగ్రహం ఎరుకున్నామా! ఎంతగారవించేవాడు.

అన : శంకరయ్యగారూ! బాధపడకండి. వేమయ్య కొండవీటి రాజుల పరువుప్రతిష్ఠలు పాడుచెయ్యడానికి పుట్టాడు కాబోలు.

గీ॥ ధరణి బ్రాహ్మణులెప్పుడు దైవసముల
గాగ తలపోయువారికి గలుగుసిరులు,

చెనటికియ్యది తెలియక చేసెనిట్లు,
చెడినకోతియు వనమెల్ల చెరచినట్టుల.

శం : బ్రాహ్మణభక్తిగల ప్రభువులుకాబట్టి ఇంతగా బాధపడుతున్నారు. బ్రహ్మద్వేషం, అన్నద్వేషం పుట్టగూడదన్నారు పెదలు.

అన : శంకరయ్యగారూ వేమయ్య ఇంక దేవాలయానికి రాకుండా గట్టి కట్టుబాటుచేశాను.

శం : (భయంతో) ఏమో మహారాజా! ఈ విషయం తమతో మనవి చేశానని పగబట్టి పైనబడతారేమోనని ...

అన : మీరేమీ భయపడకండి. ఆ విషయమంతా మేం చూచుకుంటాం. చూడండి మాలవాడాలయంలో ప్రవేసించాడన్నారు గదా! దానికి సంప్రోక్షణజేయునన్నా చెయ్యాల్సుంటుందా!

శం : చెయ్యాలా ...అని మెల్లగాఅంటారే మహారాజా! దేవాలయం సంప్రోక్షణ చెయ్యందే ధూపదీప నైవేద్యాలకు వీలుండదుగా!

అన : అయితే రేపటినుండే పని ప్రారంభించండి. దానికెంత కర్చవుతుందో ఖజానానుండి తీసుకోండి.

శం : ఆ ...ఎంతవుతుందిలెండి. జపహోమాలకు కొంత, బ్రాహ్మణ సంతర్పణలకు కొంత, దానధర్మాలకు కొంత, వినోదకార్యక్రమాలకు కొంత అంతాకలిపి ఎంతవుతుందిలెండి పనివేళ్ళవరహా లైతే పొదుపుగా కార్యక్రమం జరిగిపోతుంది.

అన : ఎంతైనా కానివ్వండి. ఖజానాకు తాఖీదుపంపుతాను తీసుకోండి.

శం : ప్రభువులు దైవభక్తిగలవాడుగాబట్టి ఎంతైనా ఖర్చుపెట్టి భగవంతుణ్ణి పునీతుణ్ణి చేయిస్తున్నారు. లేకపోతే లేకపోతే ఈ పాపం పోయేదేనా! సెలవుతీసుకుంటాను. చిన్నబాబుగారిని మాత్రం కాస్త...

అన : ఇంతచేసిందిచాలక దైవకార్యానికిగూడా ద్రోహంతలపెడతాడా.

మీ రీ కార్యక్రమం జయప్రదంగా జరిపించి, ఏ దోషం మా కంటకుండా చూడండి.

శం : పదివేలవరహాలు మనం కర్చుపెడుతున్నామంటే, సర్వాపాప నివారణార్థంగదా మహారాజా! ఇంకా ఏ దోషం వుండదు. సెలవు తీసుకుంటాను (వెళ్ళిపోతాడు)

నర్స : (వస్తుంది)

అన : విన్నారా! మీ మరదిగారు చేసినఘనకార్యం.

నర్స : నేనంతా విన్నాను. ఏదో యువకర క్తం ఉప్పొంగుతూ వుంటుంది. అంతమాత్రంచేత అల్లరిచేసుకుంటామా!

అన : ఉప్పొగి ఊరుమీదపడితే వూళ్ళోవాళ్ళూరుకుంటారా! పట్ట ణంలో పదిమందికి కావాల్సిన దేవసానంగదా! మంచిచెడ్డలేమీ లేకుండా మాలవాణ్ణి ప్రవేశపెడతాడా!

నర్స : ఆవేశపడకండి. అల్లరితనం ఎల్లకాలం వుంటుందా? ఒకయింటి వాడయింతర్వాత అదేపోతుంది. మీరూ చిన్నతనంలో ఎన్ని అల్లరి...

అన : ఇక చాలే ఊరుకో. నీ యలుసువల్లనే ఇంతవాడయ్యాడు. మరదిపైన మాటబడనీయవు. మొక్కప్పుడులేంది మానెం తర్వాత మారానికొస్తుండా! వంశగౌరవం ఈ అపభ్రంశునివల్ల అధ్వానమైపోయేటట్టుంది. చిన్నప్పటినుండి వేమయ్యా ఏం చేసినా నన్ను మాటాడనిచ్చావుగావు.

నర్స : తొందరపడకండి వేమయ్యను ఒక్కమాటంటే సహించలేను. చిన్నతనంలోనే కన్నతల్లికి దూరమయ్యాడు. ఎన్నోకష్టాలుపడి అల్లారుముద్దుగా పెంచాను. నా హృదయంలో మాతృస్థానమర్పించాను. ఇన్నాళ్ళూ కన్నులపండువుగా చూచాను.

అన : చూస్తే నీ గారవమేవన్నా దక్కనిస్తున్నాడా దొరాభ్యుడు.

నర్స : మీరు తిట్టకండి!

అన : ఊ ...కొట్టమంటావు. పసివాడైతే ఆపనన్నా చేస్తాడు ...అడుగో వస్తున్నాడు ప్రబుద్ధుడు.

వేమ : (వస్తూ అన్నగారినిచూచి వెనకు-తగ్గుతాడు)

అన : ఏ ... వేమయ్యా ఎక్కడికెళ్ళావ్.

వేమ : అభిరామయ్యింటికి.

అన : అసత్యమాడతావే?

వేమ : అసత్యంకాదన్నయ్యా ఇప్పుడభిరామింటివద్దనుండే వస్తున్నాను.

అన : ఊ ...ఉదయం దేవాలయానికి దయచేశారటగా దొరవారు.

వేమ : (తలవంచుకొని) వెళ్ళాను.

అన : వెళ్ళావు. వెళ్ళినవాడివి సవ్యంగా తిరిగిరావద్దూ.

వేమ : రాక నేనేం చేశానన్నాయ్యా.

అన : ఏమైనాచేస్తావు నీకేం. దారంలేని గాలిపటం ఎంతదూరమైనా పోతుంది. రానురాను నీ వ్యవహారం మితిమీరిపోతోంది.

నన్న : నామాటవిని మీరూరుకోండి.

అన : తారతమ్యంలేకుండా నీమురది ఊరిమీదికెగబడితే నన్ను నోరు మూసుకొని ఊరుకోమంటావ్.

వేమ : అదేవిటన్నయ్యా! నేనేమైనా కానిపనిచేశానా!

అన : కానిపనిగాకపోతే ఘనకార్యంచేశావా ! పనిపాటాలేనివాడవు ఇంట్లోబడుండాలిగాని ఆలయంలో మూలవాణ్ణి ప్రశ్నేశపెట్టి పూర్వాచారాలు మంటగలుపుతావా!

వేమ : అతడు మాత్రము మనిషిగాడా!

అన : ఎందుక్కాదూ? నీవూ ఒకమనిషివే. బయల్దేరాడు సంఘసంస్కర.

వేమ : (బాధతో) అన్నయ్యా.

నన్న : ఊరుకో వేమయ్యా.

వేమ : అదేవిటి వదినా నువ్వూ అలాగే అంటావు.

ఉ॥ మానవజాతియంతయు సమానముగాదె తలంపనీభువిన్,
మానితసృష్టియంచు కొరమాలినమాలడటంచుగాని లో
కానికి అగ్రజన్మ్డనిగాని విభేదములున్నవమ్మ? నన్
మానుగ అర్చకుల్ బలుకుమాటలుననిమ్మ టులాడజెల్లునే.

అన : ఇక చాల్లే ఊరుకో అందరూ ఒకటేనని పవిత్రమైన దేవాలయంలో మాలవాణ్ణి ప్రవేశపెడతావా! అదేవిటిలంటే అర్చకుల్ని కొట్టి బోయావటే. అర్చకులంటే ఏవనుకున్నావ్.

ఉ॥ సిరవకాభ్ధినిని విశ్వాసేమమునకై గీతాంశుమాళిన్ నిరం
తరమున్ అర్చనచేసి భక్తులకు అత్యంతంబు పూజారులై
వరమంత్ర ప్రతిభావిశేషములతో వరిలు నాయర్చకుల్ వాడి
మరినీకన్నులకింత తేలికయిరే మర్యాదలేకుండగాన్.

పైగా పరమేశ్వరుణ్ణిబట్టుకొని పాషాణమంటావా! నిన్నేం చేస్తే పాపముంది.

వేమ : (ప్రశాంతంగా) అన్నయ్యా! తొందరపడకండి. పరమేశ్వర స్వరూపమైన ఈ ప్రపంచంలో చలనంలేనటువంటి రాతిలోనే భగవంతుడున్నప్పుడు చలనంగలిగిన ప్రాణికోటిలో దైవ మెందుకుండడు.

అన : ఎందుకుండడమూ! బయలేరాడు వితండవాది.

నర్స : ఏవండీ! మీకు నమస్కరిస్తాను. వేమయ్యనేమీ అనకండి. మీరువెళ్ళండి. నేను నచ్చజెప్పి ఇంకెప్పుడు ఆలయానికి వెళ్ళకుండా చేస్తాను.

అన : నీ యిష్టమొచ్చినట్లు చెయ్యి. నాకెందుకు (విసుగ్గావెళ్ళిపోతాడు)

నర్స : ఏవిటి వేమయ్యా యీ అల్లరి.

వేమ : నేనేంజేస్తున్నాను వదినా!

నర్స : ఇంకేంచెయ్యాలి నాయనా! చిన్నప్పటినుండి ఎన్నివిధాల చెప్పినా నీ దుడుకుపనులు మానావుగాదు.

మ॥ నిను నాచేతులలోన బెట్టి చనియెన్ నీ తల్లి బాల్యాన నే
న నయంబున్ కనుపాపగాగనుచు పుత్రప్రేమతో పెంచి స
ద్గుణసంపన్నునిగాగ జేతునని ఎంతో ఆశతో చూడ నీ
పను లేమాత్రము సూనవేమి ఇది మాప్రారబ్ధమా వేమనా.

ప్రభువు ప్రజలదృష్టిలో తేలికగా చూడబడకూడదు. ప్రజల దృష్టిలో తేలికైన ప్రభుత్వం ఎంతోకాలం సజీవంగా మనలేదు.

వేమ : వదినా! మీరెందుకింత బాధపడుతున్నారో నాకర్థంగావడం లేదు. అధర్మాన్ని చూచి సహించలేకపోవడమే నాయపరాధమా!

నర్స : నీవు ధర్మమనిఁలోచిందల్లా ప్రజలదృష్టిలో అధర్మంగావచ్చు. అయినా ధర్మాధర్మ నిర్ణయం చెయ్యడం నీవా! పిన్నా పెద్దా తారతమ్యముండనవసరంలా!

వేమ : తారతమ్యంలేకుండా నేనేమీ ప్రవర్తించడంలేదు. ఒకప్రాణికి బాధగలిగితే చూచి సహించలేను వదినా!

నర్స : అయితే వేమయ్యా! నిత్యమూ నీపాదాలక్రిందబడి నలిగి ఎంత జీవకోటి అంతమౌతుందో ఆలోచించావా! వాటినన్నిటినీ రక్షించడానికి పూనుకోవేం!

వేమ : అదేవిటి వదినా మానవునకూ మరితర ప్రాణికోటికి ఎంతో వ్యత్యాసమున్నదిగదా!

నర్స : అవును. మానవునిలో జ్ఞానబలముంది. అందుచేతే సృష్టిలోని ప్రతిఅణువులోనూ ప్రాణమున్నదని తెలుసుకోగలుగుతున్నాడు. అటువంటప్పుడు ఆలయంలోవున్న భగవంతుణ్ణిబట్టుకొని పాషాణమంటావా!

వేమ : (అమాయకంగా) పాషాణంలోగూడా భగవంతుడున్నాడా వదినా!

నర్స : ప్రపంచంలోగల ప్రతివస్తువులోనూ భగవంతుడున్నాడని భాగవతం చెబుతోందిగదా! మనం దాన్ని కాదంటామా! మాన

వుడు ఏకాగ్రదృష్టికోసం దైవభావంతో ఏ వస్తువునైనా పూజించుకోవచ్చు. అందాకా ఎందుకు (ప్రక్కన చిత్రపటాన్ని చూస్తున్నట్లు నటించి) మన జ్యోతి చిత్రపటాన్ని చించితే నీవు సహిస్తావా!

ప్రేమ : (నిర్వేదంతో) వదినా!

నన్న : సామాన్యచిత్రపటాన్ని చించితేనే సహించలేనివాడవు. ఎన్నో వేలుపోసి ఆలయాలుగట్టించి అవి దైవసిలయాలుగా భావించి ప్రజలందరూ పూజించుకొనే విగ్రహాన్నిబద్దలుకొని పాషాణమని పరుషభాషలాడితే భక్తులు సహిస్తారా ప్రేమయ్యా.

ప్రేమ : అగమెంది వదినా! ఇంకెప్పుడూ అలా చేయను.

నన్న : నామాటవిని మీ అయన్నగారి మనస్సునెప్పుడూ నొప్పింపకు.

జ్యోతి : (పగపెట్టుకుంటూవచ్చి) చిన్నాన్నా చిన్నాన్నా! ఇవ్వాళ నేను బొమ్మలపెళ్ళిళ్లు చేస్తున్నాను నువ్వు భోజనానికి రావాలి.

ప్రేమ : నేనెందుకులేమ్మా

జ్యోతి : ఎందుకంటే ఎట్లా, పెళ్ళిజరిగేటప్పుడు పెళ్ళిపెద్దలు వెళ్ళి ఊళ్ళోనివాళ్ళందర్ని భోజనానికి పిలుస్తారుగా!

ప్రేమ : అవునమ్మా.

జ్యోతి : ఇటువంటప్పుడు నువ్వెందుకురావూ! పెళ్ళిపెద్దను నేనేలే. అందుకే నేను పిలుస్తున్నాను.

ప్రేమ : నువ్వుపిలిస్తే వస్తాగా.

జ్యోతి : లేకపోతే రావన్నమాట. ఎందుకు ఎవరుపిల్చినా వెళ్ళాలి. ఈ మాత్రం తెలియదే. నీతో నేనెప్పుడుచచ్చేది చిన్నాన్నా.

ప్రేమ : (బాధగా) ఆమాటనకూడదమ్మా.

జ్యోతి : నేనేమాటచెప్పినా వింటానన్నావుగామ్మా.

ప్రేమ : నువ్వేంచెప్పినా వింటాను ఇందాకటిమాటనకమ్మా.

జ్యోతి : ఓహ్‌హో! నే చచ్చిపోతానని భయమనా? అయితే అన్నయ్య చిన్నాన్నా నువ్వు నన్నడిచి ఎక్కడికి వెళ్ళొద్దు.

మేను : వెళ్ళనమ్మా.

నన్న : ఏవిటమ్మా జ్యోతి చిన్నాన్నలా ఆడిస్తున్నావు.

జ్యోతి : ఇంకా కొన్నాళ్ళుపోతే ఏడిపిస్తుగూడా!

నన్న : చాల్లే ఇంట్లోకి వెళదాం రా. (వెళుతుంది)

జ్యోతి : (అమ్మవెంట కొంతనడిచి అమ్మవెళ్ళినతరువాత తిరిగివచ్చి) అమ్మ దేవీప్రసాదం పెట్టిందా చిన్నాన్నా.

మేను : లేదమ్మా.

జ్యోతి : అయితే కాళ్ళుగడుక్కురా ప్రసాదం పెడతాను.

మేన : కాళ్ళుకడుక్కోకుండే ప్రసాదం తినగూడదా జ్యోతీ!

జ్యోతి : తప్పుగాదూ _ కళ్ళుపోతాయి. ఇప్పుడు ప్రసాదంతిను. బొమ్మలపెళ్ళయింతర్వాత భోంచేద్దువుగాని.

మేను : బొమ్మలెక్కడివమ్మా!

జ్యోతి : మొన్న నువ్వు తెచ్చావుగదయ్యా.

మేను : ఓహ్‌హో! అయ్యా! సరేలే.

జ్యోతి : సరేలే అంటేగాదు. తొందరగా కాళ్ళుగడుక్కోమరి. పెద్దలు చెప్పినమాట వినాలి. ప్రసాదం తిన్నతర్వాత మొన్న తెచ్చావే బూర అది నువ్వూతూవుండు. నేను బొమ్మలకు పెళ్ళిచేస్తాను. ఇద్దరంకలిసి భోంచేద్దాం.

పాట : పెళ్ళిళ్ళో... ...బొమ్మల పెళ్ళిళ్ళో
పెళ్ళికి పందిరివేయిస్తా, పిండివంటలే చేయిస్తా
పెళ్ళికి ఊళ్ళోవాళ్ళనిపిలచి ఒళ్ళుకు నలుగు పెడతా ॥పె
మాచిననాన్నా బూరవూదగా మంగళమేళాం మోగుతుండగా
పెళ్ళికూతురికి మెళ్ళోతాళి పెళ్ళికొడుకు కడుతుండగాను బల్ ॥పెళ్ళి

(ఆమెను మెడమీదవేసుకొని నేను వెళ్ళిపోగానే)

తెర

5 వ రంగము

రాజవీధి (సాయంసమయం)

(శంకరయ్య సానివాడకెళుతుండగా అభిరాం ఎదురుపడి)

అభి : ఎవరూ ! ఓహ్‌ ! శంకరయ్యగారా ! ఎక్కడికండి ఇటువెళు తున్నారూ.

శం : మెరకవీధిలో కాస్త మందులివ్వాల్సివెళుతున్నా నభిరామయ్యా. నువ్వెక్కణ్ణుంచి

అభి : కామాక్షికి కడియాలుచేశాను. అవిచ్చినస్తున్నాను శంకరయ్య గారూ! ఈమధ్య మీకు వైద్యం అభేష్యంగా సాగుతూ వుందనుకుంటాను.

శం : ఆ... ఏమిసాగడం మందులుకొనలేక మచ్చుకూస్తుందం టేనమ్మ్. ఆనందంగా వైద్యా చేయించుకొనేవాడేగాని ఆచికంగా ఆదరించేవాడేడీ?

అభి : మీకేవండీ. అటు ఆలయంలో అర్చకత్వం. ఫూళ్ళో వైద్యా రెండువిధాలా దండుకుంటున్నాను.

శం : ఆ... ఏవిదండుకోవడం బండచాకిరి. రాజకుటుంబాలే లేకపోతే ఒక్కరోజుగూడా ఈఫూళ్ళోవుండబేనుకో. ఏవంటా.

అభి : అంటానికేవుంది. రెడ్డివంశం మహాబొడ్డదిగదండి.

శం : ఎంత దొడ్డవంశమైనా వంశంలో అందరికీ అటువంటి సుగుణా లబ్బుతయ్యాటావా. అది అనవేమనరెడ్డిగారి పూర్వపుణ్య విశేషం

అభి : అదిసరేగాని. శంకరయ్యగారూ ఆలయమూవేశా మీ ఆదాయం అభ్యుదయంగా వుందనుకుంటాను.

శం : ఊ ఏమి అభ్యుదయం హారతిపళ్ళెంలో పడినటువంటి వరహాలేసి పైసాతక్కువగా మొత్తంబుచ్చుకునే పరమభక్తులెంతమం దంటావు.

అభి : అయితే అక్కడా వుందంటారు మోసం. అయినా వచ్చిన కొబ్బరిచెక్కలమ్ముకుంటే నే కావాల్సినన్ని కాసులు. సిరా కేవండీ!

శం : ఇప్పుడు నీకేవంటావు నష్టం. ఎన్నో విధాల తూనికవేసి పదహారో వన్నెయెత్తు బంగారమిచ్చినా! చెల్లెలిసూత్రంలోనైనా చిన్న మెత్తు దండుకోందే నగ తయారుగాదుగా! కాబట్టి ఈ మోస మెక్కడైనా వున్నదే. అసలు మోసంలేకపోతే కానెక్కడి దయ్యా దేశంలో.

అభి : మూసలోవేసినబంగారం మోసమెందయినా కరిగితే దాని ఘన త్వం బయటబడుతుంటిగా. సరిగాని ఇవ్వాళ ఆలయంలో ఏదో గోలజరిగింవటగా.

శం : కాలంపూనితే ఏగోలైనా జరుగుతుంది. ఉన్నాడుగా నీ ప్రియ స్నేహితుడు లోకమంతా ఏకంజెయ్యడానికి.

అభి : వేమయ్యగారిమాటేనా మీరనేది.

శం : ఆ...ఇంకెవరిమాట. ఆ అలగాజాతివాణ్ణి ఆలయంలోకి తీసుకొచ్చి కలకాలంగా కులమతాచారాలను కూలదొయ్యడానికి తల పడ్డాడు.

అభి : మీరూరకున్నారా!

శం : నేనూరకుంటానా! వూరుకుంటే ఈ వూళ్ళో ఇంకా తలెత్తి తిర గలనా! చెప్పవలసినంతవరకూ చెప్పాను. వినలేదు. ఆపాటున మహారాజావారితో మనవిచేశా!

అభి : వారేవన్నారు.

శం : ఏవంటారు. ఇటువంటిప్రబుద్ధుడు వారింట్లో పుట్టినందుకే బాధ పడి అంట్రరానివాడడుగుబెట్టినందుకుగాను పదివేలవరహాలు ఖర్చుపెట్టి దేవాలయం సంప్రోక్షణ చేయించండి...అన్నారు.

అభి : పదివేలవరహాలు ఖర్చుపెడితేనేగాని దేవుడు పవిత్రుడుగాడన్న మాట...ఈ విషయం వేమయ్యకు తెలిసిందా!

శం : ఏం తెలిస్తే. తలగొట్టినెమ్మెలేస్తాడా!

అభి : మొలేస్తాడా? అని మెల్లగా అంటారే? మీ విషయమే తేల్చే
స్తాను.

శం : ఏం తేలుస్తాడు.

అభి : మీరిప్పుళ్ళో వుండడమో ఊరువిడిచిపోవడమో!

శం : (భయంతో) అలా అని నీతో అన్నాడా!

అభి : అసక్కర్లేదు శంకరయ్యగారు. మీరుమాత్రం వేమయ్యాజోలికి
వెళ్ళకండి.

ఉ॥ రాజులనాశ్రయించియు నిరంతరగౌరవమందుచుండు మీ
రోజులు మారునేమొ నెనరూనియు వేసున యూరకున్న మీ
పూజలు మంచివేయగును పూనిక నాతడు కిన్కబూనినన్
ఈజగమంతయున్ గలసి ఏమియొనర్పగలేదు భూసురా!

శం : అభిరామయ్యా! నీ స్నేహవాత్సల్యం బోనిచ్చాచ్చిపుగా నెవయ్యా.
అందుకే దుంపుడుకుపను చేస్తాడేమోనని ముందే మహారాజా
వారికి మనవిచేశా.

అభి : చేస్తేమాత్రం మనమాట స్తాగుతుందా!

శం : ఎందుకుసాగదో చూస్తాను. అనవేమారెడ్డిగారికి నుసమాటంటే
రాజబాట. ఇక పట్టణప్రజలకి మనవంటే పట్టుకొమ్మ్లు.

అభి : మీరెంతపట్టుకొమ్మలైన వేమయ్య ఎదురుదిరిగితే నట్టడవుల
బట్టాలిసిందే.

శం : నట్టడవుబతుకర్మ నాకెందుకయ్యా. రోజూ నాచుట్టూ రాబం
దుల్లాగా మూగుతారే ఈవ్రూళ్ళోవాళ్ళు.

అభి : ఎందుకో.

శం : మంచులకోసం. వేమయ్య ఎదురుతిరిగితే అమాత్రం సాయం
చెయ్యరూ!

అభి : ఎందుకుచెయ్యరూ! తప్పకుండాచేస్తారు. మీరూరువదలిపెళ్ళే
టప్పుడు. పొలిమేరవరకూ పంపిస్తారు. అంతేగాని మీకోసం

రాజవుటుంబంతో కోరి తగాదా తెచ్చుకుంటారా! మీ రేవన్నా వేమయ్య చాలా మంచివాడండీ.

శం : అతనిమంచి నువ్వు ప్రశంసించకపోతే ఇంకెవరు చెప్పుకుంటారు.

అభి : అవునుగాదు పూజారిగారూ! పూసలలోనిదారంలాగా అందరిలోనూ వున్నది పరమాత్మ స్వరూపమేనని ప్రబోధిస్తూవుండిగదా భగవద్గీత. అటువంటిప్పుడు పాపమా మునలివాణ్ణి అంటరానివాడని గెంటేస్తే బాగుంటుందా.

శం : అభిరావయ్యా! ఏగోయిత యజ్ఞోపవీతం గలాడివి నీకూ అంటిందీజాడ్యం. అవున్లే వేమయ్య స్నేహితుడవుగదూ. చూడూ ప్రతి ఆత్మ పరమాత్మస్వరూపమనిచెప్పిన భగవద్గీతలోనే కర్మయోగం చెప్పాగు. మరి దీని మర్మమేమిటంటావ్ కాబట్టి మానవునికి కులగుణశీలములు పుట్టుకతోనే వస్తాయి. శాస్త్రచర్చలో నాతో ఏమీ వాదించలేవు పోపుకో.

అభి : ఎన్ని శాస్త్రాలైనా చారెడుగింజలోనే ఉన్నాయండి. నాకెందుగాని శంకరయ్యగారూ, మెరకవీధికి మందులిచ్చేనిమిత్తమేనా లేకపోతే...

శం : (తెల్లబోయి) లేకపోతే నాకేంపని.

అభి : అహా... ఈవేళ ఉదయపు మాధురితమ్మునకు సారంగంతో సరసాలాడుతున్నాగదా...

శం : నేనా ! (చెవులుమూసుకొని) శివ శివ.

అభి : అర్చకులసత్యమాడతారా!

శం : (జ్ఞాపికితెచ్చుకొని) ఓ...అదా! దీన్లో అసత్యమేవుం దభిరావయ్యా. మాధురికి కాస్తమందుగావాలని ఒచ్చాడు సారంగం. సాయంత్రమొస్తానని చెప్పాను. అంతే. (వెనుకకు తిరిగిచూచి) అడుగో వేమయ్య వస్తున్నాడు. ఇక నే వెళతా. మనమనుకున్న మాటలేమీ వేమయ్యకు తెలియనీకు నీకు పుణ్యముంటుంది.

అభి : (నవ్వుతూ) ఎందుకలా భయపడతారు. నేను బడగా వేసుయ్యా మిమ్మల్నేమీ అనడు.

వసు : అంబాడినిగాదులేవయ్యా. అధికారం మానవుని అంతపు పెంచొచ్చు. అగాధంలోకి తొయ్యొచ్చు. అందుచేత అతనింతో మన కెందుకూ అని వస్తా. (నిష్క్రమి)

అభి : (చిరునవ్వుతో) ఏవిటీ ప్రపంచచిత్రం.

చం॥ సలలితమైన గౌరవము చాటుకునెటి ధనంబుకోసమై
తులునతనంబుబట్టి అతిధూర్తపుబుద్ధిని ఊరకుక్క పి
ల్లల గతిజేరి లోకులను లాలనజేసెడి తుంటిలుంటి ఈ
కలియుగధర్మమేమొ గుణకర్మవిభాగమొచూడ పృథ్విలోన్.

వేద : (ప్రవేశించి కాస్త రిచ్చవడి) ఏవభిరాం! నీవిక్కడున్నావ్.

అభి : (ఎగాదిగాచూచి) సాయంకాలంవేళ చక్కగా అలంకరించుకొని తయారయ్యావు నీవెక్కడికో!

వేద : ఎక్కడికేవిటి మాయింటికే?

అభి : మాయింటికైతే ఈనూర్గాన్నెందుకు రావడం.

వేద : (నవ్వి) మీకాయింటికొక్కసులేవయ్యా మెరకవీధికి.

అభి : (ఆశ్చర్యంగా) మెరకవీధికా!

వేద : ఏవంత చోద్యంగా చూస్తున్నావ్.

అభి : అహా చోద్యంగాదూ దైవవైవేద్యం శంకరయ్యగారూ మెరక వీధికే. ఏమీయెరుగని వేదమయ్యా మెరకవీధికెళుతున్నారంటే మెరకవిన్నినేడో మెరుగైన అవకాశం దొరికిందేమో అని.

వేద : పూజారి శంకరయ్యకూడా ఇప్పుడు మెరకవీధికెళ్ళాడా!

అభి : ఏమో మందులివ్వబోయాడు. ఆయన వెళ్ళాడూ అంటే అర్థముంది. కాని నీవెందుకు వెళ్ళుతున్నావూ అని.

వేద : పనుండి వెళుతున్నాలే.

అభి : సానివాడకేం పని. కొంపదీసి నవసానికి గాదుగదా!

వేద : అదేవిటభిరాం అంతగూ టన్నావు.

అభి : అనవసరంగా నేనేవననే. ఇంతవరకూ సుంతైనా లోపమెరుగని నీవు సానిసాడకెళుతున్నావంటే కొంతైనా కారణముండి తీరాలి.

వేమ : వేరేకారణమేవుంది. ఈవేళఉదయం దేవాలయానికెళ్ళినప్పుడు ఆలయంలో మాస్టరీ అనే దేవదాసీ నవరసభరితంగా నాట్యమాడింది. ఆ నాట్యం నవ్యసధాన్నగుకుందంటే నమ్మవు.

అభి : భరతనాట్యకళావిశేషాలను బాగా తెలిచిచూచినవాడిలాగా వర్ణిస్తున్నావే.

వేమ : ఆమెను వర్ణించడం నాతరమాకుందా అభిరాం.

గీ॥ కలువరేకుల నిరసించు కనులనాంపు
సొంపుగులుకును నాపయవంపు వయసు
వయసు కన్నియకుందగు వర్ణనంబు
వర్ణనముకన్న మిన్నయగా నర్తనంబు.

అభి : ఏవయ్యా వేమయ్యా భావకవిత్వం ప్రారంభించావ్ కళాభిపుచి కాస్త గలిగిందమనుంచాను.

వేమ : అభిరాం చిత్రకళచూస్తాం సంగీతం వింటాం. కవిత్వం అనుభవిస్తాం. ఈ మూటికే అంతగాటుగోవున్నదయ్యా. ఆమె. నిజంగా అభినయశాస్త్రంలో అంగవేసినచెయ్యి. అందచందాల మాట అంగీకరించకతప్పదు.

అభి : దీనినిబట్టిచూస్తే నీవేదో శృంగారరస సన్నివేశంకొరకే మొరక వీధిదెబ్బతుతున్నావనిపిస్తుంది.

వేమ : అదేపిటభిరాం. నా స్వభావం తెలిసిగూడా అభాండాలువేస్తావ్. ఇవ్వాళ ఆమెచూపించిన నటనావిశిష్టత ఏదైనా కానుకిద్దామని వెళుతున్నాను.

అభి : (ఆశ్చర్యంగా) కానుకా!

వేమ : ఏం!...

అభి : ఆ యిచ్చేకానుక ఆలయంలోనే ఇస్తేపాయేబగా ఇంటిదాకా వెళ్ళవలసిన అవసరమేమొచ్చిందా అని.

వేము : ఆలయంలో కానుకివ్వడాని కవకాశం చిక్కలేదు.

అభి : ఆలయంగాదూ? అవ్వన్నే ఇంటిదాకావెళితే నేగాని...

వేము : కొంకుమాటలు మానవయ్యా అభిరావయ్యా. ఒక్కసారి ఇంటికివచ్చి తనగృహం పావనంచెయ్యమని అడిగేపనిగా బ్రతి మాలింది మాధురి.

అభి : అవ్వన్నే బ్రతిమతెగపుమాచుకోవను మరి. నేనయ్యా దాని గృహమేమోగాని మీవంశం పావనంగావడానికి మంచిమార్గ మిది.

గీ॥ సానిగృహపావనముసేయ జనినయంత
మదనుశరతాప రమున మనసుకరిగి
దీన మీవంశపావనమౌనో యేమొ
వయసు మనసును నిలుపంగవశమె మనకు.

నేను : అభిరాం! ఇన్నాళ్ళనుండి స్నేహంచేస్తున్నావ్ ఈ వేమయ్య హృదయం తెలుసుకోలేకపోయావేవయ్యా!

అభి : నీ హృదయం నాకెందుకు తెలియదయ్యా. అయినా మక్కువ లేని మహారాజవుగదా అని. మంచిగా వలలోవేసుకోడానికి యెంచీ యోచించీ మాధురి నిన్నాహ్వానించిందేమోనని.

వేమ : అయితేమాత్రం అవ్యక్తంగా ప్రవర్తనా!

అభి : నీవు ప్రవర్తించడమేవిటి. ఆడది సాహసిస్తే అపగల మొగవాడెవ్వడు. అందుకే పురుషు డాజ్ఞాపటంబు పూబోడిబావాన్న అన్నారు. ఇది మీ అన్నగారికి తెలిసిందంటే అగ్నిమోద గుగిలంలాగా మీ వదినగార్ని అనేకపూటలంటారు. మీ అన్న దమ్ములిద్దరికి చెప్పలేక మధ్యలాడిసోతుందయ్యా ఆమహాతల్లి.

వేము : ఇంటిదగ్గర తెలియనీకుండా చేస్తావనేగా నీతోచెప్పడం.

అభి : అహా ఇదే నాకు ఉద్యోగం. అయినా నువ్వు నాతోచెబితే

మాత్రం నేచేసేదేవుంది. సానివాడసమాచారం సర్వత్రా ప్రచారంగావడానికి పట్టునుని పదినిమిషాలుబట్టదు.

ప్రేమ : ఏమైనా నే వెళ్ళకతప్పదు.

అభి : ఇప్పిగో ప్రేమయ్యా అక్కడికి నీ వెళ్ళడమంత మంచిపనిగాదు. వెళ్ళకపోతే నీబాటి యవ్వనదశలో వున్నవాళ్ళకి అపూర్వానుకూలం.

ప్రేమ : చిన్నతనంపు నీమదుకుచేష్టలనన్నిటి ఓర్చుకొండ తా మన్ననజేసి మీవాడిన మాతృసమానగనిన్ను జూచె నీ విన్నిటివిస్మరించి ఇటులేగచునుంటి సానియింట నీ కన్నజతేంద్రియుల్ తుదకహార్నిశలుండిరి వారిదాసులై.

కాఁటి నీవేదన్నా పొరపాటుబడ్డావా చెడ్డపేరు శాశ్వతంగా నిల్చిపోతుంది.

ప్రేమ : పొరపాటుబడడానికి నేనేం పసివాణిగాదుగా!

అభి : పసివాడవైతే బాధేలేదుగా! పండుయీవ్వానంలోవుండే నీవు సానివీధికెళ్తున్నావంటే ఎటుబోయి ఎటువస్తుందేమోనని భయంగావుంది.

ప్రేమ : నువ్వేమీ భయపడకు. నేనిప్పుడేవస్తా. నువ్వింటిదగ్గరేవుండు. (వెళ్ళిపోతాడు)

అభ : నచే వినకపోతే నేనేంజేసేది. అంతావాడిదయ (నిష్క్ర)

తెర

6 వ రంగము

మామూలు యిల్లు.

(ఇల్లంతా అలంకారంగా వుంటుంది. పడకగది మంచం_ 2 కుర్చీలు _ వుంటాయి. నరహరి _ కుర్చీలోకూర్చొని అతపు

సంచిలోనుంచి తంబాకుతీసివేసుకుంటూ వుంటుంది. సారంగం-
కిందకూర్చొని వక్కలుగొడుతూవుండగా తెర.)

నర : ఏరా! సారంగం శంకరయ్యేడీ!

సారం : సాయంత్రమొస్తానన్నాడు.

నర : మరింకా రాలేదే?

సారం : యీవోమరి. యెక్కడైనా నాలుగొరాలు దండుకుంటే మన
కొంపజేరడానికి. పైగా యీవిలో పలకరిచ్చానని యెగిరి
పడ్డాడు.

నర : పడడమూమరి. సానియింటికొచ్చినప్పుడు కల్లబొల్లి కబుర్లుచెప్పి
చల్లగా మాట్లాడతాడు. ఆ సానే యీవిలోపలకరిస్తే యెగిరి
పడతారు. ఈ విటులకున్న రోగమేయిది. అదే భార్యలు పలక
రిస్తే బాధపడతారా!

సారం : అట్టుతే మనంమాత్రం పెళ్ళిళ్ళామకుచేసుకోగూడదమ్మా.

నర : ఎందుకుచేసుకోగూడదు. పూర్వపుకుండాకొడుకులు ఇది ఓ
వృత్తని శాసించారుగా! అయినా పెళ్ళిచేసుకున్నవాళ్ళంతా
సవ్యంగా వున్నారంటావా! తాళిగట్టిన భార్యయితే తప్పులు
గప్పుకుపోతాయ్. తాళిగట్టుంది తాళిగట్టుంచిగాబట్టి సానిబత్తుకు
యెగతాళికి గిగుతుంది.

సారం : దానికి నేనొప్పుకోనే అమ్మా! మనదంతా యెగతాళిబత్తుకైతే
గుళ్ళో పూజారిదగ్గర్నుండి వూళ్ళో పెద్దమనుషులవరకూ మన
కొంపకెందుకెగబడతారు.

నర : పొరుగింటి పుల్లకూర మహారుచిగదరా! ఇంట్లో అందమైన పెళ్ళా
లున్నా ఆళ్లునచ్చక ఇక్కడేదో ఆనందంవుందని అఘోరిస్తారు-
తెచ్చిన నాలుగురాళ్లూ కర్చుకాగానే ఉసూరుమంటూ కొంప
జేరతారు. చిన్నసన్నాసివి. దీంటోవున్న కిటుకునీకు తెలీదు
గాని నువ్వొక్కడేవుండు. నేనట్టా నాగుమణింటికి వెళ్తొస్తా.
(నిష్క్ర)

సారం : సాయానుసగతూ వుంటాడు.

శం : ఓసల ఎవర్రా ఓసలు.

సారం : ఒస్తున్నానండి (తలుపుతీసి) బావగారూ! నువ్వా శంకరయ్య బావగారూ!

శం : (ప్ర) ఆ... నేనేరా! దేవుడిసంవస్మానానికిముందు నందీశ్వరుడి లాగా మాధురీ గృహద్వార ప్రాంగణాలో ప్రత్యక్షమా! చువ్వు ప్రత్యక్షమా!

సారం : శంకరయ్యగారూ! మీరో ? ఒంకరమనిషివేవండీ.

శం : ఏవన్నావ్. నేను వంకరమనిషినా! నరహరీ!

సారం : మరి నన్ను విషిబొమ్మంకే నేమాసకుంటానా. నేనెంత అదృష్ట వంతుణ్ణో మీకేంతెలుసు.

శం : అందుకే మగవాళ్ళమీదికిరా ఎగబడుతున్నావు.

సారం : ఈ యెగతాళే మానసుగుటున్నాను. మీరు పెళ్ళిచేసుకోవటం నేను కానట్టూ.

శం : కావని ఎవరన్నారోయ్. కాస్త పుంస్త్వం బోపించింది.

సారం : (సరసంగా దగ్గరకొచ్చి) అని మీకెట్టా తెలిసింది బావయ్యగారూ!

శం : నీముఖంచూస్తే తెలియడంలా. శిఖండికి చెలికాడవని:..

సారం : చాల్లే వూరుకోవయ్యా తిక్కశంకరయ్యా. నిక్కులమారోడివి నీతోనా కెందుకు. ఆర్నెల్లనాడు కొనిపెడతానన్నాను. ఒంటి రాయంటుజోడు. ఇంతవరకూ అంతేలేదు.

శం : అప్పుడేకొనిపెడితే ఈపాటికరిగిపోయే దేగాని మీఅయమ్మ నరహరింట్లో వుందా!

సారం : నరహరమ్మే యింటోవుంటే మీకీపాటికి కరహప్రియరాగం వినిపించే దేగా! అయినా మా అమ్మనిచూస్తే మీకింత భయమేవండీ!

శం : నేనేవిటిరా! విశ్వేశ్వరుడైనా వేశ్యాంతానోటికి భయపడాలి సింబేరా నాయనా! సరిగాని మీ అక్కయ్యేదిరా!

సారం : అదుగో! వచ్చావుంది. ఇవ్వాళ భావయ్యగారేదో హుషారుగా వున్నాయ. ఏదో బేరం తగిలిందనుకుంటాను.

శం : బేరానికేంగాని కాస బయటికివెళ్లు.

సారం : వెళ్ళి మా అమ్మను తీసుకురమ్మంటారా!

శం : మీ అమ్మెందుకురా! పీకిపాకంబెడటానికి. నువ్వో వెళ్ళరా!

సారం : నేనెందుకు వెళతాను?

శం : ఎందుకువెళ్ళవూ. డబ్బుంటే వున్నాడురా దేవుడు. నీ ముడుపు చెల్లించుకొని నడవరాబాబూ! (కోసుయిస్తాడు)

సారం : భావయ్యగారివ్వాళ పరహాలవ్వం కూరిపిస్తారు కాబోలు. (తీసుకొని) వస్తా.

శం : మళ్ళీరావడమెందుకు అక్కడేవుండు.

(సారంగం వెళ్ళగానే కూనిరాగాలు తీస్తూ అద్దంచూచుకుంటూ పౌడరుపూస్తాడు)

మా : (ప్ర) ఏవండీ శంకరయ్యగారూ_ఎప్పుకురావడం.

శం : ఇప్పుడే వచ్చాను మాధురీ.

మా : ఉదయంరాలేదే. మీకోసం ఎలతనేపు ఎదురుచూచానను కున్నాను.

శం : చూస్తావని నాకూతెలుసు. అయినా ఏంచెయ్యను. ఆలయంలో పనిముంచుకొని మాధురీనిలయానికొచ్చామంటే ఉపయం ఒక గోడవొచ్చపడిందా.

మా : అ...అసలు నాకెందుగాని శంకరయ్యగారూ ఏదీ ఒంకెలోడ్డాణం.

శం : (నీళ్ళునములుతూ) వస్తుందీ వస్తుందీ లొందరపడితే యెలా!

మా : ఇంకెప్పుడప్పుడి రావడం. ఇప్పటికి నాలుగునెల్లనుండి వేస్తూనే వున్నాగ వాయిదాలు.

శం : ఏవాయిదాలైనా డబ్బిబ్బంది నీకేంతెలుస్తుంది. అచ్చికట్వాలో

వచ్చింది అనాపైసాగూడా మీకే అర్పిస్తున్నానా! ఇప్ప వైద్యంమీద వచ్చింది మాయింటినైవేద్యానికిబోను మిగతాది ముప్పుగటి మీకే యిస్తున్నానా! ఇంతయిచ్చినా నా అవసరాని కప్పుడిగే ప్రాపంగూడాలేదు

మా : (నవ్వి) మాయిళ్ళకు వచ్చేవాళ్ళల్లో సానినప్పుడిగే సన్యాసి ఇంతవరకూ ఎవ్వరూలేరు.

శం : (తడబడుతూ) ఆ...అప్పుడిగేది మిమ్మల్నిగాదు. అయినా మిమ్మల్ని అప్పుడిగేంత ధైర్యాగస్థితి శంకరయ్యకింతవరకూ లేదులా! ఆలయానికి సున్నంవెయ్యాలని నాలుగువందలూ ఖజానానుండి తెప్పించి నానుపేటలు చేయించానా. అమ్మవారి సొమ్ములకని బంగారం తెప్పించి అరవంకీ చేయించానా. అయినా దేవదాసివిగదా డబ్బుకోసం నీకింత దేవులాటకూడ దంటాను.

మా : దేవదాసీని వైవసన్నిధిలో గౌరవంగా వుండనిచ్చారా తమరు.

శం : మేమేం జేశాం!

మా : మేమక్కకులం. మా యనుగ్రహంపొందితే మీబిడ్డ సవిత్రి మాతుందని మీ ఆనందానికి మా బ్రతుకులు బలిచేసి బజారు పాలేశారు. దానిమోకోటికి పడగెత్తిన కోతిముఖాలవాళ్ళంతా మా కొంపలకెగబడ్డారు. వయసున్నంతకాలం ఎక్కడలేని మక్కువచూపుతారు. వయసుడిగిపోగానే వాడినమల్లెపూలా వాకిట్లోకి విసురుతారు. దానినిబట్టి ఇంతో అంతో ఇప్పుడే జాగ్రత్తపడకపోతే తరవాతేముంది శాస్త్రిగారూ.

శం : ఇంత సంపాదించినా చచ్చేటప్పుడు చముర్కుండదయ్యా.

మా : ఎందుకుంటుందీ. చముర్కాళ్ళవాళ్ళంతా సానింటికి సరసాలకెగబడితే వారిని లాలించడానికి ఏ సారాతిత్తులక్కో సమర్పించాల్సి వస్తుంది మేం సంపాదించిందంతా. సరిగాని బంకెలొడ్డాణం మాకేంజేశారు.

శం : వడ్డాణం చేయించడానికడ్డమేవుంది. అంచుకే వేశాను పదివేలవరహాలకు పాచిక.

మూ : పాచికా...

శం : ఆ...కాక-తమ్ముడుచేసిన తప్పుకు పదివేలవరహాలు ఖర్చుపెట్టి దేవాలయం సంప్రోక్షణ చేయించండి అన్నారు పెదబాబుగారు.

మూ : ఓహ్‌హో! మీరువేసిన పాచిక ఈ పదివేలకా.

శం : మరేవనుకున్నావు. ఈ శేంకరయ్యంటే సామాన్యుడనుకున్నావా!

మూ : ఏవండీ! నాకు తెలియకడుగుతాను దేవాలయానికని డబ్బు తెచ్చి సానికివ్వడం పాపంగాదాండి.

శం : (గర్వంగా) కావచ్చు. కాని ఈ లోపంమాత్రం నాదిగాదు. నీ జగడేకమోహినీరూపం నన్నీ పాపం చేయిస్తూవుంది.

మూ : ఈ విషయం మహారాజావారికి తెలిస్తే మీ గర్వమంతా సంతాపమాత్రమేమో! అదిచూడండి.

శం : తెలిస్తే ఇంకా ఈ శేంకరయ్య గొప్పతనమేముంది.

మూ : సరిగాని మేమయ్యగారు చాలా అసాధ్యులటగా!

శం : అయితేనూత్రం మనముందు సాగుతుందా! మనతో తగాదా వాని కంతమంచిదిగాదు. ఇకనుండి మనమేమిచెబితే మేమయ్య పని కోసులదూరం పారిపోవాలి.

సారం : (ప్ర) అక్కా-అక్కా చినబాబుగారొస్తున్నారు.

మూ : (సంతోషంగా) వేమనరెడ్డిగారా! ...ఒరే సారంగం నువ్వెళ్ళి అమ్మెక్కడుందో చూచి ఎమ్మకపంపించు.

సారం : (వెళితాడు)

శం : (తత్తరపడి) మూర్ఖుడా! వేమున్న మొగకవిధికొంకుకొస్తున్నాడు.

సారం : (నవ్వుతూ) మీరెందుకంత కంగారుబడుతున్నారు.

శం : ఆ...అదేహీకాదు. ఊళ్ళోచేసే అల్లరిచాలక. మొగకవిధికూడా వేంచేస్తున్నాడా అని.

మూ : ఏ...ఆలయంలో అర్చచేసే అర్చకులే మొగకవిధికొస్తుంటే

రాజమట్టుం బంలోపు ని రసజ్ఞ తెరిగిన చిన బాబుగారు రావడంలో ఆశ్చర్యమేవుంది.

శం : (తెలవోయి) అయితే మీ ఇంటికే రావాలని వస్తున్నాడన్న మాట.

మా : (కోపంతో) మీ అభిప్రాయం.

శం : ఆ. అభిప్రాయమేం లేదు. అతడే వస్తున్నాడా లేక మీరాతన్ని ఆహ్వానించారా ...

మా : (కోపంతో) శంకరయ్యగారు అర్థంలేని అనుమానాలు అనర్థానికి దారితీస్తాయి.

శం : అంతకోపమెందుకు మామ్మకీ!

మా : కోపంగాకపోతే ఏమిటిసుని.

శం : సరే నేచ్చ. చూడు మామ్మకీ ఇన్నాళ్ళవచ్చే వచ్చాడుగాని ఇంకెప్పుడూ ...

మా : ఆ సంగతి నాకు తెలుసు. మీరు చెప్పేదేమిటి.

శం : (వీధివాకిలి కెళ్ళబోయి) చూడు మామ్మకీ! మనపెరట్లో పెరుగు తోటకూరేవన్నా వుందా!

మా : (చిరునవ్వుతో) ఏం వీధివాకిటి కెళ్ళడం. యిక్కడంలేదా!

శం : అహా. లేకకాదు. ఇంటిదగ్గరవాళ్ళ కూరేవన్నా తీసుకు రమ్మన్నాను.

మా : ఉండి తీసుకెళ్ళండి.

శం : (పోతూవుంటూ)

సారం : (ఎదురొచ్చి) భావయ్యగారూ ఏవండోయ్.

శం : ఓరి ఉండరా. వీధిగుమ్మానవచ్చేటప్పుడు పీదర అడిగావుగదా అని ముడుపుచెల్లిస్తే పోయేటప్పుడు దొడ్డిదారినిగూడా నీపడవేనా! (పోతాడు)

మా : ఒరేసారంగం మాట. (ఇద్దరూ లోనికెళతారు)

నర : (వేమయ్యను వెంటబెట్టుకొని) రండిబాబూ దయచేయండి

వేమనరెడ్డిగారు శంచేసేటప్పటికి వేయిదీపాలలో వెల్లివిరిసిన టుంది మాయిలు.

వేమ : దానికేంగాని మీాయమ్మాయేనా మాచ్చురి.

నర : అవునండి. ఉదయాన చినదొరగారినర్శనమబ్బిందట అప్పటినుండి దానిసంతోషానికి అంతులేకుండావుంది.

వేమ : అంత సంతోషపడుతుందా.

నర : సంతోషంగాదా బాబూ! సజనసందర్శనం స్వర్గతుల్యమన్నాను పెద్దలు. ప్రొద్దున్నుండి నిూస్మరణేనంట నమ్మండి. ఎప్పుడొస్తారో చినబాబుగారని ఎదురు చూసోంది.

వేమ : మరి నేరంగానే ఇంట్లోకివెళ్ళి దాక్కుందే.

నర . మొగోళ్ళనిచూస్తే దానికి తగనిసిగుబాబూ. మూధుకీ రాన్నా వేమనరెడ్డిగారు నీకోసమే మెరకవీధికొచ్చారు. కోరి రప్పించుకొని వాడు రాగానే సూలదూరాశమే.

మా : చినబాబుగారికి స్వాగతం. అన్నమాటతప్పకుండా దయచేశారే.

వేమ : రాకపోతే నీవూంకుంటావా.

మా : నేమూహకోనని వచ్చాన్నమాట. చినదొరగారికి నామాటంటే ఎంతగౌరవం.

వేమ : దానికేంగాని నాతో ఏదో ప్రశాంతంగా మాటాడాలన్నావు.

మా : అవునండీ! ప్రేమ మూ క్తులతో ప్రశాంతంగా మాటాడితేనే మనసుకు శాంతి. అమ్మాదొరగారికి వంటపర్శాటు చేయించు.

వేమ : వంటింటికి వెళతాగా!

మా : ఎలావెళతారు. మీరురావడం నాయిగమెనప్పుడు మీరు పోవడంగూడా నాయిగమేగా! పోనీండి. మాచేతివంట మీ కశ్యంతరమైతే మీకుప్రత్యేకించి...

వేమ : అభ్యంతరంగాదు. మావదిన నాకోసం ఎదురుచూస్తుంటుంది.

మా : వదినగారిమాటకు అడుగుదాటరన్నమాట.

వేమ: అవును ఆమె నన్ననుగ్రహించడాని కవతరించిన దేవతామూర్తి.

మా : అటువంటప్పుడు మీ యనుగ్రహంకోసం ఎదురుచూచే ఈదాసి మాట కాదంటారా! (చేయిఅడ్డంపెట్టి) ఏమైనా మిమ్మల్ని రాత్రికి వెళ్ళనీయను.

నర : అమ్మాయి అన్నివిధాల బ్రతిమాలుతూవుంటే ఎలా వెళతారు. ఉండండి నేను మాటచేయిస్తా (వెళుతుంది)

వేను : మీరెందుకిలా నన్ను బలవంతపెడుతున్నారో నాకర్థంకావడం లేదు.

మా : ఎలా అర్థమౌతుంది. సుకుమమనస్సు దోచుకొని దొంబూచులాడే దొరలకు నా మనోబాధ అర్థమౌతుందా!

చం॥ పిలచినదాన మీమధుర ప్రేమప్రవాహతరంగసంగతిన్
పులకితనౌచు నుంచు తలపోసెడిదాన కృపారసంబుతో
పలికినచాలునంచు మదిప్రార్థనజేసెడిదాన కాన న
న్నలతిగజూడ మీకుతగునా ఇటులోరతిరాజమోహనా!

వేను : మాధురీ! నీమాటకాదనలేకుండావున్నాను. కాని ... నీవు సానివిగదా!

మా : నేను సానివిగానండీ! కళాకారిణిని. కళారాధకులెప్పుడూ మీవంటి ఘనమైనప్రభువుల ఆదరణ కోరుకుంటూవుంటారు. ఏమంటారు.

వేను : మాధురీ! నీమాటలువింటూవుంటే నా మనస్సులో క్రొత్త కోరికలూరుతున్నాయి ... కాని ... ఇది మావదినకు తెలిస్తే...

మా : ఎలా తెలుస్తుంది. ఒకవేళ తెలిసేమాత్రం రాజకుటుంబం రసజ్ఞ తెరిగిందిగదా! (మైనచేయివేసి) భయపడకండీ! ఇంతకూ నే నదృష్టవంతురాలిని. ఇంతకాలానికి నాకోర్కె ఫలించింది— నామాటకాదంటూరా!

వేను : ఇక కాదనలేను మాధురీ! నీవు మాటాడుతూవుంటే నా మన స్సులో మల్లెమొగ్గలు విరజల్లినట్లుంది. దేవాలయంలో పలక రించినప్పుడే దేహమంతాపులకరించింది.

మా : అందుకేకాబోలు నన్నింతసేపూ ఇలా ఆడించి ఏడిపించారు.

వేమ : నిన్నాడించడానికేగదా మెరకవీధికొచ్చింది. అందుకే వుదయం నుండి నాహృదయం మీాయింటివైపు కదనుతొక్కింది. ఇక మాధురీ అధరమకరంద రసాస్వాధీనంకోగాని మామూలు సితికిరాదు.

మా : చాలెండి అందుకే పురుషుల్ని నమ్మగూడదంటారు. చరదం బుదచలచిత్తులు పురుషులెబో వారినమ్మబోలునె చెలియా అన్నారు పెద్దనాశ్యలు. ప్రేమించిన ఆడువాళ్ళను పిచ్చివాళ్ళను చేశారు.

వేమ : ప్రేమంటే పిచ్చేగదా మాధురీ!

మా : నచ్చినవారికి మనసిచ్చి కుచ్చుటబడడంగూడా పిచ్చేనన్నమాట. చినదొరవారు మహాదొంగవారయ్యారు.

వేమ : నేనే కుంచిరం దోచుకోలేదే!

మా : దోచుకోకేం. దోచిదాచుకున్నారుగూడా!

వేమ : దేనిని.

మా : మాధురీహృదయాన్ని.

వేమ : నా ప్రణయసామ్రాజ్యానికి పట్టభద్రవైన నీ హృదయం దోచుకోకపోతే ఎలా!

ఉ॥ చూచినవేళయెల్లనిగొ సుందరి నీహృదయాబుజంబు నే
దోచితినంచు నన్నిటులగూరెదవేల కళావిలాసినీ
పూచినజాజిలో మధువుపొందదెభృంగము అందుచేతనే
దోచితి నీహృదిన్ మదనుతాపులతో నవపూజసేయగాన్.

మా : మధువుకొరకువచ్చిన తుమ్మెద మంచి చెడ్డా అని విచారిస్తుందా ప్రభూ!

వేమ : విచారించడానికి వీలులేకుండా నీప్రణయరసాంబుధిలో ముంచితేల్చడానికే ప్రయత్నిస్తున్నాచుగా మాధురీ! నీ కళామయ సౌందర్యం ఎట్టిమనులనైనా ఇట్టె ఆకర్షిస్తుంది.

మా : ఆకర్షించేది మీ అనురాగాన్ని పొందడానికేగదా!

మేమ : అందంలో అందెవేసినదానవు నాయనురాగం సీమోదగాక ఇంకెవరిమోద ప్రసరిస్తుంది.

నూ : నేనంత అందంగా వున్నానా!

మేమ : (దగ్గరకు తీసుకొని) అందమెప్పుడూ అనుభవించేవారికి తెలుస్తుంది మాధురి.

మా : (చేతులు ముఖానికి కప్పుకొని) ఇంకా అంతవరకూ రాలేదుగా!

మేమ : రావాలనేగా నన్ను రప్పించింది.

మా : మిమ్మల్ని మెప్పిస్తేగదా రప్పించినందుకు ఫలితం.

మేమ : నామెప్పు నీవు నాకు కనిపించినప్పుడే పొందావు. చూడు మాధురీ! ఈ బంగారువస్తువులన్ని నీ దేహ శృంగారాన్ని బెంగతో చూస్తున్నాయి.

మా : ఎందుకో పాపం.

మేమ : నీ శరీరసౌందర్యాన్ని అధిగమించి ప్రకాశించలేక పోయామే అని.

మా : ఇన్ని బంగారునగలెందుకు. నీ వలినగారి నాగాభరణంలాటిది ఒక్కటుంటే చాలదూ.

మేమ : నాగాభరణం అంత బాగా వుంటుందా!

మా : ఉంటేమాత్రం నాకొస్తుందా!

మేమ : రాకేం జేస్తుంది. పూ వదిన్నడిగితే కాదంటుందా!

మా : ఎందుకులెండి. పూజనీయమైనవస్తువు పూజ్యాంగనదగ్గరుండాలి గాని నాబోటి సానికెందుకు.

మేమ : నీవు సానివిగాదు. నా సహవాసివి. అందుచేత, నాగాభరణాన్ని మా వదిన్నడిగితెస్తాను.

మా : (ఆత్రంతో) మీరడిగితే యిస్తుందా!

మేమ : ఎందుకివ్వదు. ఆమెకు నేనంటే ఎంతవాత్సల్యం.

మా : ఉలడవచ్చునుగాని వంశపారంపర్యాగావున్న నాగ హారాన్ని సానికిసుందా!

వేమ : మాధురీ!

ఉ॥ సానివిగాదు నీవు దొరసానివి గాన మదీయప్రేమ సౌ
ధానికి రాణివై తివి సదా అనురాగసుధాస్రవంతిలో
నేనిక తేలియాడుటకునై చనుదించితి అటిచోననున్
ప్రాణసమానగాదలచు పావనినాకిడు నాగహారమున్.

మా : ఆ...ఏదో మాటనుసకన్నానుగాని నాకెందుకండీ నాగాభరణం.

వేమ : నన్ను ప్రేమించినందు కరణం.

మా : ఏ అరణమక్కరలేదు. మీ హృదయాభరణమిస్తే చాలు. (అని వేమునను కగలించుకుంటుంది)

సారం : (ప్రవేశించి చూచి సిగ్గుతో వెనుకకుత్తి) అక్కా బావయ్య గారి స్నానానికి...

మా : (తొలిక్కిపడి) ఆ...స్నానంచేస్తారా!

వేమ : స్నానానికేంగాని పూజారి శంకరయ్య మెరకవీధికొస్తున్నాడటగా!

మా : (రిచ్చవడి) ఆ యేదో మందులివ్వడానికేగాని మెరకవీధి కాయన కేంపని.

వేమ : ఒకపూట ఇటువస్తే నేనుండగామాత్రం ఇక్కడికి రానీయకు. ఈ విషయం మా అన్నగారిదాకా పోతుంది.

మా : ఎందుకలా భయపడతారు చినదొరగారూ! ఆయన అసలిక్కడికి రాడు. ఒకపూటవస్తేమాత్రం మిమ్మల్ని కనపడనిస్తానా! మీ ప్రేమలోపమేవన్నా వుంటుందేమోగాని నాప్రేమమాత్రం అతిపవిత్రమైంది.

వేమ : నాప్రేమ ఎటువంటిదో నాగహారంతో తేలిపోతుందిగా!

మా : (నవ్వి) మొత్తంమీద మీరావిషయం మాత్రం మరచిపోనను పుంటాను. రండి స్నానంచేద్దురుగాని.

మేను : సదా నేనీరాత్రికి నెళ్ళకపోతే మా వదినగారు అనుమానపడతారు.

మా : ఈరాత్రికా. ఊహు _ వీల్లేదు.

ఉ॥ మోవినిమోవిచేర్చి నవమోహనరాగములాలపించి పూతీవనలెన్ పెనంగుచు రతీపతి దివ్యసుఖానుభూతులన్ సేవిరిసెజపై ప్రియతమంబుగగూర్చెద నేటిరేయి నీ-జీవితనేగెగ్గోయి ననుసీగతిపీడి నునోజ మోహనా.

(మంచంమీదనున్న వేమనను హృదయానికి హత్తుకొని తీసుకువెళుతుంది.)

తెర

7 వ రంగము

రాజవీధి.

(సారంగం వెళుతుండగా కరకటశాస్త్రి ఎదురుపడి)

కర : ఏమోయి సారంగం మీ గురువుగారు కనిపించలా!

సారం : ఎవరు మీ గురువుగారు!

కర : శంకరయ్యగారు.

సారం : నాకెందుకు కనిపిస్తారు.

కర : మీయింటికి రావడంలేదా!

సారం : మాయింటికెందుకొస్తారయ్యా కరకటయ్యా.

కర : ఆయనగారు ప్రతిరోజు ఆలయంనుండి మీయింటికివచ్చే అలవాటుందిగదా! ఇప్పుడు రావడంలేదా ...ని

సారం : ఇంకెందుకొస్తాడు. దేవాలయం బాగుచెయ్యాలని పదివేల వరహాలు బుచ్చుకున్నాడు. ఆ విషయం మాకు తెలిసి వడ్డాణం అడగానే పెడమొఖంపెట్టాడు. రెణ్నెలలనుండి మాయింటి ఛాయలకే రావడంలేదు. ఒకవేళ వచ్చినా రెడ్డిగారు రావద్దన్నారు.

కర : చచ్చినోళ్లూ పుచ్చినోళ్ళని శాపనార్థాలు ప్రారంభించావు. మాటలు కాస్త మర్యాదగారానీ! అయినా సానింట్లోపుడితే కొంత సభ్యసమాజానికి వచ్చేవి ఒకళ్ళింట్లోపుట్టి మరొకళ్ళింట్లో పెరిగినవాడికి మంచిమాటలెలా వస్తాయి.

సారం : ఏవయ్యా! సారంగంసంగతి నీకు సరిగా తెలీయదనుకుంటాను. తెల్సుకున్నానా! మీ బతుకులు బజారుకెక్కిస్తా.

కర : (శాంతించి) ఇదిగో సారంగం ఏదో మాటవరసకంటే ఎగిరిపడతావెందుకు. ఎవళ్ళోచేసినపనికి మనకెందుకీ రభస. చూడూ మేమూ కడిగారు మీయింటికి వేంచేస్తున్నాడన్నావుగదా! ఏవన్నా బాగా ముట్టజెబుతున్నారా!

సారం : ఎందుకు ముట్టజెప్పడమూ! మొన్న ఏవిటో కనకాభిషేకవట. అదిగూడా చేయించాము.

కర : (ఆశ్చర్యంగా) కనకాభిషేకమే.

సారం : అదేం పెద్దగొప్పేంటి కావాలని పట్టుబడితే నాగాభరణమే తెచ్చియిస్తామన్నారు.

కర : (ఇచ్చువడి) నాగాభరణమూ!

సారం : ఏవంత గాబరాపడుతున్నావు.

కర : నాగాభరణం రావాలంటే మాటలా.

సారం : ఏం... ...!

కర : నన్నమాంబగా రివ్వాదమూ!

సారం : ఎందుకివ్వాదమూ. నీమయ్యగారు పట్టుబడితే ఏవైనా యిస్తుంది.

కర : అయితే నాగాభరణం ఎప్పుడిస్తామన్నారు.

సారం : ఎప్పుడోనా! ఈ సాయంకాలమే (అదిరిపడి) అయ్యో! ఖడ్డేవిటి నాజిమ్మడ నీకుచెప్పిసచ్చాను. ఏవయ్యా ఈమాటెవరికి చెప్పబోకయ్యా కొంపమునుగుతుంది.

కర : ఆ నేనెవరికి చెబుతాను.

సారం : చెప్పవని నాకు తెలుసుగా! వస్తా. (వెళతాడు)

అభి : (వెనుకనుండివచ్చి) ఏవంటే! కరకటిశాస్త్రిగారూ! సారంగ మేవిటో అంటున్నాడు.

కర : ఏవేనా అంటాడు వాడికేం. శేషనగిరెడ్డిగారు మూఫురియింటికి వస్తున్నాడట. ఇకనాడికి పట్టపగ్గాలుంటాయా!

అభి : ఏవంటాడు.

కర : రెడ్డిగారు వాళ్ళక్క ఏవడిగితే అదల్లా తెచ్చిస్తున్నాడట. మొన్న కనకాభిషేకంగూడా చేయించాడట.

అభి : ఎందుకుచేయించడ్డూ! వేశ్యయింట కాలుబెట్టినవాడు విటేశ్వరుడౌతాడు. వేమయ్య విద్వాన్ని ప్రేమించే విజ్ఞానమూ వినుకున్నానుగాని సానివాడలో ప్రవేసించి వంశాన్నే కళంకం చేస్తాడనుకోలేదు. ఇదంతా ఈశ్వరలీల.

కర : ఈశ్వరనింద ఊరికేపోతుందా! అభిరామయ్యా! పరమేశ్వరుణ్ణి బాధుకొని పాషాణమన్నపాపం ఏదో ఒకరూపంలో కట్టికుడవక విడిచిపెడుతుందా!

అభి : సానిసావాసం సర్వనాశనకారణమని ఎన్నివిధాలచెప్పినా నా మాట వినిపించుకోలేదు. ఒక్కరోజు నన్ను చూడకపోతే వుండలేని వేమయ్య మాయింటిఛాయలకే రావడంలేదు. మాయింటికిరాకపోతే మానె. కన్నతల్లిలాగా లాలించి పెంచిన నన్ను మాంబగారినైనా చూస్తున్నాడా!

కర : అయితే ఇంటికూడా పోవడం లేదన్నమాట.

అభి : ఎందుకు వెళ్ళడూ! డబ్బుకావాల్సినవచ్చినప్పుల్లా వెళతాడు. అన శేషనగిరెడ్డిగారు వేమయ్య కనపడితే వికుచుకుపడుతున్నారు. ఇక జ్యోతి సంతాపానికంతులేదు. పినతండ్రి కనుపించిన్నాడు పండువెన్నెల. కనుపించనినాడు అన్నంగూడా తినదు. (ఈ బెంగతో రెండురోజులనుండి జ్వరంగూడా తగులుతూవుంది.)

కర : అభిరామయ్యా! మీరందరూ కలిసి వేమయ్యను పాడుచేశారయ్యా.

(x రెండురోజుల నుండి జ్వరమిచ్చుకూడా కనపడుతూవుంది

అభి : పాడుచెయ్యడానికి బాగుచెయ్యడానికి మనచేతిలో ఏవుంది శాస్త్రిగారు. ఇదంతా ఈశ్వరలీల.

కర : ఏవిలీలో గోల. ఇవ్వాళ రాత్రికి నాగాభరణంగూడా మాధురి యింటికి చేరబోతోంది.

అభి : (ఆశ్చర్యంగా) నాగాభరణమా!

కర : ఏం అదైతేమాత్రం ఘనమా!

అభి : అవును. ఏనైనా యిసాడు.

కర : ఇసాడని చూస్తూవూరుకుంటే బాగుంటుందా!

అభి : ఈ విషయ మెవరుచెప్పారు?

కర : సారంగవే చెప్పాడు. సాయంత్రమే తెస్తాడట.

అభి : ఇక దొంగతనాలుగూడా ప్రారంభిస్తాడు కాబోలు. శాస్త్రిగారూ ఎప్పుడేం జరుగుతుందో సారంగాన్ని మంచిచేసుకొని విషయాలు సేకరిస్తూవుండండి. రాజకుటుంబగౌరవం నిల్పడం ప్రజలందరి కర్తవ్యం.

కర : ఇప్పటికి శంకరయ్యపని సమాప్తంజేశారు. ఇక వేమయ్య దొరి కాదు విళ్ళను.

అభి : దీనికాశ్చర్యపడతారేం శాస్త్రిగారు.

ఉ॥ లోకులపొట్టగొట్టి యిహలోకసుఖంబులకోసమేవిదో
సాకులుజుట్టి వంచనతో సజ్జనులన్ శ్రమపెట్టి నిత్యమున్
ప్రాకటధర్మదూషులకు పాపులకే ధనగౌరవంబు లీ
లోకములోనమెండు ఇకలోకపుపోక డెరుంగశక్యమే.

(ఇద్దరు నిష్క్రమిస్తారు)

తెర

8 వ రంగము

ఉద్యానవనం.

వేసున .. మాధురి _ పాట

వేము : గాలికితూగే కొమ్మలు కొమ్మనకోయిలమ్మలు
పూలిమింతో ననురమ్మనిపిలిచి మాపుపలకవడేలనో
మాపుపలకవడేలనో.

మా : సొగసుగులాబీపూవులు పూవులకమ్మనితావులూ
మాలిమింతో ననుకమ్మఁపిలచీ మాపుపలుకవడేలనో
మాపుపలుకవడేలనో.

వేము : చిరుమావిగున్ననిలచి_చిలుకపలుకులొలికించెనే
మా : దారికాచిగోరువంక _ రా రమ్మనికోరెనే రారమ్మనికోరెనే.
వేము : గాలికితూగే _ కొమ్మలు.
మా : సరసపలెలమాటునుండి చిరుగాలులు వీచెనే.
వేము : ప్రేమసరాగాలనాడా ప్రణయినివరిజేరెనే ప్రణయినివరిజేరెనే.
మా : సొగసుగులాబీ
వేము : మనసు మనసు కలిసిననాడే
మా : మమతలెల్లతీరునే
వేము : నిశితావుల్లలో
మా : విభావరిలో
వేము. మా : విలాసముగా విహరింతము లే విలాసముగా
విహరింతము లే. ॥గాలి॥
వేము : మాధురీ! ఆవంక?
మా : ఏవంకా!
వేము : (చూపుతూ) ఆవంక గువ్వలజంట నవ్వుకుంటూ నీవంక
చూస్తున్నాయి చూశావా!
మా : అవును. మాధురి చిరదొరగారిప్రేమ సంపాదించిందని.

నేమ : ఎందుకు సంపాదించిందో అటుచూడు.

చం॥ కలువలరేడు నీసొగసుగాంచియు విన్నదసంబునోస తా
మెలకువగల్గి మింటిచిరుమేసుమమాటున పొంచిచూచెనే
లలితకసాలపల్లవములన్ భుజగుంపుచు కీరసంతతుల్
పలుకులుమాన్చె నిన్నుగని ప్రాణసఖీ భువనైకమోహినీ.

మా : (నవ్వుతుంది)

నేమ : మాఘురీ! ఇన్నాళ్ళ నీ నవ్వులో నవనవసంతం వెల్లివిరుస్తూవుంది.

మా : నవ్వించేప్రభువులుంటగా నా నవ్వుకేం కొరత. సరిగాని మీ యన్నగా దేవంటున్నారో!

నేమ : నాకు పెళ్ళిచేస్తేగాని నీప్రేమపిచ్చి వదలవటి.

మా : పిల్లలెక్కడో!

నేమ : ఇక్కడే!

మా : (అనుమానంగా) ఎవరూ!

నేమ : (నవ్వుతూ) నీవే!

మా : చాల్లే ఊరుకోండి.

నేమ : మాఘురీ! నీవుంటగా నాకింకా పెళ్ళేందుకు.

మా : పెళ్ళిచేసుకుంటేగాని పెద్దలొప్పుకోరుగా!

నేమ : ఒప్పుకోకేంజేస్తారు. ఇష్టంలేనిపిల్లను తెచ్చి నా మెడకంటగడ తారా!

మా : ఇష్టమున్నా లేకపోయినా పెద్దలు నిర్ణయించిన పిల్లను పెళ్ళి చేసుకోవాలిగా!

నేమ : అనెక్కడుందీ. ప్రేమంటే ఏమిటో యెరుగని పెదలు నిర్ణయించినపిల్లను పెళ్ళిచేసుకొని జీవితం చీకటిజేసుకోవడంకన్న మాఘురీ ప్రణయసాంబుధిలో తేలియాడడం మంచిదిగదా!

మా : కాదని ఎవ్వరంటారు. కాని మీ వదినగారు బాధపడతారేమో?

నేమ : ఆమెబాదెంతసేపు. ఆ తల్లికి నేను కనిపించనంతవరకే. ప్రతి

రోజూ కనిపిస్తూవుంటే ఆ మాత్రమూర్తి నన్నేమీ అనదు. కాని, జ్యోతిమాత్రం నాకోసం బెంగపెట్టుకుంటుంది.

మా : పాపం. పోసి ఇవ్వాళకక్కడే ఉండకపోయావా!

వేమ : మాధురీ! నిన్ను చూడకుండా నిముసమైనా ఉండలేను. నీయను రాగం అందర్నీ మరిపిస్తూవుంది.

మా : మరి ఆ అనురాగానికి...

వేమ : (జేబులోనుండి చిన్నపెట్టితీసి) ఇదిగో నాగహారం.

మా : (ఆశ్చర్యంతో) నాగహారం తెచ్చారా! (చూచి) బాగావుందండి. సరే ఇది మీ వదినగారికి తెలియకుండా తెచ్చారా!

వేమ : అటువంటి తెలివితక్కువపని మనమెప్పుడూ చెయ్యమే. మాధురికి నాగహారం కావాలన్నాను అంతే. మా వదిన ఇచ్చి ఊరుకుంది. చెప్పదలచుకున్నదానిని సూటిగాచెప్పడం చేయదలచుకున్నది ధాటిగాచెయ్యడం. ఇది మా సిద్ధాంతం.

మా : మీ వదినగారికి మీరంటే ఎంతవాత్సల్యమో దీనినిబట్టి తెలుస్తూవుంది.

వేమ : మరేవనుకున్నావ్. ఆ యింట్లో ఈ వేమయ్యామాలకు తిరుగులేదనుకో!

మా : ఇంతప్రేమగల ప్రభువులు మాయింటికి రావడంవల్ల మెరకవీధి సానులంతా ఉడిగికిపోతున్నారు.

వేమ : ఉపకుభోక్తృతనం ఆడవాళ్ళకు పుట్టుకతోనే వచ్చింది. ఎవళ్ళ డిగితేనేం నా ప్రాపునాపడం వాళ్ళకు సాధ్యమౌతుందా!

మా : ఎవరికుసాధ్యంగాదు. ఏ అభిరామయ్యో మిమ్మల్నాపడానికి ప్రయత్నిస్తే! అభిరామయ్య మీ ప్రాణస్నేహితుడటగా!

వేమ : అయితేమాత్రం నా ఆనందాన్నాటంకపరిస్తే సహిస్తానా! మాధురీ! ప్రతిమనిషి జీవితంలో ఏదోఒక ఆనందాన్ననుభవించడానికే ప్రయత్నిస్తాడు. దాన్ని మానుకోమనడానికెవ్వరికి అధి

కారంలేకు. నేను జీవింతలో ఎవ్వరికి భయపడను. ఒక్క మా వదినగారిమాటను మాత్రం కాదనలేను.

మా : ఏమోనండీ! మీ అయన్నగారు చండప్రచండులు.

వేమ : కావచ్చు. నేను నీయండనున్నానుగా! ఒకవేళ ఆయన మన విషయంలో జోక్యం కలగజేసుకున్నా ఆపడానికి మా వదినుగదిగా! మాధురీ! ఇక ఆ భయం మరచిపో. మన చిలిపి గొడవలు విందామని చిలుకలన్ని మాటువుణిగినై. కమ్మని మన పాట విందామని కొమ్మమీద కోయిలజంట చూస్తూవుంది ఏవంటా!

మా : (సిగ్గుతో) ఏవనమంటావు.

వేమ : శృంగారాంగంగాతరంగిణివలే పొంగుతూ నాట్యమాడాలంటాను.

మా : ఓ...అదాండి. కానివ్వండి మీపాట నాది ఆట.

వేమ : పాట_కానడ_ఆది

రాగదే ప్రియతమా _ అను

రాగడోలికల హాయిగవ్యూగగ ॥రాగ

విరులతావి చిరుగాలివీవనలో

మైమరపించెనే మనహృదయాలు

అడుగులుతడబడ_నడుమలాడగ

నడయాడుచు నాచరికి వడివడిగ ॥రాగ

హృదయవీణమ్రోయించిన జాణవు

మృదులమధురమోహిని నాదానవు

కానడరాగసుధాస్రవంతిలో

మేనులుపులకింపగ విహరింతము. ॥రాగ

వేమ : మాధురీ! ఇవ్వాళ నీ నాట్యం నటరాజునే ధిక్కరిస్తూవుంది_ా! ఆ పొదరింట్లో విశ్రాంతి తీసుకుంటువుగాని.

(వెళ్ళిపోతారు)

సారం : (ప్రవేశించి పచార్లుచేస్తుంటాడు)

అభి : (ప్ర) ఏమోయి సారంగం ఇక్కడున్నావు.
సారం: ఓ...! అభిరామయ్యగారా! ఏంరా త్రిపూట ఇలా వచ్చారు.
అభి : నీతోనే పనుండి వచ్చానోయ్.
సారం : (సిగ్గుతో) రాత్రిపూట నాతో ఏంపనండీ మీకు.
అభి : ఎందుకంటే సిగ్గుపడతావ్. మీనాన్నకి నాను చేటలు చెయ్యాలని.
సారం : ఊ చెయ్యాలంటే రాత్రిపూట చేదామని వచ్చారా!
అభి : రాత్రిపూట చేసే కేమిటోయ్ నీమొహం.
సారం : ఏమో! ఏంజేసుకుంటారో నాకేం తెలుసు.
అభి : ఆమె నటిపెట్టుకొన్న పానకాలయ్యకు తెలియకుండా ఆ నగ చెయ్యాలంది. ఆయనున్నాడేమో కాస్త చూసొస్తా!
సారం : అమ్మో! మా అక్కా బావ చాటుగోవున్నాను. నేమెళ్తే...
అభి : ఏమీ అనదు. మీ బావయ్యగారికి నాకూ బాగా స్నేహం= నీకు తెలుసా!
సారం : ఓ...అయినా నే వెళ్ళనుగా!
అభి : ఊరికేగాదు లేవోయ్ నీ ముడుపు నీకు చెల్లించుకుంటాలే.
(వరహాయిస్తాడు)
సారం : నడే. మీరెంతబతిమాలినప్పుడు నేకాదంటే ఎలా. మీరు ఇక్కడే వుండండి. మా అక్కా బావవస్తే పక్కకు తప్పుకోమని. అయినా కేళీవిలాసంగా వున్నాను. ఇప్పుడప్పుడే రాను. నన్ను కేకేసేపాత్రం మీరనిమీద పంపించామని చెప్పండి.
అభి : అలాగేకాని సారంగం! బక్కమాట. ఈపూట నాగాభరణం తెచ్చారా! మీ బావయ్యగారు.
సార : అడగనిటండి. అన్నీ నన్నడుగుతారు.
అభి : చెప్పలేదోయి. నే నెవరికి చెప్పనులే.
సారం : నాకేం తెలుసు.
అభి : నీకు తెలియకపోతే ఇంకా ఏవుంది. మాధురి మంచిచెడ్డలన్నీ మనవాడివి నీవేగా. బ్రొద్దున ఇవ్వాళ తెస్తానని చెప్పడం.

తెచ్చాడో లేదో అని. ఇదేవిటి ఈ గుడ్డలన్నీ ఇలా వున్నాయి. ఇదిగో ఈ డబ్బు పెట్టి మంచివి గొనుక్కో (ఇస్తాడు)

సారం : (తీసుకుని) అభిరామయ్యగారూ! మీరెంతనుంచివారండీ! ఇన్నాళ్ళనుండి మా ప్రక్కింటోవున్నా మాటవరసకన్నా మంచిగుడ్డ లేసుకోమనలేదు.

అభి : ఎందుకంటుంది. నీచేత సేవజేయించుకోవడంతప్ప నిన్ను సవ్యంగాచూడడం మీ అక్కకేం తెలుసు. సరిగాని ఈపూట నాగహారం తెచ్చారా!

సారం : ఇందాకే తెచ్చారు.

అభి : (ఉద్వేగంతో) తెచ్చాడూ!

సారం : అయ్యో! అభిరామయ్యగారూ అలాఅయిపోయారేవిటి నేను మీతో చెప్పి సచ్చానేవండి. నాజిమ్మడ.

అభి : చెబితే ఏంలే. నే నెవ్వరితో చెప్పనుగా. ఆ గొడవ మనకెందు గ్గాని పానకాలయున్నాడేమో చూసిరా.

సారం : (వెళతాడు)

మా : (లోపల వస్తూనే వేమన పటిచెరగుపట్టుకుంటే విడిపించు కొంటూ ఒకప్రక్కనుండి స్టేజీవైపుకు చూడకుండా) ఒరే సారంగం ఈ పెట్టెతీసుకొనివెళ్ళి అమ్మకివ్వు.

అభి : (సారంగంలాగావెళ్ళి పెట్టి తీసుకుంటాడు)

మా : (లోనుండే) ఒరే పెట్టి అమ్మకిచ్చి బావయ్యగారికి మేస్నీళ్ళు సిద్ధంచెయ్యి.

అభి : (పెట్టిపట్టుకొని పారిపోతాడు)

తెర

9 వ రంగము

అంతఃపురం.

(జ్యోతి మంచంమీదపండుకొని వుంటుంది. నరసమాంబ మందు గ్లాసులో పోస్తువుంటుంది. తెర)

జ్యో : అమ్మా! చిన్నాన్న రాలా!

నర్స : వస్తాడమ్మా. నువ్వు మందుతాగు.

జ్యో : ఊహు. చిన్నాన్నవస్తేనే నేమందుతాగుతా.

నర్స : వస్తాడమ్మా! తప్పకుండా వస్తాడు. నీకు బొమ్మలుగూడా తెస్తాడు.

జ్యో : నాకు బొమ్మలక్కర్లా. చిన్నాన్నకావాలి. రాత్రినంగా బస్తా నని చెప్పెళ్ళి ఇంతవరకూరాలా. చిన్నాన్నకనిపిస్తేనే నేమందు తాగుతా.

నర్స : జ్యోతీ! ఏవిటమ్మా ఈ మారాం! మాతల్లిగదూ. మందు తాక్కపోతే జ్వరం తగ్గుతుందా!

జ్యో : తగ్గకపోతే నాకేం.

నర్స : అలా అంటే ఎలా. మీ నాన్నగారు కోప్పడతారు.

జ్యో : నేనూ కోప్పడతా.

నర్స : తప్పమ్మా అలా అనగూడదు. అగగో మీనాన్నగారొస్తున్నారు. (అని మందిచ్చి పంపుకోవెడుతుంది.)

అన : (ప్రవేసించి పిల మంచంమీదకూర్చుంటూ) ఎలావుంది పిల్లకు.

నర్స : ఏవీ తగ్గలేదండీ!

అన : శంకరయ్యగారు మందిచ్చివెళ్ళారా!

నర్స : ఆ...

అన : వీరింకా ఇంటికి దయచెయ్యలేదుగా!

నర్స : ఎవరూ!

అన : ఇంకెవ్వరు. మీ మరదిగారు.

నర్స : రాలేదు.

అన : ఎందుకొస్తాడు వంశంలో చెడబుట్టాడు. చిన్నప్పుడే చచ్చిపోతే మచ్చలేకుండాపోయేది.

నర్స : అదేవిటండీ. ఆమాట్టంటారు!

అన : ఇంకేమనమంటావ్. ఊరంతా ఉడికిపోతోంది. ఇదివ్వరకుచేసిన అలరిచాలక సానివాడకెగబడాడు.

నర్స : (నిస్పృహతో) ఏంచేదాం. ఇదంతా మనకర్మ.

అన : కర్మట కర్మ. ఈ కర్మకు కర్తలెవరు. అప్పుడు మెదలకుండా వూరుకున్నావ్. ఇప్పుడు విచారిస్తున్నావ్.

నర్స : మీరలా కోప్పడితే నేనేం చెప్పలేను.

అన : చెప్పి చెప్పి ఈ ముప్పుతెచ్చావ్. ఇప్పుడింకేంచెబుతావ్. నీవే గనక అడ్డుచెప్పకుండావుంటే ఎప్పుడో వీనిసంగతి తేల్చుకొనేవాణ్ణి.

నర్స : ఏవండి! వేమయ్య మీతమ్ముడనేసంగతిగూడా మరచిపోతున్నారు.

అన : నాకు తమ్ముడే అయితే నాకు తెలియకుండా ఖజానానుండి సొమ్ములుతీసుకెళ్ళి సానికి కనకాభిషేకం చేస్తాడా! స్వచ్ఛమైన వంశం ఈ దుర్మార్గునివల్ల మచ్చబడిపోయింది. ఇక ఒకపట్టు బడితేగాని ప్రయోజనంలేదు.

నర్స : అన్నచేత తమ్ముణ్ణారడిబెట్టించిందని లోకమంతా నన్నాడిపోసుకోడానికా మీ కీయాగ్రహం. ఆయనకే మంచిబుద్ధిసుంది. నామాటవిని మీరూరుకోండి.

అన : నీమాటవినే ఇంతవరకూరుకున్నాను. వీనికి మంచిబుద్ధిజన్మలో రాదు. సాయంత్రం భటుల్ని పంపించి ఆ సానిని రాజాస్థానానికీడిస్తేగాని వీనిసంగతేమిటో తెలియదు.

నర్స : (అదరిపడి) మీరాపనిచేయకండి. వేమయ్య పదిమందిలో పలుచనై పోతాడు.

అన : సాటివారిలో నాకెంత నగుబాటుగావుంటో నీకేం తెలుసు. అసవేనకారెడ్డి తమ్ముడు అన్నివిధాలా భ్రష్టుడయ్యాడంటే విని వూరుకోమంటావా!

నర్స : అధికారం చేతిలోవుందిగదా అని- అన్యాయంగా ఆమెను బయటకీడ్వడం ధర్మంగామ. పేపయ్య మంచివాడైతే వాళ్ళేం చేస్తారు.

అన : అయితే రాజదండన ఏనికే విధిస్తాను.

నర్స : వేమయ్యనైతే దండించగలంగాని ఆయనలోవుండే మోహాన్ని దండించగలరా!

అన : ఈ మొండిసిద్ధాంతాలతోనే మూగవాణ్ణయ్యాను.

నర్స : హింసతో హింసనెప్పుడూ జయించలేం. మంచితనంతోనే మార్గానికి తీసుకురావాలిగాని దండించి దారికితీసుకురాగలమా!

అన : తీసుకురాలేకపోతే పోతాడు. పోనీ!

ఉ॥ ఆర్జుమార్గవ ర్తనము నంఘమ తానుగ్రహింపనేర్చునే
ధార్మిణి సానిసొంపు అతిదారుణమా నరకాగ్నియంచు నీ
క్రూరుడు గాననేరడు అకుంఠితగౌరవనాశ మింతకున్
కారణమౌ దేవి కనుగాననివాని వినింద్యకర్మకున్.

నర్స : ఎవరుచేసిం దేమిలేదు. పరిస్థితులలాచేశాయి. అన్నదమ్ముల మధ్య విభేదాలు అన్నివిధాల అనర్థదాయకాలు. ఏదోవిధంగా వేమయ్య మనస్సు మార్చాలిగాని మన సంసారాన్ని మనమే అల్లరిచేసుకుంటే ఎలా!

అన : వానినిమార్చడం మనతరంగాదుగదా! బ్రహ్మతరంగూడాగాదు. ఇక వూరుకుంటే లాభంలేదు.

నర్స : ఏవండీ! మీరే యింతమంకుపట్టుబడితే వేమయ్యకు ఇంకేవిటి దారి. కన్నతండ్రిని చిన్ననాడే పోగొట్టుకున్నాడు. కన్నబిడ్డ బాగోగులు కళ్ళారా చూచుకోడానికైనా నోచుకోకపోయిందిమా అత్తగారు. పసివాణ్ణి నాచేతుల్లోబెట్టి కన్నుమూసింది.

అప్పటినుండి కంటికిరెప్పలాగా వేమయ్యను కాపాడాను. వేమయ్య మంచివాడు కావాలి మించిన పేరుప్రతిష్ఠలు సంపాదించాలని అనేక నేల్పులకు మొక్కుకున్నాను. ఏవేలుపు నా మొరాలకించలేదు. వేమయ్యను ఒకింటివాణ్ణిచేసి, అచ్చటా ముచ్చటాచూచి ఆనందపడదామనుకున్నాను. అదిలేకుండా చేస్తారా! నా కడుపునబుట్టిన జ్యోతితో సమానంగా వేమయ్యను పెంచాను. వేమయ్య ఏసూత్రం బాధపడ్డా నా హృదయం ప్రక్కలై పోతుంది. నా ప్రార్థన మన్నించండి.

అన : మానవత్వంలేని పశువు ఆమాత్రం ఆలోచించాడా! దేవీ! ఇంత వరకూ నీవు చెబితే విన్నాను. ఇక వినను. ఈ ఇంట్లో ఇక వేమయ్య ఉండడానికి వీల్లేదు. అటో ఇటో ఈనాటితో తేలి పోవాలిసిందే.

నన్న : స్వామీ! ఇంత బ్రతిమాలుతున్నా మీ హృదయం కరుగదా లేదా! తండ్రితరువాత తండ్రంతవారు ఈ ఒక్కతప్పునూ మన్నించ లేరా! తమ్ముని బ్రతుకు తలక్రిందులుచేసి, పరలోకంలోవున్న అ తమామల ఆత్మకు శాంతిలేకుండా చేస్తారా! ఇప్పుడు వేమయ్య మంచివాడుగాదన్న ఈ ప్రజలే వేమయ్యను మీరు వెళ్ళగొట్టినప్పుడు ఎన్నివిధాల ఆడిపోసుకుంటారో ఆలోచించండి. మీ పాదాలుబట్టుకుంటాను. ఈ ఒక్క-పర్యాయం చూడండి. (పాదాలమీదబడి కన్నీరుబెడుతుంది.)

అన : (కన్నీరుతెచ్చుకొని) దేవీ, నీయిష్టం వేమయ్యంటే నాకు మాత్రం ప్రేమలేదా! పరిస్థితుల ప్రాబల్యం మానవుణ్ణి దానవునిగా మారుస్తుంది.

జ్యో : అమ్మా!

నన్న : ఏవమ్మా.

జ్యో : చిన్నాన్నెప్పుడొస్తాడు.

అన : (కోపంతో) చిన్నాన్నా చిన్నాన్నా అని కలవరించే ఆ చిట్టి

తల్లినైనా చూస్తున్నాడా! వానిపైన నీవుచూపిన మమత్వ మంతా మట్టిపాలైపోయింది. (వెళతాడు)

నన్న : (కన్నీళ్ళుతుడుచుకొని) మంమతా, మ్మా. నువ్వు మందు తాగతేగాని చిన్నాన్నరాడు.

జ్యో : అయితే తాగుతా. (త్రాగపడుకుంటుంది)

అభి : (పెట్టి చంకనబెట్టుకొని ప్ర) అమ్మా జ్యోతమ్మకెలావుంది.

నన్న : అలాగే వుందభిరాం!

అభి : పెదబాబుగారింట్లో వున్నారా!

నన్న : ఇప్పుడే బయటికి వెళ్ళాము ఏవిటి విశేషాలు.

అభి : ఏమివిశేషాలమ్మా! వేమయ్య రోజుకొకతీరుగా మారిపో తున్నాడు.

నన్న : మానీ ఏంచేడాం.

అభి : అని వూరుకుంటే ఎలాగమ్మా. ఊళ్ళో ఎంతఅలజడిగావుంది.. సానిసంసర్గంతో వేమయ్య వివేకశూన్యుడైనాడు. సానికి కనకాభిషేకమా!

నన్న : ఆవిషయమిప్పుడే తెలిసిందభిరాం.

అభి : తెలిసిగూడా వూరుకున్నారా!

నన్న : ఊరుకోక ఆరడిబెట్టుకుంటామా! వేమయ్యను దారికి తీసుకు రావాలని విశ్వప్రయత్నం జేస్తున్నాను.

అభి : అన్నగారిమాట వినకపోయినా అతిగారాబంగా పెంచిన మీ మాటన్నా వింటారనుకున్నాను.

నన్న : అభిరాం...బాధపడి ప్రయోజనంలేదు. దేనికైనా సమయం రావాలి.

అభి : సమయంకోసం మీరుచూస్తే ఆయనచేసే అత్యాచారాలకు అంతులేకుండావుంది. ఆ పణ్యాంగనకోసం దొంగతనాలు ప్రారంభించాడు.

నన్న : (అదరిపడి) దొంగతనమా!

అభి : అవునమ్మా రాజకుటుంబానికి పూజనీయమైన నాగహారాన్ని మీకు తెలియకుండా సానికిచ్చాడు. నేనేకోవిధంగా దాన్ని సాధించుకొచ్చాను. (అని పెట్టితీసాడు)

నన్న : అభిరాం! ఎంతపని చేశావు. వేమయ్య సానికిచ్చిన నాగహారాన్ని నీవు దొంగలించి పైగా వేమయ్యకు దొంగతనాన్నంటగడుతున్నావా!

అభి : (నివ్వెరపోయి) అమ్మా అ దేవిటలా అంటారు. అంతఃపురంలో వుండవలసిన ఆభరణం ఆ పడపుగత్తెయింట్లో వుండడమూ దీనిని వేమయ్య దొంగిలించలేదా.

నన్న : లేదు. నేనేయిచ్చాను.

అభి : (ఆశ్చర్యంగా) మీరా!

నన్న : అవును వేమయ్య ఆనందంకోసం ఆ నగ యిచ్చాను. అది ఆలోచించకుండా ఆ ఆభరణాన్ని నీవు మోసంచేసి తెచ్చావన్న. వేమయ్యెంత బాధపడుతున్నాడో. ఈమాత్రం తెలుసుకోలేక పోయావేమభిరాం వేమయ్య దొంగతనంచేశాడా నాయనా!

అభి : అమ్మా మీరేంచెపుతున్నారో అర్థంకావడంలేదు.

నన్న : వేమయ్యను మనకనుగుణంగా మార్చాలంటే వేమయ్యలోకి మనంమారాలి. అప్పుడుగాని మారానికిరాడు.

అభి : అయితే సానికి కనకాభిషేకంగుడా మీ అనుమతిప్రకారమే జరిగిందన్నమాట.

నన్న : ఆ విషయంమాత్రం నాకు తెలియదభిరాం. వచ్చింతర్వాత వేమయ్యనే కనుక్కుందాం.

అభి : అమ్మా మీరు వేమయ్యపాలిట దేవతామూర్తులమ్మా. మిమ్మల్నర్థంచేసుకోవడం మాకు సాధ్యంగాదు. ఇదంతా ఈశ్వరలీల. ఈ విషయంమాత్రం వేమయ్యగారికి చెప్పకండి.

నన్న : అలాగేకాని వేమయ్యచేసేపనులకెప్పుడూ ఎదురుచెప్పకభిరాం.

అభి : స్నేహితుడు చెడిపోతుంటే చూడలేమమ్మా.

నర్స : చూడక చేసే దేముంది. ప్రపంచంలో ప్రతివ్యక్తీ ఏదో ఒకతప్పు చేస్తాడు. దాన్నికప్పిపెట్టడం మంచిదని నేనన్నుకాని సమయాన్ని బట్టి సగుబాటుచేసుకోవాలి. పాపం స్నేహితునికోసం నీవెంత శ్రమపడుతున్నావ్. నీరుణం ఎన్నాళ్ళకు తీర్చుకుంటావేమయ్యా.

అభి : దీంట్లో ఆయన నాకు రుణపడిం దేముందమ్మా. నావిధి నేను నెరవేర్చుకుంటున్నాను. ఇరుగో చిన బాబుగారొస్తున్నారు. ఇక నేనొస్తానమ్మా.

వేమ : (ప్ర) ఏవభిరాం ఇలా వచ్చావు.

అభి : జ్యోతమ్మకు జ్వరంతగుల్తుంటే చూచిపోదామని వచ్చాను బాబూ.

వేమ : పనులెలావున్నాయ్.

అభి : (వ్యంగ్యంగా) ఏపీ బాగుండలా!

వేమ : (నవ్వుతూ) నీవు బాగున్నావుగదా!

అభి : నాబాగోగులో ఓకేంపని బాబూ. ఇంతకాలంనుండి స్నేహంగాడున్నాంగదా ఈమధ్య ఒకసారైనా కనిపించాలా!

వేమ : తీరికలేనభిరాం.

అభి : అవునులెండి. కోరికలెక్కువైతే తీరికెక్కడుంటుంది.

నర్స : అభిరాం నీవెళ్ళిరా నాయనా!

వేమ : అదేవిటూదినా! అభిరామయ్య వెళ్ళమంటావ్!

అభి : వెళ్ళక నేనిక్కడచేసేదేవుంది బాబూ. వస్తా. (నిష్క్ర)

నర్స : వేమయ్యా రాత్రి భోజనాసికిరాతేడే!

వేమ : (మాట్లాడడు)

నర్స : (కోపంతో) మాటాడవేం. సానిపొందే స్వర్గమనుకొని వంచాని కపక్కోరి తెస్తున్నావు.

వేమ : (నిస్పృహతో) నేనేంచేసేది ఏదినా.

నర్స : ఇంకేంచేస్తావు నాయనా. మంచివంశంలోపుట్టి మానమర్యా

దలు విడిచిపెట్టావ్. నీవు పెరిగిపెద్దవాడవై వంశాన్ని ఉద్ధరిస్తావని ఎన్నోకలలుగన్నాను. నా కలలన్ని గారడీచేశావు. నీ సంపర్కం ఎంత హానికరమైందో నీవు గమనించడంలేదు. ఇప్పటికైనా ఆమెను వదలిపెట్టు నాయనా.

వేమ : వదినా! మాధురిని వదలిపెట్టి నిముసమైనా వుండలేను. మాధురి సానివాడలో జన్మించవలసిందిగాదు. మహారాజభవనాల్లో దాసదాసీలమధ్య దివ్యసుఖాలనుభవించవలసిన మాధురిని నీచమైన సానివాడలో జన్మింపజేసిన ఆ బ్రహ్మదేవునికి...

నర్స : బుద్ధిలేదంటావు. అంతేనా! సృష్టికర్తయైన విధాతగూడా నీ దృష్టిలో ఎంతతేలికైనాడు. వేశ్యావ్యామోహంతో దైవదూషణకుగూడా దిగావు. ఇదంతా నాదురదృష్టం నాయనా. నీవేంచేస్తావు.

వేమ : అదేవిటొదినా అలాఅంటావు.

నర్స : ఇంకేమనగుంటావు వేమయ్యా. నేనిచ్చిన ద్రవ్యాన్ని నాశనం చేసిందిచాలక ఖజానాలోవున్నది ప్రజలసొమ్ముగదా! దాన్ని తీసుకొనివెళ్ళి సానికి కనకాభిషేకం చేస్తావా!

వేమ : ఖజానాలోవున్నసొమ్ము ప్రభువుదిగాని ప్రజలదెలా అవుతుంది.

నర్స : ప్రజలు కష్టపడి పన్నులుచెల్లిస్తేగదా రాజఖజానా పూజనీయంగావడానికి. రాజు ప్రజాసేవకుడని మరచిపోయావు. ప్రజల సొమ్మును కాపాడి వారికికావలసిన సౌకర్యాలు ఏర్పాటుచేయడానికి, కరువుకాటకాల్లో వారిని కాపాడడానికి, ఈ ప్రభుత్వంగాని మనయిష్టమొచ్చినట్లు ఖర్చుపెట్టుకోడానికిగాదు ఈ ప్రభుత్వఖజానా.

వేమ : (తలబట్టుకొని) వదినా...

నర్స : నీకు తెలుసు వేమయ్యా. తెలిసిగూడా ఈ పనిచేశావు ఎందుకు నాయనా నీ కీ వ్యామోహం.

వేమ : వదినా! ఇది వ్యామోహమేగావచ్చు. కాని ఇది నాజీవితానందం.

నర్స : (ఉద్వేగంతో) పది నీ జీవితానందం. తండ్రిసమానుడైన అన్న గారి గౌరవాన్ని అన్నివిధాలా నాశనంచేయడమేనా నీ జీవితానందం. చిన్నతనంలోనే కన్నతల్లికి కరువైన నిన్ను లాలించి పెంచి పెద్దవాణ్ణిచేసి నీ అభ్యుదయానికై ఎనరుచూచే నా ఆశలు నిరాశచేశావు. ఇదేనా నీ జీవితానందం. పవిత్రమైన వంశంలో పుట్టి దొడ్డగుణాలకు దూరమయ్యావు. ఇదేనా నీ కానందం.

వేమ : వదినా...

నర్స : పండువంటి నీ జీవితాన్ని సానికర్పించి, నీ భవితవ్యాన్ని పాడు చేసుకుంటావా వేమయ్యా. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. ఆమెను విడిచిపెట్టి, చక్కని కన్యను వివాహంచేసుకొని వంశాన్ని ఉద్ధరించు నాయనా!

వేమ : వదినా! మీరెన్నయినాచెప్పండి. మాధురినివిడిచి క్షణమైనా వుండలేను. ఈ ఒకతప్పు మన్నించు వదినా.

(కాళ్ళపైన బడతాడు)

నర్స : (నిట్టూర్చి) సరే నీయిష్టం. మీ అన్నగార్ని ఆపడంమాత్రం చాలా కష్టంగావుంది. చిన్నప్పటినుండి నీచేతిమీదుగా పెరిగిన జ్యోతి-మూను, చిన్నాన్నా, చిన్నాన్నా అని ఎలాకలవరిస్తుందో.

వేమ : జ్యోతికి జ్వరమెలావుంది వదినా!

నర్స : ఏమీ తగ్గలేదు. (వెళ్ళిపోతుంది)

వేమ : (జ్యోతిదగ్గరకూర్చొని) జ్యోతీ! జ్యోతీ!

జ్యో : (కళ్ళు తెరిచి) వచ్చావా చిన్నాన్నా!

వేమ : వచ్చానమ్మా. మందు తాగావా!

జ్యో : నేను మందుతాగితేగాని నీవు రాననావటగామ్మా.

వేమ : ఎవరు చెప్పారమ్మా.

జ్యో : అమ్మచెప్పింది. రాత్రి నువ్వురాలేదుగా!

వేమ : ఇప్పుడొచ్చాగా జ్వరమెలావుంది.

జ్యో : నువ్వుకనిపిస్తే నాకసలు జ్వరమేరాదుగా! బొమ్మలు తెచ్చావా చిన్నాన్నా.

వేమ : రేపు తెస్తాను. జోలపాడతా నిద్రపో.

జ్యో : నన్ను నిద్రపోనిచ్చి నువ్వెళ్ళడానికా అయ్య.

వేమ : నేనెక్కడికి వెళ్ళనమ్మా. జోలపాడతా నిద్రపో. (జ్యోతి పండుకొంటుంది. వేమనపాట.

పాట : లాలీ జ్యోతీలాలీ! చిన్నారిజ్యోతీ లాలీ...లాలీ
జిలిబిలినవ్వులు చిరువెన్నెలనే
మోరిమనసు లలరారెనే
నీలితెరలలో నిలచినజాబిలి
మేలుగ జోలపాడెనే ॥లాలీ
(నిద్రపోతుందిగదా అని లేవబోతాడు జ్యోతి లేస్తుంది)
సొగసులొలుకు చిన్నారిమోముగని
గగనతారకలు మురిసెనే
వెలలేని మధుర కలలతోహాయిగా
నిదురపోవ దీవించెనే. ॥లాలీ

తెర

10 వ రంగము

రాజవీధి.

(సారంగం పోతూండగా కరకట్టశాస్త్రి ఎదురుపడతాడు.)

కర : ఏమోయ్ సారంగం. యేడుపుముఖం పెట్టావు.

సారం : ఏడుపుగాకేముందండి.

కర : అడేవిటోయ్. ఏవైంది.

సారం : ఏం చెప్పమంటారు శాస్త్రిగారూ నాగాభరణం పోయిందిగా!

కర : అప్పుడే తేవడం పోవడంగూడానా!

సారం : అది పోతేపోయింది. నాబ్రతుకు బయటబడ్డది.

కర : నీకేమైంది.

సారం : అది నేనుదొంగిలించానని, నామీద యిరుసుకుబడ్డాను తల్లి కూతుళ్ళిద్దరు.

కర : అయితే ఇంట్లోవున్న నగెట్టాపోయిందీ!

సారం : ఇంట్లోగాదండీ. ఉద్యానవనంలో నాలుగురోజులనాడు యిహా రానికెల్లారు నాయకీ నాయకులిద్దరూ. అక్కడ నగపెట్టెలో బెట్టి నాకిచ్చానని నాటకమాడతావుందా నాపసాని.

కర : ముసలేవంటుంది.

సార : అమ్మో మూడూళ్ళమొగోళ్ళనిసంపి పుట్టిందామండి. ఏవైనా సెలకట్టనిచ్చందానన్ను నాబతుకు పంచాయితీకిబెట్టడే. ఆ వస్తువు ఆసానానికాబటి అల్లరవుతుందేమోనని కుక్కినపేను లాగా ఊరుకుంది.

కర : నిజంగా నువ్వు తీయలేదా!

సారం : నాకేం తెలుసండి. ఆ సమయానికి అభిరామయ్యగారు ఎక్కడికోపంపిస్తే యెల్లా.

కర : నువు తంమీద నీవే యేదో చేసుంటావు లేకపోతే నగెట్టా పోతుందీ!

సారం : నీకేంపోయేకాలమొచ్చిందయ్యా నువ్వూ ఆమాటే అంటావు నేను మిలాగా దొంగననుకున్నావా పెద్దమడుసుల్లాగా దేవుడి పేరుతో పమాయేలవకసూలూ ...

కర : ఇప్పుడెందుకులే ఆ గొడవ. ఏదో ఎగతాళికన్నాను. చూడు సారంగం! వేమయ్యగారేవంటారూ!

సారం : ఏవంటాడు. నగపోతే ఇంకొకనగనా తెచ్చివ్వచ్చు. ఇది పట్నంలోతెలిస్తే పరువుపోతుందే అని బాధపడుతున్నారు. అయినా ఆయనకి పరువెక్కడుందిలెండి. తెచ్చిన్నాడు అల్లుడు

తేనినాడు గవ్వగ్గూడ చెల్లడు. ఆ నరహరిసంగతి మీ రెరగని దేవుండి.

కర : వాళ్ళసంగతి నాకెందుకుతెలియదు. మళ్ళీ ఏదైనా వస్తువు కెసుబెట్టారా!

సారం : ఎందుకుబెట్టకూ ! నాగహారానికిబదులు. నన్నమాంబగారు మక్కువగా బెట్టుకొనే 14 లక్షల ముక్కెరనే కోరారు.

కర : ఏవిటీ. ముక్కెరనే. అయినా అంతపవిత్రమైన ముక్కెర నన్న మాంబగారిస్తారా!

సారం : ఎందుకివ్వరూ! ఇవ్వనంటేమాత్రం వేమయ్యగారూరుకుం టారా కనకాభిషేకంసంగతి కనబడడంలా.

కర : అవునులే చెలరేగిన ఆబోతుకి చేనివారిష్టంతో పనేవిటి. సరిగాని సారంగం ఆ నగపోయినప్పుడు అభిరామయ్య నిన్నెక్కడికో పంపిచాడన్నావు ఒకవేళ ఆ హారం అభిరామయ్య యేమన్నా బుచ్చుకున్నాడేమో!

సారం : ఛీ. అభిరామయ్యగారు, నికారైన మడిసి. ఇంతకీ నాకో వాసుబడేయోగం వుంది. వేమయ్య బావగారది తీసుకురాకున్నా పోయేది. యెల్లొస్తానండీ. శంకరయ్య బావగారీవంక్కే రావడం లేదుగా. మీరన్నా కాస్త అప్పుడప్పుడు (అని దగ్గరకెళతాడు)

కర : దగ్గరకు రాకు. నే మడిగట్టుకున్నా!

సారం : ఎప్పుడూ మడి మడీ అంటావు. నువ్వింకా మైలబడిసచ్చే దెప్పుడు. నా సంతోషం తీర్చేదెప్పుడు. వస్తా.

(ఇరువురు నిష్క్రమిస్తారు.)

11 వ రంగము

అంతఃపురము

(జ్యోతి మంచంమీద నీరసంగా పడుకొనివుంటుంది.)

నర్స : పాట-చాపుమాండ్

నిదురబో చిన్నారిజ్యోతీ నిదురబో లాలీ
నిదురలోనా నిఖిలదేవతలెల్ల నిను ఆశీర్వదింపగ ॥నిదు

జ్యో : (నీరసంగా) అమ్మా! చిన్నాన్నేడీ!

నర్స : వస్తాడమ్మా.

జ్యో : వద్దులేమ్మా.

నర్స : అదేమిటమ్మా అలా అంటావు.

జ్యో : ఇన్నిరోజులనుండి నన్నుచూడకుండా ఇప్పుడెందుకు. చిన్నా న్నొస్తే నేను మాటాడనన్నానని చెప్పు.

నర్స : (కన్నీరుతుడుచుకుంటూ) తప్పుకాదా జ్యోతీ. చిన్నాన్నెంత మంచివాడు నిద్రపో. (అని నిద్రబుచ్చి లోనికి వెళుతుంది.)

వేము : (ప్ర. జ్యోతిమంచంమీద కూర్చుంటాడు.)

నర్స : (వస్తుంది)

వేము : వదినా! జ్యోతికెలావుంది.

నర్స : అలాగేవుంది. ఇది విషజ్వరమట.

వేము : (అదరిపడి) విషజ్వరమా!

నర్స : అయితేమాత్ర మేంజేస్తుంది. మంచిమందేవాడారు. నీకోసం కలవరించి ఇప్పుడే నిద్రపోయింది. ఇక్కడవుండకపోతేమానె రోజుకొక్కసారైనా వచ్చి జ్యోతినిచూచిపో వేమయ్యా. నీ వెందుకలా వున్నావు.

వేము : ఎలావున్నాను.

నర్స : ముఖం కళావిహీనంగావుంది. ఆరోగ్యం సరిగాలేదా!

వేము : ఆరోగ్యానికేం బాగానేవుంది.

నర్స : (ఆలోచించి) మీ అన్నగారు కనిపించి ఏమైనా అన్నారా!

వేమ : అన్నగారసలు నాకు కనిపించనేలేదు.

నర్స : మరెందుకలా వున్నావు. మాధురి మళ్ళా ఏమైనా కావాలని మారాంచేసిందా!

వేమ : (మాటాడడు)

నర్స : మాటాడవేం నాయనా! ఉదయంనుండి భోజనంక్కూడా చేయ లేదనుకుంటాను. తే భోజనంచేయవుగాని.

వేమ : నాకాకలిగాలేదొదినా! అన్నయ్యెక్కడికెళ్ళారు.

నర్స : ఎక్కడికో పనిడుండివెళ్ళారు. ఇప్పుడు రారులే ఎందుకు.

వేమ : వదినా!

నర్స : ఏం నాయనా.

వేమ : ఏం లేదు.

నర్స : అదేవిటి వేమయ్యా ఏదో అడగడానికి సంకోచిస్తున్నావు. ఏం కావాలి.

వేమ : వదినా! చిన్నతనంనుండి నేనెన్ని తప్పులుచేసినా ఇంతవరకూ కన్నబిడ్డలాగా కాపాడావు. నా ఆనందంకోసం అతిపవిత్రమైన నాగాభరణాన్నిగూడా యిచ్చావు. కాని...

నర్స : ఊ. చెప్పు.

వేమ : ఆ నాగాభరణమెక్కడో పోయింది.

నర్స : ఊ. పోతే దానికిబదులు ఇంకేమైనా కోరిందా!

వేమ : కోరరాని కోర్కె కోరింది వదినా!

నర్స : అదేవిటో చెప్పు వేమయ్యా. నీవు సంతోషంగావుంటే నాకదే పదివేలు.

వేమ : వదినా! నీవు నాపాలిటి దేవతవమ్మా.

నర్స : సరిగాని. మాధురేం కోరిందో చెప్పు.

వేమ : చెప్పడానికి నోరురావడ్డం లేదొదినా!

నర్స : మరేంఫరవాలేదు చెప్పు.

వేమ : వదినా.

ఉ॥ సాధుగుణంబుతోడననుసాకియు కాసులనెన్ని యేనియున్
కాదనకిచ్చినావు మమకారముమీరగ కాని ఇప్పుడా
మాధురికోర్కె చెప్పుటకు మానసమెంతో తపించుచుండెగా
మీదగు నాసికాభరణమే తనుకోర నికేమిసేయుదున్.

నర్స : (నివ్వెరపడి) నాముక్కుముంగెరా!

వేమ : అవును వదినా! ఈ ఒక్కకోర్కె చెల్లిస్తే ఇంకేమీ కోరనంది.

నర్స : పవిత్రమైన నాముక్కెర ఒక్కవేలపడతి కోరిందా హేమాయ్యా ఏమిటీ విపరీతం.

వేమ : ఈ కోర్కె తప్పనిచెప్పాను వదినా. వినలేదు.

నర్స : ఎందుకువింటుంది. నిన్నడుపెట్టుకొని రాజవంశంతోనే చెలగాటమాడే మాధురి. మంచిమాటచెబితే వింటుందా. కావలసిన కాసులన్ని కాదనకుండా యిచ్చావు. చిన్నప్పటినుండి నీచేతి మీదుగా పెరిగిన జ్యోతికి జబ్బుచేస్తే చూడకుండాకూడా ఆమెముద్దు చెల్లించావు. అటువంటప్పుడు వంశపారంపర్యంగా పూజించుకొనే నా నాసికాభరణం కోరిందా!

వేమ : వదినా!

నర్స : ఇంకేమీ చెప్పకు వేమయ్యా. ఇది నాకు అగ్నిపరీక్ష. ఇంత వరకూ నీవేదికోరినా యిచ్చాను. ఇదిగూడా తప్పకుండా యిస్తాను.

వేమ : వదినా! నీవెంతమంచిదానవమ్మా.

నర్స : వేమయ్యా కాదనకుండా ముక్కర ఇస్తానుకాని నీవు నాకొక మాట ఇవ్వాలి.

వేమ : నీపాదసాక్షిగా నీవేంచెబితే అది ఇస్తాను.

నర్స : తప్పకుండా చేస్తావా!

వేమ : ఒట్టుపెట్టుకున్నాగా వదినా!

నర్స : అయితే విను.

డా॥ కోరగరానిముక్కరనుకోరెను ఇచ్చెదగాని ఆమెనిన్ జేరియు, దీనిముక్కునకు చేర్చిక మున్నెనివస్త్రగాగ క న్నారగచూడు దేహమటులాగయకుండిన నాదుసాక్షి ఈ కోరికదీర్పగావలయు కూడనిదంచు వచింపకీయెడన్.

వేమ : అలాగే వదినా!

నర్స : (లోనికివెళ్ళి తెచ్చియిచ్చి) లే భోజనంచేదువుగాని.

వేమ : (తీసుకొని) నాకాకలిగాలేదోదినా. ఇప్పుడేవస్తాను. (త్వరగా వెళ్ళిపోతాడు.)

నర్స : వేమయ్యా (కన్నీళ్ళుగారుస్తూ చూస్తుంటుంది.)

జ్యో : (లేచి) చిన్నానా.

నేపథ్యం పాట

సాకి : చిననాన్నా...

చిననాన్నాయని కలవరించినా వినడమ్మా
మీ చిననాన్నా నినుకనడమ్మా మీ చిననాన్నా
చిన్నారీయని లాలించి చిననాటనుంచి నినుపెంచి
ఎన్నోబొమ్మలు తెచ్చేవాడు నినుగనజేమీ ఈనాడూ ॥చినా
గడియైనను నినువిడువనివాడూ
ఎడమాయెనమ్మా ఈనాడూ
ఎడతెగని ప్రేమానుబంధం
ఏమాయెనమ్మా ఋణసంబంధం
ఏమాయెనమ్మా ఋణసంబంధం.

12 వ రంగము

మాధురి ఇల్లు.

(మాధురి నరహరి)

నర : ఏవే అమ్మాయి ఇంకెన్నాళ్ళీ హేమయ్యగారిస్నేహం.

మా : తొందరపడబోకమ్మా!

నర : ఇంకాతొందరపడకంటావేమే! ఇవ్వగలిగిందేమో ఇచ్చాడు. ఏవంటూ ఇచ్చాడో ఆ నాగభూషణంకాస్తా నాశనమైపోయింది గదా !

మా : అమ్మా! కళాసేవతో జీవితాన్ని గడుపుకోవలసిన మనం ధనం కోసం జీవితం దగంచేసుకోవడం మంచిదికాదేమో!

నర : పిచ్చిదానా! కళో కళా అంటూ కలకాలం నలిగిపోయేకంటే కలిగిన ప్రతివాని అడుగులకూ మడుగులొత్తి మాటలుసంపాదించడమేనే మహాగౌరవం. ధనమే సర్వకార్యాలకు సాధనమన్నారు పెద్దలు. మనమేమిటి మునులకున్నవారుగూడా ఏదో గడిగరచి సంపాదించాలనే చూసారు. ధనమున్నవాడే ఘనుడు. లేనివాడు మానవుడేగాడు. నీకో విషయాలేమీ తెలియవు. కోటీశ్వరులు కొంపచుట్టూతిరుగుతూవుంటే ఏమీ యివ్వని వేమయ్యను బట్టుకొని దేవులాడితే ఏంలాభవే.

మా : అమ్మా నాకిపేమీ తెలియనివిగావు. నాక్కావలసిన వస్తుబకటుంది. అదిచేరిం తర్వాత చూద్దాం.

నర : ఏవిటమ్మా అది.

మా : నర్సమాంబగారి ముక్కుముంగెర.

నర : ముక్కుకే! దానిఖరీదు పదానుగులక్షలని చెప్పుకుంటారమ్మా. అయినా ఆమె ఇస్తుందా!

మా : తెస్తానని వెళ్ళారు. ఈపాటికొస్తూనేవుంటారు.

(తెరలో) : అక్కా చిన్నబాబుగారొస్తున్నారు.

మా : అస్మా నీవెళ్లు.

నర : (లోనికెళుతుంది)

వేమ : (ప్ర) మాధురీ! మాధురీ.

మా : (సంతోషంగా) వచ్చారా!

వేమ : వచ్చాను. నువ్వుకోరింది తెచ్చాను గూడా!

మా : ముక్కరేనా!

వేమ : మరేమిటనుకున్నావు. మాధురికోరితే నాశికాభరణమేమిటి నా సర్వస్వం ధారపోస్తాను. నీ ప్రణయసామ్రాజ్యానికి రాజును కావడానికి ఎన్ని బాధలైనా పడతాను.

మా : అయితే బాధపడితెచ్చారన్నమాట.

వేమ : ఆ మాత్రమూ రికగుణ మనయందున్నంతవరకు ఏ బాధాలేదు.

మా : ఏవండీ!

ఉ॥ అరయమీదుప్రేమ ఘనమైనదొకాదో పరీక్షసేయగా
కోరితి ముక్కుముంగరను కూరిమిగోగొనివచ్చినారు ప్రే
మారగ మామకప్రణయరమ్యలతాంతనికుంజమందునన్
చేరగదోయిరాజ నవజీవనరాగసుధాబ్ధి దేలగాన్.

వేమ : అడిగింది లేదనడం మా వంశానికే అలవాటులేదు. మాధురీ నీవే నాజీవితశోభ. నీ యనురాగసముద్రపుటలలో తేలిపోవడమె నా జీవితపరమావధి. తన లక్ష్యాన్ని సాధించినమానవుడు స్వర్గమేలభించిందని సంతోషపడతాడు.

మా : చినదొరవారికి రానురాను రమ్యమైన కవిత్వంఅలవడుతూవుంది.

వేమ : నాకవిత్వం నీ మన సత్వంమీద ఆధారపడివుంటుంది. ఏదీ ఒక్కసారి (దగ్గరకుతీసుకోబోతాడు)

మా : అబ్బ వుండండి. మీరు తెచ్చిన ముక్కెరఖరీదు పద్దానుగు లక్షలటగా!

వేమ : నీ ప్రేమభిక్షనర్థించేవాడు ఎన్నిలక్షలైనా లెక్కచేయడు.

మా : తెచ్చినవస్తువు ముచ్చుచూపకుండానే మెరమెచ్చులు ప్రారంభించారే!

వేమ : వస్తువే నీవై నప్పుడింకా ముచ్చుచూపడమెందుకు.

మా : అయితే ఏదీ!

వేమ : ఇదుగో (అని చూపుతాడు)

మా : అబ్బ ఎంతబాగుందండీ! మీచేత్తో అలంకరిస్తే బాగుంటుంది గదూ!

వేమ : దగ్గరకురా మరి.

(దగ్గరకుతీసుకొని ముక్కురపెట్టుతుండగా)

మా : మీవదినగారేమన్నా బాధపడ్డారా!

వేమ : (అదరిపడి) మాధురీ! ఒక్కమాట.

మా : ఒక్కమాటగాదు మీరు వేయిమాటలు చెప్పినావింటాను. అదేవిటాలోచిస్తున్నారు.

వేమ : మాధురీ! ఇంతవరకూ నీకు సుంతలోపంచేయకుండా కావలసిన కోర్కెలన్ని నెరవేర్చాను. ఇప్పుడు నాకొకకోర్కెవుంది. అది నీవు తీర్చాలి.

మాధు : అదేమిటండి. మీకోర్కె నేనెప్పుడుతీర్చనన్నాను.

వేమ : ఇదివరకు కోర్కెలు వేరు. ఈ కోర్కె వేరు.

మాధు : వింతగా మాటాడుతున్నారు. మీకోర్కె నెరవేరడమే నేను కోరేదిగూడా!

వేమ : మాధురీ! నీవేమీ అనుకోకుండావుంటే...

మా : అనురాగపూరితుల్లైన మీరెంత అడిగినా అనుమానం దేనికి చెప్పండి.

వేమ : మన మాదర్శప్రేమమూర్తులం కాదలిస్తే ఈ ఒక్కకోర్కె నెరవేర్చు మాధురీ!

మా : అబ్బ చెప్పకుండా నెరవేర్చమంటే నేనేంచేసేది.

వేమ : అయితే నీవు చెయవలసింది చెబుతాను విను.

ఉ॥ నీమదిలోనికోర్కెల వినిర్మలప్రేమనుదీర్చినాడ మీ
ధామమె స్వర్గమంచని సదానెరనమ్మినవాడ కావునన్
మామకనిస్తులప్రణయమందిరమందు వశింపగోరుచో
కామినినగ్న దేహమును గ్రన్ననవచ్చి ముదమ్మగూర్చుమా!

మా : (అదరిపడి) నగ్న దేహంకోనా!

మేను : అవును మాధురీ! నాపైన నిర్మలమైనప్రేమ నీకుంటే అలా వచ్చి ఈ నగ తీసుకో.

మా : చాలా వింతకోర్కెకోరారు. కానివ్వండి. ఒక్కమాట నేను దిగంబరిగ మీదరికిరాలేను. దూరాన్నుండి కనిపిస్తాను. (వెళ్ళుతుంది.)

మేన : మావదిన ఈకోర్కె పూరికేకోరదు. దీనిలో ఏదో గూడార్థముంది.

మాధురి : (మాధురి తనశరీరంమీదనున్న ఆభరణాలు హస్తాలు ఒక్కొక్కటే తీసేస్తూ వుంటుంది.)

నేపథ్యం :

కనుగొనుమోయి నీకనులగప్పినసాని నిజస్వరూపమున్
ధనము యంశంబు సంపదయు దగమొనర్చియు తోలుతిత్తినిన్
ఘనముగనెంచి ఇందనుకకామితముల్ సమకూర్చినావు నీ
చుని నినుబ్రోవ మీవదినచూపిన మార్గమిదోయి మూఢుడా.

మేన : (చూస్తూ దిగ్భ్రమతో) ఏమిటిది. ఏమిటీ వికారస్వరూపం ఈ తోలుబొమ్మకోసమేనా నేను వేలుసమర్పించింది. పై పై మెరుగులతో నన్నింతకాలం మైమరపించింది. ఈ మాంసగోళమేనా! మావదినను వేధించి విలువగల ఆభరణాలన్ని తెచ్చింది మల మూత్రాలతోగూడిన ఈ మాయ దేహంకోసమేనా! ముస్తుబు బొమ్మనుచూచి ఎంతమోసపోయాను. కామజ్వరాతిరేకంతో నీమాన్నితప్పి చరించాను. కన్నతండ్రివలె చూచిన అన్నగారి మాటను కాలదన్నింది కపటమృత్యుకవాటమైన ఈ కాంత

అధరంకోసమేనా! కన్నతల్లికరువైన అభాగ్యుణ్ణి అన్నివిధాలా లాలించిపెంచిన ఆ మాతృమూర్తి హృదయంలో అగ్నిని రగల్చాను. నే నెన్ని బాధలుపెట్టినా సహించి తనుకన్నబిడ్డ చావు బ్రతుకులమధ్య అల్లాడుతున్నా నామాట మన్నించి ముక్కరయిచ్చి నాకు జ్ఞానజ్యోతిని ప్రసాదించింది మా వదిన. ఆ తల్లి ఋణం ఎన్నిజన్మలెత్తి తీర్చుకోగలను.

మా : (చీరగట్టుకొనివచ్చి) అదేవిటండీ! అలావున్నాడు. నా ప్రేమ నపారంచేసుకున్నారా!

వేమ : (వెర్రిగానవ్వి) నీకు ప్రేమాతేదు. ఇక నాకు పిచ్చిలేదు.

మా : నగ్న దేహాంతో మీదగ్గిరికిరాలేదని కోపమా!

వేమ : కోపమెందుకు. నీ నిజరూపదర్శనంతో నాపాపమే పరిహారమైంది.

మా : మీమాటలు నాకర్థంగావడంలేదు. రండి అలా వుద్యానవనానికి వెళ్దాం.

వేమ : తరించే మార్గమేమిటా అని ధ్యానించాలిగాని ఇంకా వుద్యానవనమెందుకు.

మా : ఏమిటాలోచిస్తున్నారు?

వేమ : ఆరిపోతూవున్న జ్యోతి మళ్ళీ ప్రకాసించడమెలాగని.

మా : మీరెందుకిలా మారిపోయారు.

వేమ : ఈ మార్పేలేకపోతే మాధురీప్రణయాన్నిగుండంలో మారణ మంత్రం జపించేవాణ్ణి.

మా : చాలెండి ఏమిటామాటలు.

వేమ : ఇవి వట్టిమాటలుగావు మాధురీ! ఇప్పటికి నిజమైనబాట ఏదో తెలుసుకున్నాను. నిస్తులమైనప్రేమతో అస్థిపంజరాన్ని ప్రేమించాను. దానికి తగినప్రతిఫలం లభించింది.

మా : ఏమిటది.

వేమ : మమకారరహితమైన మార్గం.

మా : ఏవిటీ ఉన్మాదం.

వేము : నిజంగా ఉన్మాదినయ్యాను. చర్మనిర్మితమైన బొమ్మనుచూచి మురిసి సర్వనాశనమయ్యాను. ఈనాటికి నీ నగ్నశరీరదర్శనం నాకు జ్ఞానజ్యోతిని ప్రసాదించింది. ఇకవస్తాను.(వెళ్ళబోతాడు)

మా : (కాళ్ళబడి) మీరు నా దైవస్వరూపులని నమ్మి, సిగ్గువిడిచి నగ్నదేహంతోకూడా మీకు కనిపించాను. చివరకు నన్నిలా అన్యాయంచేసి నా ప్రేమను తృణీకరిస్తారా!

వేము : (నీరసంగా నవ్వి) పిచ్చిదానా! ఇంతవరకూ మనలనావహించింది పవిత్రమైన ప్రేమగాదు. తుచ్ఛమైన కామం.

ఉ॥ కామసముద్రమందు మమకారపు నావకునుచేరి కుల్కుచున్
యేమియెరుంగలేకను చరించెడుచో పెనుగాలివీచి ఉ
ద్దామతరంగమధ్యమున నావక మునింగినరీతియయ్యె నీ
వీమహనీయతత్వము స్మరింపుచు కాలము వెళ్ళబుచ్చుమా.

మా : (తెప్పరిల్లి) ఆహా! ఎంత జ్ఞానప్రబోధ చినబాబుగారూ! నా కన్ను తెరిపించారు. ఈ మురికిప్రవాహంలో దరిగానని నాకు మీ హితోపదేశం నావయై జీవితాన్ని కాపాడింది. నన్ను క్షమించండి. ఇప్పటికి నేనుచేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం లేదు. ధనానికాసించి స్త్రీల కతిపవిత్రమైన శీలాన్ని సమూలంగా నాశనం చేసుకున్నాను. తల్లిమాటలువిని కల్లలుచెప్పి ఎంతమంది విటులనో వెంగళప్పల్ని చేసి వేలుగడించాను. జీవిత గమ్యస్థానమేదో గమనించలేకపోయాను. ఇక ఈ పాపకూపానికి స్వస్తిచెప్పి ముక్తిమార్గంకోసం ప్రయత్నిస్తాను.

నర : (ప్ర) ఓసీ అమ్మాయి నీకేంపోయేకాలంవచ్చిందే. బాబు మీరు మాయింటికి రాకపోతేపూనె. ఆ ముక్కరిచ్చి వెళ్ళండి.

వేమ : తోలుపట్టీతో అలంకరించవలసిన కుక్కమెడకు బంగారపు గొలుసా! వస్తా.

తెర

13 వ రంగము

అంతఃపురం.

(శంకరయ్య అనవేమనూ కెడి నర్సమాంబ వుంటారు. జ్యోతి మంచంమీదవుండగా తెరలేస్తుంది.)

అన : శంకరయ్యగారు అమ్మాయికి మళ్ళా మగతగ్రమ్మినట్లుంది.

శం : ఏంచేదాం మహారాజా! చేయవలసిన వైద్యమంతా చేశాం. అన్నిటికి పరమేశ్వరుడేవున్నాడు.

నర్స : ఇవ్వాళిటికి ఇరవై ఒక్కలంకణం. మరీ నీరసించిపోయింది తల్లి.

జ్యో : (నీరసంగా) అమ్మా! చిన్నాన్న రాలేదా!

నర్స : (కన్నీరుతుడుచుకొంటూ) వస్తాడమ్మా. ఇప్పుడే వస్తాడు.

అన : (తలబట్టుకొని) వేమయ్యా ఎంతకర్కోటకుడవైనావు.

శం : విధివిలాసం మహారాజా! వేమయ్యగారమ్మాద బెంగచేతనే అపస్మాయాసితికి వచ్చింది.

నర్స : శంకరయ్యగారూ సన్నిపాతజ్వరానికి ఎన్నోకోజులు గడువుం టుందటగా.

శం : అదేనమ్మా. ఈ ఒక్కరాత్రిగడిస్తే.

జ్యో : అమ్మా చిన్నాన్న రాలేదా!

నర్స : వస్తాడమ్మా.

జ్యో : ఇంకెప్పుడూ.

నర్స : ఇప్పుడేవస్తాడు. తీసుకురమ్మని అభిరామయ్యకుగూడా పంపీం చాను.

అన : (దుఃఖిస్తూ) వేమయ్యా.

నర్స : (చూచి) అదుగోనమ్మా జ్యోతి చిన్నాన్న వచ్చాడు చూడమ్మా.

వే. అ : (ప్రవేసిస్తారు.)

వేను : (తొందరగావచ్చి) వచ్చానమ్మా, జ్యోతీ వచ్చానమ్మా చేతి లోకి తీసుకుంటూ చూడమ్మా నేనే నేనే.

జ్యోతి : (నీరసంగా) వచ్చావా చిన్నాన్నా.
వేమ : వచ్చానమ్మా.
జ్యోతి : ఇక వెళ్ళవుగా (గొణుగుతుంది)
వేమ : వెళ్ళనమ్మా.
జ్యోతి : నన్నువిడిచి వెళ్ళవుగా చిన్నాన్నా (అని కొనసాగుచుకొని చచ్చిపోతుంది)
వేమ : నిన్నువిడిచి ఎక్కడకూ వెళ్ళనమ్మా (జ్యోతిని పట్టుకొని) శంకరయ్యగారూ. ఇదేవిట్రి జ్యోతిలావుంది.
శం : (నాడిపట్టుకొని) మహారాజా. జ్యోతి అస్తమించింది.
అందరు : జ్యోతీ. (పడిపోతారు)
వేమ : (జ్యోతిని మంచంమీద పండుకోబెట్టి వెర్రివానివలె) లేదు. నా జ్యోతి అస్తమించలేదు. నా చిన్నారి జ్యోతి చచ్చిపోలేదు. అనంత ప్రకృతిలో అణువణువునా కనిపిస్తూనే వుంది. చిన్నాన్నా రమ్మని చేతులు చాచి పిలుస్తూవుంది. వస్తున్నానమ్మా-జ్యోతీ వస్తున్నా (పరుగెత్తుతాడు)
అభి : (వేమనను పట్టుకొని) మహారాజా! చేవండి. మరొక ఉపద్రవం వచ్చిపడింది.
అన : (తెప్పరిల్లి) వేమయ్యా! ఇటు చూడు నాయనా!
వేమ : నా జ్యోతి అట్లు కనిపిస్తుంటే ఇటు చూడమంటావెందుకన్నయ్యా!
అన : వేమయ్యా! మనస్సు పాడుచేసుకోకు. ఇది మనయిల్లు. జ్యోతి అస్తమించింది.
వేమ : (మామూలు సితికివచ్చి, అందరినిచూచి మంచంమీదనున్న జ్యోతిని చూచి) జ్యోతి అస్తమించిందా! జ్యోతి! నేనెంత పాతకుణ్ణమ్మా. కామాంధకారంతో కళ్ళుమూసుకుపోయి చిన్నారిమోమును చూడలేదని ఈ పాపాత్మునిపై కోప

మొచ్చిందా జ్యోతి. చిన్నతనంనుండి నా చేతుల్లో పెరి
నీ బిలి బిలి పలుకుల్లో నన్నానందింపజేసి, అంత్యకాలంలో
నా చేతుల్లోనే ప్రాణమొదిలావా జ్యోతీ! బొమ్మలు తెచ్చావా
చిన్నాన్నా అని ఇంకెవరమ్మా నన్నడిగేది. మరణసమయంలో
గూడా మరచిపోకుండా చిన్నాన్నా చిన్నాన్నా అని కలవ
రించి, నా జీవితమొక కల్లగామార్చి వెళ్ళిపోమాకా జ్యోతీ!
నన్ను విడిచివెళ్ళొద్దు చిన్నాన్నాఅని, నీవే చిన్నాన్నను విడిచి
వెళ్ళావా జ్యోతీ! పలుకవేమమ్మా, అన్నయ్యా నీ హృదయాన్ని
న్నింత కోతబెట్టిన పాతకుణ్ణి పరిమార్చన్నయ్యా.

నర్స : (లేచి వెర్రిగా చూస్తుంటుంది)

భీమ : వదినా! నీకెంత అన్యాయం చేశాను. నన్నిన్నివిధాల కాపాడి
నందుకు నీ కన్నబిడ్డనే పొట్టబెట్టుకున్నాను. కన్నతల్లిని చిన్న
నాడే భ్రమింగాను. పెంచినతల్లిని వంచించాను. నన్ను శపించు
వదినా! నీ శాపాగ్నిలోబడి దగ్ధమై ఈ పాపాలనుండి పునీతు
ణ్ణైపోతాను.

నర్స : పడవకు వేమయ్యా. కన్నబిడ్డ ముసుముచ్చట్లు చూచుకొనే
భాగ్యం మేమింతవరకే నోచుకున్నాము. వేమయ్యా కడుపున
కన్నబిడ్డ, మమ్మల్ని అన్యాయంచేసి వెళ్ళిపోయింది. పెంచిన
బిడ్డవు నీవైనా మమ్మల్ని విడిచిపెట్టకు నాయనా.

భీమ : వదినా. నీవెంత పవిత్రమూర్తివమ్మా. పెంచినబిడ్డ ఆనందం
కోసం కన్నబిడ్డనే బలిచేసిన కరుణా స్వరూపిణివి. నీకూ నేను
చేసిన అన్యాయం, జన్మజన్మాలకైనా కడుపుపక విడిపోవదు
తుందా! జ్యోతీ రామ్మా...మరలిరాని చోటికి మనమెళ్దాం.

(జ్యోతిని చేతిలోకి తీసుకొని నడుస్తుంటాడు)

అ సమించెనా జ్యోతీ అ సమించెనా (నేపథ్యంలో)
చినానాన్నా చినానాన్నా యంచని కలవరించే
చిన్నారి నేటికో
అయినవారినందరి విడచియు
పయనమయ్యె పరలోకయాత్రకై
అన్నియాస లణగారిపోయెనా
చిన్నారికి నూరేండ్లు నిండినా అ సమించెనా

14 వ రంగము

(సీటు_అభిరామయ్య వెళుతూండగా_శంకరయ్య ఎదురుపడతాడు.)

శం : ఏమభిరామయ్యా! ఎక్కడికిలా తొందరగా వెళుతున్నావు.
అభి : వేమయ్య కనిపించకపోతే, వెదకడానికి వెళుతున్నానండి.
శం : ఎన్నాళ్ళయ్యింది కనిపించక.
అభి : ఈమధ్య మీరు దేవిడీకి రావడంలేదేమిటి?
శం : మా బంధువులవెంట తీర్థయాత్రలకు వెళ్ళాను. వేమయ్య కనిపించక ఎన్నాళ్ళయ్యింది.
అభి : జ్యోతమ్మ చచ్చిపోయినతర్వాత, కొన్నాళ్ళింటివద్దే ఉన్నాడు. పిలిస్తే పలుకడు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ వుండేవాడు.
శం . మాఘురైన ప్రేమ పిచ్చిగా మారిందేమో?
అభి :- అవేంమాటలండీ.
శం : ఆ ఎగతాళికన్నాను. దానికేంగాని నిన్నేదో అన్యాయంచేసి, నీకు చెందవలసిన బ్రహ్మవిద్య తా నుపదేశం పొందాడన్నా రేమిటి.
అభి : వారు నన్నేమీ అన్యాయం చెయ్యలేదు.

శం : అదేనామాట. అన్యాయం ఏరూపంలో జరిగినా అన్యాయమే. అదే ఎలా జరిగిందీ అని.

అభి : దీనిలో అన్యాయమేమీ లేదు. కొండవీటి గుహల్లో ఒక మహా జ్ఞాన సంపన్నుడైన మహర్షిని బ్రహ్మవిద్యకోసం ఆశ్రయించాను. ఒకనాడు ఆ మహాత్ముడు కరుణించి ఒక శుభముహూర్తంలో నాకా బ్రహ్మవిద్య ప్రసాదించి, తాను తీర్థయాత్రలకు వెళతానన్నారు. ప్రతిరోజు నావెంట వస్తూవున్న వేమయ్యకా విషయం చెప్పాను. ఆ ముహూర్తానికి నేను గ్రామాంతం వెళ్ళి, చిక్కుపడిపోయాను. వేమయ్య ఆ సమయంలో వారికి కనిపించి ఆ బ్రహ్మవిద్యను పొందాడు.

శం : ఎంత మోసం–ఎంత మోసం

అభి : ఇందులో మోసమేమీ లేదండి. ఆ మహావిద్యకు వేమయ్యే అర్హుడని, ఆ మహాత్ముడు ప్రసాదించి ఉంటాడు. అయినా మా యిద్దరిలో ఎవరికి దక్కినా ఒకటే.

శం : భేష్_అభిరామయ్యా నీ స్నేహవాత్సల్యానికి సంతోషించాను. మిత్రృత్వంలో శత్రుత్వ ముండదని నిరూపించావు. అయితే ఇప్పుడు వేమయ్య ఎక్కడున్నాడని చెబుతున్నావు.

అభి : స్మశానంలో కూర్చున్నాడని ఎవరో చెప్పారు.

శం : సరే పోయిరా! నీవంటి విశాలహృదయు లుండబట్టే ఇంకా ప్రపంచం ప్రశాంతంగా నడుస్తోంది.

అభి : సెలవు.

15 వ రంగము

(స్మశానం_వేమన పుర్రెబట్టుకొని)

పాట : ఇంతేనా బతుకూ_తుదకూ ఇం॥
వంత దురంత నిరంతర చింతతో ఇం॥
మాతృగర్భమున_మలమూత్రమ్ముల

మాయను ద్రోయగలేక కుములుచును
ఆత్రముతో-వెలిజేర్చుమంచు-పర
మాశ్చర్యచింతించిన దిందులకా
జ్యోతీ!
ఇదివర కెన్ని జన్మముల నే నితిమో-చిరుమాలలాడుచూ
ముదమును గూర్చి ఎందరిని హాసము జేసితివో ఎరుంగ ఈ
చదువులు సంపదల్ ధన మశాశ్వత మంచు దలంచియున్ తుదినెన్
సదమలమౌ ప్రశాంతత-స్మశానమనందని నిద్రజెందితో...

2. తేజాబిలి వెన్నెలలో-నీ కన్నులు మెరసెలే
నీ కన్నుల మిలమిలలో-నా మనసే విరిసెలే
నిమరించిన హృదయముంలో మెదిలే-ఒక కలా
కలకు మూల మీవేయని తెలిసెనులే ఈవేళా॥

2. రాచిలుకల సలుకులలో-ఎలకోయిల పాటలో
సెలయేటి గలగలలో-నీ పిలుపే వింటినిలే

అభి : ప్ర) వేమయ్యా-వేమయ్యా నీ విక్కడున్నావా? అయ్యో-ఏమి టిలా వున్నావు. నాలుగు నెల్లనుండి ఎక్కడికెళ్ళావు.

వేమ : వచ్చావా అభిరాం-నీకు కనిపించకుండానే జీవిత సమా.పం చేసుకుందామనుకున్నాను.

అభి : అదేపిటి. ఆమాటంటావు.

వేమ : ఇంకేమనమంటావభిరాం.నేను నేలమీదబడ్డప్పు డెందు కేడ్చానో, లోకాన్ని చూస్తుంటే ఇప్పుడర్థమౌతుంది. నా అభ్యుదయాన్ని కాంక్షించే అమృతహృదయులనే అన్యాయంచేశాను.ఎవరకు ప్రాణమ్నే హితుడవైన నీకు దక్కవలసిన యశఃకనకాన్ని నేను పొందాను. దీనిలో నేను చేసినమోసం ఎలకపోయినా-భావి తరంవారు విచారంచేసుకుంటారుగదా'

అభి : వేమయ్య విచారించకు. ఆ మహావిద్వత్కు పేపరు డవని ఆ

పావనమూర్తి నీకు ప్రసాదించివుంటాడు. అయిన ఇరుప్రా
ప్రాణాన్నే హేతులంకాబట్టి యశస్సు ఎవరికిదక్కినా ఒకటే.

వేమ : అభిరాం నీవెన్నయినాచెప్పు నేను చేసిన పాపాలకు ప్రాయ
శ్చిత్తం లేదు.

అభి : వేమయ్యా నీవు పావనమూర్తివి. మానవునిచేత పాపపుణ్యాలు
చెయిస్తూ వుండడమే పరమేశ్వర విలాసం. జీవితగమ్యస్థాన
మేదో తెలుసుకున్నతరువాత నీవిలా మాటాడకూడదు. కాబట్టి
శాంతి నీలోనే ఉంది.

వేమ : అవునభిరాం. అయి నీస్నేహవిశేషంవల్లనే విజ్ఞానజ్యోతి
నాకు లభించింది. ఆ పరమపురుషుడు కరుణించి నాకీశ్వరం
ప్రసాదించినా నాకు గురుడవుమాత్రము నీవే. అందుచత నీ
వల్ల లభించి ఈ పరమార్థతత్వ ప్రబోధితమై నాచే చెప్పబడ్డ
ప్రతి పద్యం నీ నామం మకుటంగాచేర్చి, నీ ఋణం తీర్చు
కుంటాను. దేశంలో అసమానతాన్ని తొలగించి, జాతిపురోభి.
వృద్ధికి తోడ్పడి, సంఘసేవ చేయడమే నా జీవితపరమావధి.
మాధురిసానికులంలో జన్మించినా నగ్నశరీరాన్ని నాకుచూపి
నన్ను వేదాంతతత్వ నిమగ్నుణ్ణి చేసింది. కాబట్టి,

ఆ. ఆటవెలది కూర్మి నాసించు కతమున
ధనము గౌరవంబు దగవమయ్యె
ఆట తెలదివలన అద్భుతజ్ఞానంబు
గలిగి పామరంబు తొలగెనేడు.

ఆ. ఆటవెలదిచేత అర్చించుటనికి సదా
ఆటవెలది నాకు ఆటపట్టు
ఆటవెలది గూల్చు నాయ యఘంబులనెల్ల
చిన్నవాడ వేమ వినుర వేమ.

అభి : వేమయ్యా నీకు స్నేహంతుణవడంవల్ల నా జన్మ ధన్యమైంది.
వేమ : పదభక్త దేశపర్యటనచేద్దాం.

అభి : వేమయ్యా అటుచూడు. ఎవరో నామాలరాయుడు చెట్టుక్రింద కూర్చుని కల్లుత్రాగుతున్నాడు.

వేమ : అవునభిరాం.

ఆ. పట్టుబట్టగట్టి పట్టెనామము బెట్టి
వట్టి భ్రాంతి చెంది వైష్ణవుండు
పొట్టకై కల్లుత్రాగి లోకుల చెరిచెరా
విశ్వదాభిరాము వినుర వేమ.

: అయితే ఈ విషయం సర్వాంతర్యామియైన భగవంతునకు తెలియదా.

వే : ఎందుకు తెలియదు.

కల్లలాడువాని గ్రామపెద్ద యెరుంగు
సత్యమాడువాని స్వామియెరుగు
పెద్దతిండిపోతు పెళ్ళామెరుంగురా పి॥

అభి : అటుచూడు వేమయ్యా. ఆ వికలాంగుడు కాసుకోసం కాళ్ళబడుతూవుంటే ఆ ధనవంతుడెలా విసిరికొడుతున్నాడో.

వేమ : అవును

ఆ. గొడ్డుటావు పితుక కుండ గొంపోయిన
పాలనీకదన్ను పళ్లురాల
లోభివాని నడుగ లాభంబు లేదయా.

అభిరాం ప్రపంచమే శాశ్వితమని నమ్ముకొన్నవానికి ధనము కంటే మించిన వస్తువు మరిలేదు.

ఆ. కులముగలువాడు గోత్రంబుగలవాడు
విద్య చేత విర్రవీగువాడు
పసిడిగలువాని బానిసకొడుకులు
ఉన్నవాడువ్వని సన్నుతిపాత్రుడు
లేనివాడు చూపులేనివాడు
తిండిలేనివాడు ఊరికే దండుగ

(మంగళం)

రతిరతన్

"రతిరతన్" సేవించుటవలన యువకవయస్సున, వృద్ధ వయస్సులో కలిగే వీర్యక్షీణత (సెక్సుయల్ వీక్‌నెస్) వీర్యనష్టాలనము (సెర్‌మాటోరిహాయా) పోగొట్టును. స్త్రీని స్పర్శించినపుడుగాని, మాత్రతో రతిక్రీడకు ఉపక్రమించబోవునప్పుడు గాని వెంటనే వీర్యము ఒకముగుము, సంభోగవాంఛ (సెక్సుయల్ ఆప్సిల్) పూర్తిగా పోయినవారికి, శుక్లము తీగవలె పడువారికి, శుక్లము నీరువలె పల్చబడి నవారు ఈ ఔషధము సేవించిన సంసార జీవితానికి పునాది వేసుకొని వీర్యమును గట్టిపరచి ఎక్కువసేపు నిలుపును. ఉదయము ఒకడోసు రాత్రి ఒకడోసు, భోజనానంతరమో లేక తొందరగాని నీళ్ళతోగాని వేసుకోవలెను. వ్యాధితీవ్రతనుబట్టి మధ్యాహ్నము గూడా ఒకడోసు పై విధముగనే వాడవచ్చును, ఉదయము భోజనానంతరముగాని ఎల్లపుడు ఆహారము తరువాతగాని పుచ్చుకొనవలెను.

ముప్పై రోజులకు సరిపడే మందు రు 6_00

పోస్టేజి ప్రత్యేకము.

కుసుమసంజీవన్

స్త్రీలకువచ్చు తెలుపు, పసుపు, ఎరుపు మరియు నలుపు మొదలుగాగల అన్నివిధములైన కుసుమ వ్యాధులకు దివ్యౌషధము.


ఈ వ్యాధి కలిగినవారికి నడుమునొప్పి, కాళ్ళుతీపులు, గుండె నీరసము, శరీరము నుష్కించుట మొదలగునవి సంక్రమించుచుండును.

ఈ ఔషధము సేవించినయెడల వెంటనే గుణము కలుగ చేయును. చాలమంది వైద్యులుగూడ దీనిని ఉపయోగించుచున్నారు. వాడిచూచిన మీకే తెలియును.

పోస్టేజి ప్రత్యేకము 20 రోజులనుండు రు. 5_00

జిగ్‌కళ్యాణ్ వైద్యశాల

మచిలీపట్టణము, విజయవాడ-1.



016

Check List

Book Number	PSOKS88	Date	6/12/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	CT.4.97		
Missing Pages	NO		
Prepared By	Sandhya	Cutting By	Sandhya
Scanned By	Deepthi	Pages	105